ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-2-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 25 పేజీలు: 12 వెల: 6.50

ఢిల్లీ అసెంబ్లీని కుదిపిన 'కాగ్' నివేదిక

మరో భాషా యుద్ధానికి సిద్ధం: తమిళ సీఎం

9లో

# కౌరవ సభను గౌరవ సభ చేశాం

## గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలో సిఎం చంద్రబాబు

### మే నెల నుంచి తల్లికి వందనం

### రైతు భరోసా కింద రూ. 20వేలు ఇస్తాం

### వచ్చే విద్యా సంవత్సరం 16,384 టీచర్ పోస్టులు భర్తీ



మంగళవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్త శుద్ధితో పనిచేస్తామని సిఎం నారా చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. ఏపీ అసెంబ్లీలో మంగళవారం మధ్యాహ్నాం తరువాత గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ వైఎస్సార్సీ హయాంలో జరిగిన సభ కౌరవసభని చంద్రబాబు విమర్శించారు. కౌరవ సభను గౌరవసభ చేశాకే అసెంబ్లీలో అడుగు పెడతానని శపథం చేశామని గుర్తుచేశారు. గౌరవసభను అవమానించే పార్టీ ఇవాళ అసెంబ్లీలో లేకుండా పోయిందని చెప్పారు. శాసనసభలో నిన్న (సోమవారం) చీకటి రోజు అని తెలిపారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం ఎప్పుడూ చూడలేదని పేర్కొన్నారు. సోమవారం వైఎస్సార్సీ నేతలు కేవలం 11 నిమిషాలే అసెంబ్లీలో ఉన్నారని వివరించారు. సంప్రదాయాలు మరచి ప్రతిపక్ష హోదా ఇవ్వాలనడం సమంజసమా? అని ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది తాము కాదని ప్రజలని చంద్రబాబు వెల్లడించారు. స్వార్థ ప్రయోజనాల కోసం తాము కలిసి పోటీ చేయలేదని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలనే లక్ష్యంకలిసి పోటీ చేసినట్లు చెప్పారు. వైఎస్సార్సీ పాలనలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ నిర్వీర్యమైందని ఆరోపించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం లేకుంటే ఏపిని పునర్నిర్మాణం చేయలేమని భావించామని తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న కేంద్రానికి ధన్యవాదాలు తెలియజేశారు. వెంటిలేటర్‌పై ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను ఇప్పుడిప్పుడే బయటకు తెస్తున్నామని వ్యాఖ్యానించారు. >>2



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం పవన్, నాదెండ్ల తదితరులు

# అసెంబ్లీలో అలా ప్రవర్తించ వచ్చునా?

## వైఎస్సార్సీ సభ్యుల తీరుపై డి.సిఎం పవన్

### సభ్యులే రూల్స్‌ను అతిక్రమిస్తే ప్రజలకు ఏం చెబుతాం?

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీలో వైసీపీ సభ్యుల తీరు చూస్తే పాలసీ టెర్రరిజం గుర్తుకు వచ్చిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విమర్శించారు. వైఎస్సార్సీ పాలనలో ఎపి సంక్షోభంలో కూరుకుపోయిందని అన్నారు. అసెంబ్లీలో మంగళవారం గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే చర్చలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మాట్లాడారు. గవర్నర్ ప్రసంగానికి జనసేన పార్టీ తరపున, వ్యక్తిగతంగా తన తరపున ధన్యవాదాలు తెలిపారు. గతంతో >>2

# 'కల్తీ' పాత్రధారులు ఏరీ?

## • ఎఆర్ డెయిరీ నిందితుని బెయిలు పిటిషన్ డిస్మిస్ • సూత్రధారుల్ని తేల్చేదెప్పుడు? • ఇంకా కొలిక్కిరాని 'కల్తీ నెయ్యి' విచారణ



**తిరుమల,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి సరఫరా చేసిన పాపంలో నలుగురు సూత్రధారులను అరెస్టుచేసిన సిబిఐ ,వారిని కస్టడీకి తీసుకుని మరిన్ని ఆధారాలు సేకరించింది. ఐదురోజుల కస్టడీలో కొంతవరకు నలుగురు నిందితులనుండి సమాచారం రాబట్టిన సిబిఐ సిట్ అధికారులు అవసరమైన మేరకు వారినుండి సమాధానాలు రాలేదనేది న్యాయ స్థానానికి విన్నవించింది. ఈ నేపథ్యంలో ఈ కేసులో రెండో ప్రధాన నిందితుడుగా ఉన్న తమిళనాడు దిండిగల్‌లోని ఏఆర్ డైరీ యజమాని రాజశేఖరన్‌కు బెయిల్ ఇవ్వాలని ఆయన తరపున న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను న్యాయమూర్తి డిస్మిస్ చేశారు. ఈ కేసులో ఇంకా కీలక వివరాలు రాబట్టాల్సి ఉందని, మరోసారి కస్టడీకి ఇవ్వాలని సిబిఐ అధికారులు న్యాయస్థానాన్ని కోరారు. అయితే దీనిపై తీర్పు వెలువడాల్సి ఉంది. అసలు సుత్రధారులను తేల్చే పనిలో సిట్ అధికారులు ఉన్నా వారెవరనేది ఉత్కంఠగానే మారింది.

తిరుమల లడ్డూ తయారీలో కీలకమైన ఆవునెయ్యి సరఫరాలో జంతువుల కొవ్వునూనె కలిపి, నాసిరకం నెయ్యి టిటిడికి అందించిన కేసులో ప్రధాన ముద్దాయిలు తమిళనాడు ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలే బాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక) సిఇఒ అపూర్వవినయ్‌కాంత్‌చావ్డాలను సిబిఐ సిట్ అధికారులు తొలిసారిగా అరెస్టుచేశారు. వారిని తిరుపతి కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా రిమాండ్ విధించడం, ఆ తరువాత ఐదురోజుల కస్టడీకి తీసుకోవడం జరిగింది. తిరిగి వారిని కోర్టులో హాజరుపరచగా తిరుపతి జైల్లో రిమాండ్‌లో ఉన్నారు. తిరుమలకు కల్తీనెయ్యి సరఫరా చేశారనే ఆరోపణలపై తిరుపతిలో 470/24 పోలీసు కేసు కూడా నమోదైంది.

గత మూడేళ్ళలో నెయ్యి సరఫరాలో నిబంధనలు ఉల్లంఘించారనేది సిబిఐ అధికారుల వివరణ, ఏఆర్ డైరీ పేరుతో టెండర్లు దక్కించుకున్న వైష్ణవీ డైరీ ప్రతినిధులు నకిలీ డాక్యుమెంట్లు, నకిలీ వే బిల్లులతో కల్తీనెయ్యి సరఫరా చేయడం. గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన పొరబాట్లుపై అపచారంపై ఇప్పుడు కీలక మలుపుతిరిగింది. సిబిఐ అధికారుల అదుపులో ఈ మూడు డైరీలకు సంబంధించి ప్రధానపాత్రదారులు 10మంది వరకు ఉన్నారనేది సమాచారం. వీరిని తిరుపతిలోని భూదేవికాంప్లెక్స్‌లోని కార్యాలయంలో మరింత లోతుగా విచారణ చేస్తున్న సిబిఐ సిట్ అధికారులు కీలక సమాచారం సేకరించారు. అయితే వీరి పాత్ర కేవలం ఉద్యోగులుగానే కావడంతో కేసు నమోదు చేసినా అరెస్టులు జరగలేదు.

**కల్తీనెయ్యి ఆధారాలతో నివేదికలు:**
తిరుమల వెంకన్న లడ్డూల తయారీకి గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వంలోని టిటిడి గత పాలకమండళ్ల ఛైర్మన్లు ఏకంగా నెయ్యి సరఫరాను ఇతర రాష్ట్రాలకు చెందిన డైరీలకు టెండర్లు కేటాయించడం, ఆ టెండర్లు మళ్లీ రెండవవ్యక్తి చేతులు మారడంతో కల్తీనెయ్యి సరఫరా జరిగింది. గత ఏడాది జూన్‌లో కల్తీనెయ్యి బాగోతం వెలుగుచూసింది. తిరుమలలో లడ్డూల తయారీకి రోజుకు 15వేల కిలోల ఆవు నెయ్యి వినియోగిస్తారు. గత ఐదేళ్లలో కల్తీనెయ్యి ఘటనపై తిరుపతి, తిరుమలలో టిటిడికి సంబంధించి నెయ్యి కొనుగోళ్లకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న పాలడైరీ >>2



## ఎపి ఫైబర్‌నెట్ కొత్త ఎండీగా ప్రవీణ్ ఆదిత్య

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఫైబర్‌నెట్ నూతన ఎండీగా ప్రవీణ్ ఆదిత్య నియమితులయ్యారు. ఈమేరకు ఎపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఫైబర్‌నెట్ పరిధిలో అధికార యంత్రాంగం పనితీరుపై ఫైబర్ నెట్ మాజీ ఛైర్మన్ జీవీ రెడ్డి బాధ్యతల్లో ఉండగానే మీడియా సమావేశంలో పలు కీలకంశాలపై ప్రకటనచేసారు.

ముగ్గురు అధికారులను బదిలీ చేస్తున్నామని వెల్లడించారు. దాంతో ప్రభుత్వం ఆయన ప్రకటన విషయంలో విచారణకు ఆదేశించింది. అదే సందర్భంలో ఇటువంటి అంశాలు, ప్రకటనలు ప్రభుత్వం >>2

## డేటా అనుసంధానంతో అద్భుత ఫలితాలు

### ఆర్టిజి కార్యదర్శి భాస్కర్ కాటంనేని

**విజయవాడ, ఫిబ్రవరి25, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వంలోని అన్ని శాఖలు, విభాగాలు తమ వద్ద ఉన్న డేటాకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని ఆర్టీజీఎస్‌కు అందజేయాలని రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని అధికారులను ఆదేశించారు. డేటా అనుసంధానంతో డేటా లేక్ రూపకల్పనతో అద్భుత ఫలితాలు సాధించవచ్చని ఆయన అన్నారు. కొన్ని శాఖల నుంచి అసమగ్ర డేటా, సమాచారం ఇస్తున్నారని అది సరికాదని సూచించారు. ఆర్టీజీఎస్ ఏర్పాటు చేస్తున్న డేటా లేక్, డేటా అనుసంధాన ప్రక్రియలో భాగంగా ఆయన మంగళవారం సచివాలయంలో వివిధ శాఖలు, విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రతి ప్రభుత్వశాఖలో, విభాగాల్లో ఒక చీఫ్ డేటా టెక్నికల్ ఆఫీసర్ని నియమించుకోవాలని గతంలోనే అన్ని శాఖలను ఆదేశించామన్నారు. అయితే ఇప్పటికి కేవలం 202 విభాగాల్లోనే ఈ అధికారులను నియమించుకున్నారని, ఇంకా 136 విభాగాల్లో సిడిటిఒ >>2

## జోగి రమేష్, అవినాశ్ దేశం విడిచి వెళ్లొద్దు

### సుప్రీం కోర్టు ఆదేశం

**విజయవాడ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు నివాసం, టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. వైఎస్సార్సీ నేతలు జోగి రమేశ్, దేవినేని అవినాష్ సహా 20 మంది దాఖలు చేసిన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ ముగించింది. దేవినేని అవినాష్ జోగి రమేశ్ సహా 20 మందికి సర్వోన్నత న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. విచారణ సందర్భంగా ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. నిందితులు మూడేళ్లుగా బెయిల్, ముందస్తుబెయిల్ కోరలేదు. ప్రభుత్వం మారిన తర్వాతే కోర్టు మెట్లు ఎక్కారు. నిందితులకు తాము తప్పు చేశామని >>2

## వల్లభనేని వంశీ రిమాండ్ పొడిగింపు

**విజయవాడ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ నేత మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రిమాండ్‌ను విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు పొడిగించింది. గతంలో విధించిన రిమాండ్ గడువు నేటితో ముగియనుండటంతో జైలునుంచే వంశీని వర్చువల్‌గా జడ్జి ఎదుట పోలీసుల హాజరుపరిచారు. అనంతరం న్యాయమూర్తి మార్చి 11 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. నేటి నుంచి వంశీని మూడు రోజుల కస్టడీకి పోలీసులు తీసుకున్నారు. జైలువద్దకు పటమట పోలీసులు చేరుకుని వంశీని కస్టడీలోకి తీసుకుని భారీ బందోబస్తు మధ్య ప్రత్యేక వాహనంలో వైద్య పరీక్షలకు తరలించారు. ఆయన్ను విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తున్న సమయంలో డ్రోన్ కెమెరాలతో పోలీసులు పర్యవేక్షించారు. సత్యవర్ధన్ స్టేట్‌మెంట్ ఆధారంగా వంశీని విచారించనున్నారు.



రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఆక్రమించిన ప్రభుత్వ భూములు

# రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి షాక్

### రెవెన్యూ వెబ్ ల్యాండ్‌లో 30 ఎకరాలు తొలగింపు

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** ఉమ్మడి కడప జిల్లా రాజంపేట శాసనసభ్యుడు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి కూటమి ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఆయన ఆక్రమించిన ప్రభుత్వ భూములను తిరిగి కైవసం చేసుకుంది. రెవెన్యూ వెబ్ ల్యాండ్ నుంచి అక్రమంగా ఎంట్రీ చేసిన ఆయన కుటుంబ సభ్యుల పేర్లను తొలగించింది. 30 ఎకరాల విస్తీర్ణంలో ఆయన అక్రమంగా కొందరు రెవెన్యూ అధికారుల సహకారంతో అడంగల్, వన్ బి లో చేర్చారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి విచారణలో వెల్లడైంది. ఈ మేరకు మంగళవారం రెవెన్యూ వెబ్ ల్యాండ్ నుంచివారి పేర్లను తొలగించడంతో ప్రభుత్వ భూమిగా కనిపిస్తోంది. రాజంపేట మండలం మందపల్లి గ్రామ పొలంలోని 814/3 లో నాలుగు ఎకరాలు ఎమ్మెల్యే భార్య జ్యోతమ్మ పేరుతో,814/4లో 5 ఎకరాలు ఎమ్మెల్యే మరదలు సుజన, 815/1లో 3.79 ఎకరాలు సుజన,815/2లో 5ఎకరాలు ఎమ్మెల్యే సోదరుడు అనిల్ కుమార్ రెడ్డి, 816/2లో >>2

# ఐరాస ఓటింగ్‌లో రష్యాకు అమెరికా మద్దతు

### మారుతున్న ట్రంప్ విదేశాంగ విధానం, ఓటింగ్‌కు దూరంగా భారత్

**ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 25:** ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధంప్రారంభం అయిన తర్వాత ఐక్యరాజ్యసమితిలో ప్రతి దశలో కూడా ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలిచింది. అందుకు తగినట్లుగానే ఓటింగ్‌లోకూడా పాల్గొని మరింత మద్దతిచ్చింది. అయితే డొనాల్డ్‌ట్రంప్ అ్యక్షుడుగా వచ్చినతర్వాత ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీపై ఆగ్రహంతో ఉన్నారు. మరోవైపు చిరకాలప్రత్యర్థిగా భావించే రష్యాతో సంబంధాలు పటిష్టంచేసుకునేందుకు ట్రంప్ సిద్ధం అయ్యారు. ఇటీవలి పలు సందర్భాల్లో పుతిన్‌తో ట్రంప్ స్వయంగా మాట్లాడినట్లు కూడా ప్రకటించారు. అలాగే ఇటీవలికాలంలో అమెరికా తన విదేశాంగవిధానం కూడా మార్చుకుంటున్నట్లు తెలుస్తోంది. ఐక్యరాజ్యసమితిలో ఉక్రెయిన్‌కి వ్యతిరేకంగాను, రష్యాకు మద్దతుగాను అమెరికా ఓటేసింది. రష్యా ఉక్రెయిన్‌నుంచి వైదొలగాలని, యుద్ధాన్ని కండించాలనే యుఎన్ తీర్మానానికి అమెరికా వ్యతిరేకంగా ఓటేయడం గమనార్హం. మరోవైపు అనేక యూరప్‌దేశాలు ఈ తీర్మానానికి మద్దతుప్రకటించాయి. భారత్ ఓటింగ్‌కి దూరంగా >>2

# ఏనుగుల దాడి.. ముగ్గురు మృతి

### శేషాచలం అడవుల్లో గజరాజుల బీభత్సం

### మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల పరిహారం

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** దట్టమైన శేషాచలం అడవుల్లో వెళ్తున్న భక్తులపై గజరాజులు బీభత్సం సృష్టించాయి. తలకోన సిద్దేశ్వర స్వామి దర్శనానికి వెళుతున్న భక్తుల గుంపుపై ఏనుగులు దాడి చేయడంతో ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. ఇద్దరు గాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు 10 లక్షల చొప్పున గాయపడ్డ వారికి ఐదు లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించింది. వివరాల్లోకి వెళితే... ఉమ్మడి కడప జిల్లా రైల్వే కోడూరు మండలం ఉర్లగడ్డ పోడుకు చెందిన 30 మంది తలకోన సిద్దేశ్వర స్వామి దర్శనం కోసం సోమవారం అర్ధరాత్రి బయలుదేరారు. తలకోనకు వెళ్లే దారిని ఫారెస్ట్ అధికారులు మూసివేశారు. దీంతో మరో రూట్లో వారు వెళుతుండగా ఏనుగుల గుంపు చూసిన బృందంలో ఒకరు పెద్ద ఎత్తున శబ్దం చేసిటట్లు తెలుస్తోంది. ఏనుగుల గుంపులో ఓ చిన్న పిల్ల ఏనుగు కూడా ఉండడంతో గజరాజులు విరుచుకుపడ్డాయి.

సంఘటన స్థలంలోని ఉర్లగడ్డ పోడు అరుంధతి వాడకు చెందిన వంకాయల దినేష్, మణెమ్మ, కేబుడుగుంట పల్లెకు చెందిన తిరుపతి చంగల్ రాయుడును ఏనుగులు తొక్కి చంపాయి. ఏనుగుల దాడి నుంచి తప్పించుకొని తప్పించుకున్న అమ్ములు (12), రాజశేఖర్(35) అలియాస్ గనిలకు గాయాలయ్యాయి. రైల్వేకోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం తిరుపతి తరలించారు. మంగళవారం తెల్లవారుజామున



ఏనుగుల దాడిలో మృతుల కుటుంబాలకు చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్

ఓబులవారిపల్లి మండలంలోని గుండాల కోన సమీపంలో ఈ సంఘటన జరిగినట్లు బయటకు వచ్చింది. సంఘటనా స్థలానికి అన్నమయ్య జిల్లా అటవీశాఖ అధికారి జగన్నాథ్ సింగ్, ఫారెస్ట్ రేంజర్ శ్యాంసుందర్, రైల్వే కోడూరు సిఐ వెంకటేశ్వర్లు, రెస్క్యూటీమ్, 108 తరలి వెళ్లాయి. గాయపడ్డ వారిని దటమైన అడవుల నుంచి డోలీలో తీసుకువచ్చారు. >>2

# భక్తులతో పోటెత్తిన 'కుంభ్'



## నేటితో ముగుస్తున్న మేళా

**మహాకుంభ్‌నగర్, ఫిబ్రవరి 25:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకగా సాగిన మహాకుంభ్‌మేళా మహాశివరాత్రితో ముగుస్తోంది. చివరి రెండురోజులుకావడంతో భక్తులు ఒక్కసారిగాపోటెత్తారు. 144 ఏళ్లకు వచ్చిన ఈ పవిత్ర రాశుల సంగమంతో వచ్చిన మహాకుంభ్‌మేళాకు దేశవిదేశాల భక్తులు హాజరయ్యారు. గతనెల 13వ తేదీ పౌష్ పౌర్ణమి సందర్భంగా ప్రారంభం అయిన మహాకుంభ్ మేళాకు ఇప్పటివరకూ 63 కోట్లమందిభక్తులు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ సర్కారు అంచనావేసింది. గంగాయమున సరస్వతి పుణ్యనదుల పవిత్ర సంగమంలో స్నానమాచరించేందుకే భక్తులు ఎక్కువ మంది తరలివచ్చారు. సుదూర ప్రాంతాలనుంచి సైతం ప్రత్యేక వాహనాలతో తరలివచ్చారు. పవిత్ర సంగమంలో స్నానం చేసేందుకు వచ్చే భక్తులకోసం రైల్వేశాఖ కూడా ప్రత్యేకరైళ్లను నడిపింది. సుమారుగా 600కుపైగా ప్రత్యేకరైళ్లు దేశవ్యాప్తంగా ప్రయాగరాజ్‌కు నడిపించారు. వందలాదిగా టూరిస్టు బస్సులు వివిధ రాష్ట్రాలనుంచి ప్రయాగరాజ్‌కు వచ్చే >>2

26-02Pg3exHMNWJQETC.qxd:26-02Pg3exHMNWJQETC.qxd 01/01/01 10:00 AM Page 1





## మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు మంచిదికాదు

### - సిసిపుటేజీ విడుదలచేసిన అదనపు ఇఒ చౌదరి

**తిరుమల,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడం మంచిదికాదని, వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. కుమారుడిని కోల్పోయి తల్లిదండ్రులు బాధపడుతుంటే కొందరు పనిగట్టుకుని సామాజిక మాధ్యమాల్లో టిటిడిపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. గత శనివారం అన్నప్రసాదం భవనంలో క్యూలైన్లలో భక్తులు వచ్చే వీడియో సిసికెమెరా పుటేజీలను మంగళవారం సాయంత్రం తిరుమలలో మీడియాకు విడుదల చేసి చూపించారు. ఆ భవనంలో తొక్కిసలాటకు,తోపులాటకు ఆస్కారం లేదన్నారు. కర్నాటకకు చెందిన మంజునాథ్ ఏడేళ్ళప్పుడే గుండె చికిత్స చేయించుకున్నాడని ,భవనంలో ర్యాంప్‌పై పరిగెత్తుతూ ఒక్కసారిగా క్రిందపడిపోయాడని, తిరుమల అశ్వనీకి, తరువాత తిరుపతి స్విమ్స్‌కు తరలించి మెరుగైన వైద్యం చేయించామన్నారు. అయితే దురదృష్ట వశాత్తు ఇలా జరగడం ఆవేదన కలిగించిందన్నారు. తల్లిదండ్రులు జరిగిన వాస్తవాలు తెలుసుకుని పోస్టుమార్టమ్ కూడా వద్దని బాలుడి మృతదేహాన్ని తీసుకెళ్ళారని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో విఎస్ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర ,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

## అధునాతన బోగీలతో ప్రశాంతి నిలయం ఎక్స్‌ప్రెస్

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త** తెలుగు,కర్ణాటక రాష్ట్రాల ప్రయాణికుల సౌకర్యార్థం కాచిగూడ-యలహంక-కాచిగూడల మధ్య తిరిగే సత్యసాయి ప్రశాంతి నిలయం ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు జర్మనీదేశపు అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్‌హెచ్‌బీ బోగీలను రైల్వే బోర్డు కేటాయించింది. ప్రస్తుతం ఈ రైలు సర్వీసులు ఐసిఎఫ్ రేక్ ఫార్మేషన్‌తో తిరుగుతున్నాయి. కాచిగూడ నుంచి యలహంక వెళ్లే నెంబర్ 17603ఎక్స్‌ప్రెస్‌కు ఏప్రిల్ 24 గురువారం నుంచి,యలహంక నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17604 ఎక్స్‌ప్రెస్‌కు ఏప్రిల్ 25 శుక్రవారం నుంచి ఈ విధానం అమలులోకి తీసుకోరానున్నట్లు సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు. కాగా ఈ రైలు సర్వీసులకున్న డిమాండ్ మేరకు ఇప్పటికే చాలీచాలని బోగీలతో ఎలాగోలా నెట్టుకొస్తున్న ప్రయాణికులకు ప్రస్తుతం తిరిగే ఈ రైళ్లకు మొత్తం 23రైలు బోగీలుండగా, ఎల్‌హెచ్‌బీ బోగీల ప్రారంభం నుంచి ఒక బోగీని కుదించి 22బోగీలతో నడుపుతున్నట్లు అధికారులు తమ ఉత్తర్వులలో పేర్కొనడం గమనార్హం. ఈ విషయమై సంబంధిత అధికారులతో ప్రస్తావించగా,బోగీల సంఖ్య తగ్గినప్పటికీ, ఎల్‌హెచ్‌బీ బోగీలలో బెర్త్‌లు,సిట్టింగ్ సామర్థ్యం ఎక్కువగా ఉంటుందన్నారు.

## ఏనుగుల దాడిలో భక్తుల మృతిపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె మండలం గుండాలకోన ఆలయం వద్ద ఏనుగుల దాడిలో భక్తులు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదే దాడిలో మరికొందరు గాయపడిన ఘటనపై సిఎం విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సిఎం అధికారులకు సూచించారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని సిఎం ప్రకటించారు. మృతుల కుటుంబాలకి రూ.10 లక్షలు, క్షతగాత్రులకి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అన్నమయ్య జిల్లా గుండాల కోన అటవీ ప్రాంతంలో ఏనుగుల తొక్కిసలాటలో ముగ్గురు భక్తులు మృతి చెందిన ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు అటవీ శాఖ ఉన్నతాధికారులు, అన్నమయ్య జిల్లా అధికార యంత్రాంగం నుంచి ఘటన వివరాలు తెలుసుకున్నారు.క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. మృతుల కుటుంబాలకి రూ.10 లక్షలు, క్షతగాత్రులకి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ఆదేశించారు.మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా అటవీ ప్రాంతాల్లో ఉన్న అలయాలను దర్శించుకునే భక్తులకి తగిన భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించి భరోసా ఇవ్వాలని ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కు దిశానిర్దేశం చేశారు.

# సభలో వైఎస్సార్సీ సభ్యుల తీరుపై స్పీకర్ అసహనం



**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభలో నిన్న వైఎస్సార్సీపీ సభ్యుల ప్రవర్తనపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు మంగళవారం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సభలో నిన్నటి పరిణామాలు బాధ కలిగించాయని అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సభ ప్రారంభం కాగానే ఆయన మాట్లాడారు. గవర్నర్ ని అతిథిగా ఆహ్వానించి ఆయనతో ప్రసంగం ఇప్పిస్తే సభ్య సమాజం అసహ్యించుకునేలా వైఎస్సార్సీపీ వ్యవహరించిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి సభ్యత మరిచి ప్రవర్తించాడని స్పీకర్ మండిపడ్డారు. తన పార్టీ నేతలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ, ప్రసంగం పుస్తకాలు చించుతుంటే వారిని జగన్ నియంత్రించాల్సింది పోయి కూర్చుని నవ్వుకుంటాడా అని స్పీకర్ ప్రశ్నించారు. బొత్స లాంటి సీనియర్ నేత పక్కనే ఉండి కూడా జగన్ చేసేది తప్పని చెప్పకపోవటం సరికాదని హితవు పలికారు. రానున్న రోజుల్లో ఇలాంటి ఘటనలు జరగడానికి వీల్లేదని తేల్చిచెప్పారు. ఇకపై అయినా విజ్ఞతతో వ్యవహరించాలని అన్నారు. రాజ్యాంగం ద్వారా కాకుండా సర్వ హక్కులు తనకే ఉన్నాయి అన్నట్లు ప్రవర్తించటం ఎవరికీ తగదని అన్నారు. నిన్నటి వైఎస్సార్సీపీ తీరును ప్రతీ ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని స్పీకర్ అయ్యన్న తెలిపారు. ఇక ఈ రోజు ఒక మీడియాకు ప్రివిలేజ్ నోటీసులు ఇవ్వాలని శాసనసభ నిర్ణయించింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు సభా హక్కుల కమిటీకి ఆ మీడియా కథనాలను రిఫర్ చేశారు. ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు జరగకుండా కోట్లాది రూపాయలు వెచ్చించారంటూ ఆ పత్రిక కథనాలను సభ దృష్టికి నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య తెచ్చారు.ఆ పత్రిక, మీడియాపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సభాపతి నిధుల దుర్వినియోగం చేసారంటూ వచ్చిన కథనాలపై కఠిన చర్యలు ఉండాలని కోరారు. శిక్షణ తరగతులు లేకుండా కోట్లాది రూపాయలు దుర్వినియోగం అంటూ వచ్చిన కథనాలు నన్ను బాధించాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఇలాంటి అసత్య కథనాలు ఉపేక్షించరాదని తేల్చిచెప్పారు. సభ్యుల కోరిక మేరకు అసత్య కథనాలపై చర్యలకు సభా హక్కుల కమిటీకి సిఫార్సు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. సభా హక్కుల కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని వెల్లడించారు.

# సిఎస్‌లతో కేబినెట్ కార్యదర్శి డాక్టర్ టి.వి.సోమనాధన్ వీడియో సమావేశం

**సచివాలయం,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** సులభతర వాణిజ్య విధానం (ఈజ ఆఫ్ డూయింగ్ బిజినెస్)పై మంగళవారం ఢిల్లీ నుండి కేబినెట్ కార్యదర్శి డాక్టర్ టివి సోమనాధన్ సిఎస్‌లతో వీడియో సమావేశం నిర్వహించారు. గత ఏడాది డిసెంబర్ 13-15తేదీల్లో ప్రధానమంత్రి అధ్యక్షతన జరిగిన ప్రధాన కార్యదర్శుల జాతీయసమావేశంలో సులభతర వాణిజ్య విధానానికి సంబంధించి నిబంధనలు మరియు విధానాలను సంస్కరించడంలో, సరళీకరించడంలో రాష్ట్రాలకు సహాయం చేయడానికి కేబినెట్ సెక్రటేరియట్‌లో కార్యదర్శి స్థాయి కోఆర్డినేటింగ్ అధికారి నేతృత్వంలో డీరెగ్యులేషన్ సెల్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.అంతేగాక కంప్లయన్స్ తగ్గింపు మరియు డిరెగ్యులేషన్‌పై టాస్క్‌ఫోర్స్‌గా వ్యవహరించడానికి క్యాబినెట్ సెక్రటరీ అధ్యక్షతన కార్యదర్శుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.ఈ ప్రక్రియలో భాగంగా కెబినెట్ కార్యదర్శి సోమనాధన్ సిఎస్‌లతో వీడియో సమావేశం ద్వారా మాట్లాడుతూ కంప్లయెన్స్ భారాన్ని తగ్గించేందుకు డీరెగ్యులేషన్ సెల్‌కు తగిన తోడ్పాటును అందించేందుకు పలువురు కార్యదర్శులతో కూడిన ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కమిటిని కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు.ఈ కమిటీలో సభ్యులైన కార్యదర్శులు మార్చి నుండి రాష్ట్రాల్లో పర్యటిస్తారని వారు పర్యటనకు వచ్చినప్పుడు ప్రభుత్వ కార్యదర్శి స్థాయిలో ఒక ఇంటర్డెక్టరీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సిఎస్‌లకు సూచించారు. సులభతర వాణిజ్యానికి సంబంధించి వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను (బెస్ట్ ప్రాక్టిసెస్) కేంద్రం స్వాగతి స్తుందని కేబినెట్ కార్యదర్శి సోమనాధన్ తెలిపారు.ఈ వీడియో సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ సులభతర వాణిజ్య విధానంలో భాగంగా కంప్లెయన్స్ బర్డెన్ తగ్గించడం (ఆర్‌సిబి) లేదా రెగ్యులేటరీ కంప్లెయన్స్ బర్డెన్‌ను తగ్గించడం (ఎమ్మార్‌సిబి) కార్యక్రమం అమల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చురుగ్గా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు 60కిపైగా నిబంధనల్లో 632సమ్మతిని తగ్గించిందని వివరించారు.ఏడాది కాలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకంప్లెయన్స్ బర్డెన్ తగ్గించే కార్యక్రమం కింది తిరిగి ఊపందుకోవడానికి కృషి జరుగుతోందని చెప్పారు.రాష్ట్రంలో ఈ కార్యక్రమం అమలును పర్యవేక్షించడానికి సిఎస్ నేతృత్వంలో ఒక సాధికార కమిటీ ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.వివిధ విభాగాలు సమర్పించిన సమ్మతి తగ్గింపు ప్రతిపాదనలను కూడా ఈసాధికార కమిటీ సమీక్షించడంతో పాటు అందుకు తగినట్లుగా తగిన ఆదేశాల ను జారీ చేస్తుందని చెప్పారు.దేశంలో అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడులకు గమ్యస్థానంగా మారాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కార్యక్రమానికి ప్రాధాన్యతను ఇస్తుందని సిఎసి విజయానంద్ కేబినెట్ కార్యదర్శికి వివరించారు.2025ప్రారంభం నుండి ఇప్పటిరకు 7విభాగాల్లో 60కి పైగా భారమైన సమ్మతిని తగ్గించడం జరిగిందన్నారు.



కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి వీడియో సమీక్షలో పాల్గొన్న ఏపి ప్రధాన కార్యదర్శి వివిధ శాఖల అధికారులు

## అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం సత్యదూరం :మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాల్లో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం సత్యదూరంగా ఉందని మాజీ మంత్రి, వైసీపీ అగ్రనేత బొత్స సత్యనారాయణ అన్నారు. గవర్నర్ ప్రసంగంలో క్లారిటీ లేదన్నారు. . గత ప్రభుత్వం చేసిన విధ్వంసం అంటూ గవర్నర్ ప్రసంగించడం కరెక్ట్ కాదని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 21 యూనివర్సిటీ వీసీలలో 19 మందిని రాజీనామా చేయించారని అన్నారు. కూటమి ప్రభుత్వం బలవంతంగా వీసీలను రాజీనామా చేయించిందని మండిపడ్డారు. వీసీల రాజీనామాపై విచారణ జరిపించాలని బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం ఏపీ అసెంబ్లీ మీడియా పాయింట్‌లో బొత్స సత్యనారాయణ మాట్లాడారు. సందర్భం కాని అంశాలను మంత్రి నారా లోకేష్ సభలో మాట్లాడుతున్నారని చెప్పారు. వైసీపీ నేతలను బెదిరించే విధంగా లోకేష్ మాట్లాడుతున్నారని బొత్స సత్యనారాయణ ఫైర్ అయ్యారు. ఆ బెదిరింపులకు భయపడేది లేదు.. అవసరమైతే విచారణ చేసుకోవాలని బొత్స సత్యనారాయణ సవాల్ విసిరారు.

గ్రూప్ 2 పరీక్షల్లో కూటమి ప్రభుత్వం అభ్యర్థులను మభ్యపెట్టిందని విమర్శించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు రాజకీయ అవగాహన లేదని.. ఆవేశంతో మాట్లాడి ఉంటారని బొత్స సత్యనారాయణ అన్నారు. పవన్ కల్యాణ్ అపోజిషన్‌లో ఉంటానంటే తమకు అభ్యంతరం లేదని చెప్పారు. తాము పదవులను కాపాడు కోవటానికి అసెంబ్లీకీ హాజరు కాలేదని స్పష్టం చేశారు. ఎటువంటి పరిస్థితితులు ఎదుర్కోటానికి అయినా తాము సిద్ధంగా ఉన్నామని బొత్స సత్యనారాయణ తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో తిరిగే పలు రైళ్లు మార్చి 8 వరకు రద్దు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త** మహాకుంభమేళా-2025కు తెలుగు రాష్ట్రాల దక్షిణ మధ్య రైల్వే జోన్ నుంచి రద్దు చేసిన పలు పాసింజర్ రైలు సర్వీసుల రద్దును మార్చి 8వరకు పొడిగించినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. రైల్వే బోర్డు ఆదేశాల మేరకు నార్త్ సెంట్రల్ రైల్వే జోన్‌కు తెలుగు రాష్ట్రాల్లో తిరిగే అనేక రైలు సర్వీసులను రద్దు చేసి వాటిని అక్కడికి పంపింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్ (అలహాబాద్)లో ఈ ఏడాది జనవరి 13నుంచి ఫిబ్రవరి 26వరకు జరిగే మహాకుంభమేళా-2025కై గత ఏడాది డిసెంబర్ 28నుంచి రెండు మాసాల పాటు రద్దు చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. తిరిపతి-కదిరిదేవరపల్లి-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 57405/06 పాసింజర్, తిరుపతి-గుంతకల్లు-తిరుపతి నెంబర్ 57404/03 పాసింజర్, తిరుపతి-హుబ్లీ- తిరుపతి నెంబర్ 57401/02 ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌లను మార్చి 07/08 తేదీల వరకు రద్దు చేశారు. అలాగే రాజమండ్రి-విశాఖపట్నం-రాజమండ్రి, విశాఖపట్నం-విజయనగరం-విశాఖపట్నం,విశాఖపట్నం-పలస-విశాఖపట్నం, తిరుపతి-కాట్పాడి- తిరుపతి, కాచిగూడ- మహబూబ్ నగర్- కాచిగూడ, కాచిగూడ- మిర్యాలగూడ-కాచిగూడ,కాచిగూడ-నడికూడి-కాచిగూడ మధ్య తిరిగే రైలు సర్వీసులను కూడా మార్చి 07/08వరకు రద్దు చేసినట్లు పేర్కొంది.

## ప్రయాగ్ రాజ్‌లో రెండో రోజు మంత్రి నారాయణ బృందం పర్యటన

**విజయవాడ.ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రయాగ్ రాజ్ లో మంగళవారం రెండో రోజు మంత్రి నారాయణ బృందం పర్యటన గోదావరి పుష్కరాల కోసం కుంభమేళా ఏర్పాట్లు అధ్యయనం చేస్తున్న మంత్రి బృందంమహా కుంభమేళా కు చేసిన ఏర్పాట్లు అధ్యయనం ద్వారా 2027 గోదావరి పుష్కరాలకు సన్నద్ధం కానున్న ప్రభుత్వంనిన్న కుంభమేళా ఏర్పాట్లపై మంత్రి బృందానికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చిన అక్కడి అధికారులుభక్తుల రద్దీ,ట్రాఫిక్ నియంత్రణ,రవాణా సౌకర్యాలు,పారిశుధ్యం,స్నాన ఘాట్ల వద్ద ఏర్పాట్లు,ఘాట్ల అభివృద్ధి,భద్రత చర్యలపై అధ్యయనం చేస్తున్న మంత్రి బృందంకుంభ మేళా జరుగుతున్న పలు సెక్టార్ లలో ఏర్పాట్లను పరిశీలించనున్న మంత్రి నారాయణ,అధికారులుమధ్యాహ్నం కుంభమేళా అధారిటీ ఆఫీసులో అధికారులతో మంత్రిమంత్రి నారాయణ సమావేశం అయ్యారు.ఆయనతో పాటుమున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్,రాజమండ్రి మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ సమావేశంలో పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## అశ్వవాహనంపై ఆదిదేవుడు



**తిరుమల,ఫిబ్రవరి 25ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం ఆద్వర్యంలోనితిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామికి జరుగు తున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో మంగళ వారం రాత్రి ఆదిదేవుడు భూతనాధుడు సోమస్కంధమూర్తి అశ్వవాహనంపై భక్తులకు అభయమిచ్చాడు. అశ్వం పరాక్రమానికి,వేగానికి నిదర్శనం. తనను నమ్మికొలిచిన భక్తులను కాపాడ టానికి శివుడు ఎప్పుడూ సిద్దంగా ఉంటాడని తెలియజేసేందుకే అశ్వ వాహనంపై ఆధిరోహించి కటాక్షించాడు. మంగళవారం రాత్రి ఆలయ పురవీధుల్లో భక్తుల భజనలు, కోలాటలు ముందు వాహనసేవ జరిగింది. అలాగే బ్రహ్మోత్సవాల్లో ఉదయం కపిలేశ్వరుడు కామాక్షి అమ్మవారితో కలసి కల్పవృక్షవాహనంపై ఊరేగారు. ఉదయం నిత్యకైంకార్యలు పూర్తిచేసుకున్న తరువాత స్వామివారు ఆలయ పురవీధుల్లో ఊరేగడంతో భక్తులు కర్పూర హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కల్పవృక్షం కోరిన కోరికలు నెరవేర్చే వృక్షం. భక్తులు తనను సేవించిన వారి కష్టాలు తొలగిపోతాయనేది ఈశ్వరుడు తెలిపిన విషయం. ఈ వాహనసేవలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## మొగలిచెర్ల దత్తాత్రేయ మందిరంలో నేడు మహాశివరాత్రి వేడుకలు

**తిరుపతి,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** మహాశివరాత్రి పర్వదినం సందర్బంగా నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగల చెర్ల దత్తాత్రేయస్వామి మందిరంలో బుధవారం వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఆలయంలో ఉదయం నుండి రాత్రి వరకు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవనినాగేంద్రప్రసాద్ తెలిపారు. దత్తక్షేత్రంలోని శివాలయంలో తెల్లవారుజాము నుండి అభిషేకాలు జరుగుతాయి. రాత్రికి కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు మందిరంలో ఉంటాయి.

ఆలయానికి విచ్చేసే భక్తులకు మధ్యాహ్నం, రాత్రికి అందరికీ ఉచిత అన్నప్రసాద వితరణ ఉంటుందని ధర్మకర్త తెలిపారు.

ఈ మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## బంగారు భక్తుడు! 8కిలోల ఆభరణాలు ధరించి దేవుని దర్శనం



**తిరుమల,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలంటూ..తన తల్లికోరిక మేరకు ఇలా బంగారు ఆభరణాలు ధరించడం అలవాటుచేసుకున్నట్లు ఓ భక్తుడు తెలిపాడు. ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన బంగారుదేవుడుగా ఖ్యాతిచెందిన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ఒంటినిండా బంగారుఆభరణాలు ధరించి భక్తుడు దర్శనం చేసుకున్నాడు. తమిళనాడుకు చెందిన ఈ భక్తుడు మంగళవారం ఉదయం తిరుమలకు విచ్చేశారు. ఆయన ఒంటిపై 8కిలోల బంగారు ఆభరణాలను ధరించి బంగారుదేవుడిని దర్శనం చేసుకోవడం ప్రత్యేకత. ఒంటిపై అంత బంగారు ధరించి వచ్చిన భక్తుడిని తిరుమలలో ఇతర భక్తులు ఆశ్చర్యంగా తిలకించారు.

### అన్ని సమస్యలు తొలగిపోవాలి :నటుడు మంచు విష్ణు



**తిరుమల,ఫిబ్రవరి 25ప్రభాత వార్తప్రతి నిధి:** అన్ని సమస్యలు తోలగిపోయి అంతా సవ్యంగా ఉండాలని వేడుకున్నట్లు సినీనటుడు మంచు విష్ణు, శివబాలాజీ తెలిపారు. కలి యుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని వేడుకున్నానన్నారు. మంగళ వారం ఉదయం విఐపి బ్రేక్‌లో తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సచివాలయాల్లో మిగులు ఉద్యోగులు 15,498

**విజయవాడ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ సచివాలయాల ఉద్యోగులు ఏ ఒక్కర్నీ తొలగించమని సచివాలయాల శాఖ మంత్రి బాల వీరాంజనేయస్వామి ఇటీవల వారి ఆ ఉద్యోగుల సంఘం నాయకులతో స్పష్టం చేశారు. ఈ నేపథ్యంళంలో ఈ గ్రామ వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగుల్లో 15498 మంది మిగులుగా ఉన్నట్లు అధికారులు లెక్క తేల్చారు. గ్రామ సచివాలయాల్లో 12126 వార్డు సచివాలయాల్లో 3372 మందిగా గుర్తించారు. వారి ఆసక్తి మేరకు సచివాలయాల్లోనే యాస్పిరేషనల్ ఫంక్షనరీలుగా తీసుకుంటారు. అప్పటికీ మిగిలిన వారిని డిప్యుటేషన్‌పై ఇతర ప్రభుత్వ శాఖలకు పంపాలని యోచిస్తున్నారు. హేతుబద్దీకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఉద్యోగులు ఏ ఒక్కర్నీ తొలగించమని సచివాలయాల శాఖ మంత్రి బాల వీరాంజనేయస్వామి ఇప్పటికే స్పష్టం చేశారు. ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు ఆయా ప్రాంత జనాభా ఆధారంగా సచివాలయాలను మూడు కేటగిరీలుగా విభజిస్తున్నారు. ఒక్కో సచివాలయంలో 6 నుంచి 8 మధ్య ఉద్యోగులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. సచివాలయాల్లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వివిధ ప్రభుత్వ శాఖల సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. సచివాలయాల హేతుబద్దీకరణమై మంత్రి బాల వీరాంజనేయస్వామి ఇటీవల ఉద్యోగ సంఘా ప్రతినిధులతో సమావేశమైనప్పుడు వారంతా అనేక సమస్యలను ప్రస్తావించారు. మిగులు ఉద్యోగులు ఇతర ప్రభుత్వశాఖల్లో పని చేసేందుకు సముఖత వ్యక్తం చేస్తూనే కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు.

# శ్రీకాళహస్తిలో మహా శివరాత్రి వైభవం

### తిరు ఆభరణాలతో కొలువుదీరుతున్న వాయులింగేశ్వరుడు

**(శ్రీకాళహస్తి ప్రభాతవార్త)** భారతదేశంలోని శైవారామాలు భక్తితో శివ..శివా అంటూ ముక్తిని, మోక్షాన్ని, కైవల్యాన్ని కోరుకొనే శివరాత్రి. దక్షిణభారతదేశంలోని పంచ భూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయం భువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. కైలాసనాధుడు వీభూధీశుడు అంటారు. అయితే శ్రీకాళహస్తిలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుడు కోటీశ్వరుడు. ఆది దేవుని రాజసాన్ని నంది వాహనంపై తిలకించి భక్త కోటి పులకించిపోయే పర్వదినం. నాగాలను తలపాగాలుగా చుట్టి శరీరం నుండి నాగాలను ఆభరణాలుగా అలంకరించుకొని కైలాసనాధుడు శ్రీకాళహస్తీశ్వరాలయంలో కన్ను జిగేలు మనే తిరుఆభరణాల్ని ధరించి భక్తులకు దర్శనమిచ్చే పర్వదినం. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు ఆలయంలో మహాశివరాత్రి జన జాగరణకు సర్వం సిద్ధం చేశారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగావెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో



కన్నప్ప కొండపై స్వామి అమ్మవార్ల దర్శనం

ఈ ఏడాది గతం కన్నా భిన్నంగా శివరాత్రి నిర్వహణకు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ప్రణాళికలు రూపొందించారు.ముఖ్యంగా ఆలయంలో శాశ్వత లైటింగ్‌ను రూ.కోటితో ఏర్పాటు చేసారు.అలాగే పూల సొగసులనుఈ ఏడాది హైదరాబాదు నిర్వాహాకులకు అప్పగించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది లైజర్ లైటింగ్‌ను ప్రవేశ పెట్టారు. సామాన్య భక్తులకు ఉచిత దర్శనానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించారు. భక్తజనవల్లభుడు శివుడు నంది వాహనంపై దేవేరి జ్ఞానప్రసూనాంబ దేవి సింహావాహనంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చే పర్వదినం కోసం ఎదురు చూశారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినం శివయ్య దర్శనానికి విచ్చేసే భక్తులకు శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయాధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు. గతం కన్నా ఈ ఏడాది భక్తుల సంఖ్య పెరగవచుననే అంచనాలతో అధికారులు ఏర్పాట్లు చేశారు. సామాన్య భక్తులకు సైతం సుదర్శన భాగ్యం కల్పించేందుకు మహాలఘుదర్శనాన్ని ఖరారు చేశారు. సాధారణంగా ఈ ఆలయంలో విఐపిలకు అర్థమండప దర్శనం అనుమతించేవారు.కానీ రద్దీ దృష్ట్యాఆ దర్శనాలు కూడా రద్దు చేశారు. చక్కటి క్యూలైన్లు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామి అమ్మవార్లను దర్శించుకొనేందుకు వీలు కల్పించారు. ఎక్కడా అడ్డదారి దర్శనాలు లేకుండా క్యూ లైనను ఇంజనీరింగ్ అధికారులు రూపకల్పన చేశారు. వేకువ జామున నుంచే భక్తులకు దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. దూర ప్రాంతాల నుండి స్థానికంగా వున్న భక్తులు వచ్చినప్పుడు ఒక్కసారిగా లోపలికి అనుమతించకుండా అక్కడక్కడా కంపార్ట్‌మెంట్ల లాగా ఏర్పాటు చేసుకొని తొక్కిస లాట, తోపులాట లేకుండా అనుమతించాలని అధికారులు నిర్ణయించారు. సాధారణ క్యూలైన్లతో పాటు విఐపి భక్తులకు మరో క్యూలైన్‌ను ఏర్పాటు చేశారు. ప్రోటోకాల్ ప్రకారం విఐపిల దర్శనానికి ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది విఐపిల వాహనాలకు ప్రత్యేక పార్కింగ్‌ను అలాగే అర్చకులు సిబ్బంది వాహనాలకు మరో చోట పార్కింగ్ సదుపాయం కల్పించారు. సన్నిధివీది, దిగువ సన్నిధివీధుల్లో అవకాశం కల్పించారు. సుమారు రెండులక్షల మంది భక్తులు హాజరుకావచ్చునని అంచనాలతో అన్నపూర్ణా నిలయంలో భోజన వసతి ఏర్పాటు చేశారు. అలాగే భక్తులందరికీ ప్రసాదాలను అందుబాటులో వుంచారు.స్వయంభువుగా వెలసిన వాయులింగేశ్వరునికి మహాశివరాత్రిని పురస్కరిం చుకొని ఏకాదశ రుద్రాభిషేకాలు చేయడం ఇక్కడి ఆలయ సంప్రదాయం. మహాశివరాత్రి పర్వదినాన ఉదయం నుండి రాత్రి వరకు పదికాలాల్లో అభిషేకాలను నిర్వహిస్తారు. 11వ కాలాన్ని లింగోద్భవ అభిషేకంగాను, దీన్నే బ్రహ్మ అభిషేకమని కూడా పిలుస్తారు.

వార్త

నీ ప్రయత్నం లేకుండా నిన్ను ఎవరైనా మరీపైకి తీసుకెళ్లలేరు. అలాచేస్తే నీవక్కడ ఉండలేవు. నీవు సొంతంగా ప్రయత్నిస్తే పర్వతాలే అధిరోహించగలవు.

-రోజర్

# జనారణ్యంలోకి వన్యప్రాణులు!

అటవీ రక్షణకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా, అడవులను ధ్వంసం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని అటు కేంద్రపాలకులు, ఇటు రాష్ట్రాల పాలకులు ఎన్ని హెచ్చరికలు చేసినా, ఆశించిన ఫలితాలు లభించడం లేదు. అంతకంతకు అటవీ విధ్వంసం పెరిగిపోతున్నది. కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం, అన్నింటి కంటే ముఖ్యంగా రాజకీయ జోక్యంతో చట్టాలు నిరుప యోగం అవుతున్నాయి. అరణ్యాలను స్మగ్లర్లకు, వేటగాళ్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యానికే పరిమితం కావడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. ఒకనాడు కాకులు దూరని కీకారణ్యాలుగా పేరుపొందిన నలమల, దండకారుణ్యాలు సైతం మైదానాలుగా మారిపోతున్నాయి. ఈ అటవీ సంపదతోపాటు వీటినే ఆధారంగా చేసుకొని శతాబ్దాల తరబడి జీవనం సాగిస్తున్న పెద్ద పులులు, చిరుత పులులు, ఏనుగులు, దుప్పులు, అడవి పందులు, కుందేళ్లు ఇలా ఒక్కటేమిటి సమస్త ప్రాణాలు వేటగాళ్ల బారినుంచి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి. అడవుల విస్తీర్ణం తగ్గడం, స్మగ్లర్ల కార్యక్ర మాలు పెరగడంతో ఈ వన్యప్రాణులకు అక్కడ ఆహారం దొరక్క జనారణ్యాలపై పడుతున్నాయి. ఇటీవల అనేక ప్రాంతాల్లోని గ్రామాల్లోకి పులులు, ఎలుగుబంట్లు, అడవి పందులు, ఏనుగులు తదితర వన్యప్రాణులు ఎన్నో జనారణ్యంలోకి చొచ్చుకు వచ్చి ఆహారంకోసం రైతుల పంటలపై పడుతున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, తదితర ఉత్తరాంధ్ర జిల్లాల్లో, రాయలసీమలోని చిత్తూరు, కడప, తదితర ప్రాంతాల్లో అడవి ఏనుగులు పంటల విధ్వంసానికి పాల్పడుతున్నాయి. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సాగు చేసిన పంటలు కళ్లముందే ఏనుగుల గుంపులు తొక్కి విధ్వంసం చేస్తుంటే వాటిని ఎలా బయటకు పంపి తమ పంటలను రక్షించుకోవాలో రైతులకు దిక్కుతోచడం లేదు. ధైర్యం చేసి అడ్డువెళ్లిన వారి ప్రాణాలు తీసిన సందర్భాలు కూడా ఉన్నాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో అన్నమయ్య జిల్లా ఓబులవారి మండలంలో గుండాల కోనకు వెళుతున్న భక్తులపై ఏనుగుల గుంపు సోమవారం రాత్రి దాడికి తెగబడింది. శివరాత్రి పండుగ సందర్భంగా శివుణ్ణి దర్శించుకునేందుకు వెళుతున్న భక్తుల సమూహంపై ఏనుగులు ఒక్కసారిగా దాడి చేశాయి. ఇందులో ముగ్గురు చనిపోగా మరో ఇద్దరు క్షతగాత్రులయ్యారు. మరి కొందరు తృటిలో తప్పించుకున్నట్లు చెప్తున్నారు. ఈ దాడి పట్ల ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు పదిలక్షల రూపాయలు, క్షతగాత్రులకు ఐదేసి లక్షలచొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ప్రకటించారు. ఎన్ని ఓదార్పు మాటలు చెప్పినా, మరెంత డబ్బు సహాయం చేసినా పోయిన ప్రాణాలు తిరిగిరావు.

ఇలా ఏనుగులు దాడి చేయడం ఇటీవల పెరిగిపోయిందనే చెప్పొచ్చు. ముఖ్యంగా వాటికి అడవుల్లో ఆహారం దొరక్క పోవడం వల్లనే ఇలా దాడులకు తెగబడుతున్నట్లు అటవీ అధికారులు కూడా అంగీకరిస్తున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా పంటల విధ్వంసంతో రైతులు విలవిల్లాడుతున్నారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సాగుచేసుకున్న పంటలు చేతికి అందనున్న దశలో వన్యప్రాణులు ధ్వంసం చేస్తుండడంతో పురుగుమందులు, కరెంట్ తీగలు పెట్టి కొన్ని ప్రాంతాల్లో చంపేందుకు కూడా వెనుకాడడం లేదు. ఇలాంటి విద్యుత్ కంచెలకు పెద్దపులులు సైతం మరణించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇక కోతులు, కొండముచ్చులు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదు. ఆ వన్యప్రాణులు తినేది తక్కువే అయినా భారీగా నష్టపరుస్తున్నాయి. ముఖ్యంగా పండ్ల తోటల రైతుల బాధలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. రాయలసీమలోని కడప, చిత్తూరు, నెల్లూరు, తదితర జిల్లాల్లో స్మగ్లర్ల ఆగడాలకు అంతే లేకుండాపోతున్నట్లు వార్తలు అందుతున్నాయి. పోలీసులు ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటుచేసి కాల్పులు జరుపుతున్నా ప్రాణాలను లెక్క చేయకుండా స్మగ్లింగ్ కొనసాగిస్తున్నారు. అత్యంత విలువైన ఎర్రచందనం అటవీ సంపద కేవలం నెల్లూరు, చిత్తూరు, కడప సరిహద్దుల్లోని వెలుగొండలు, శేషాచలం అడవుల్లో మాత్రమే పెరుగుతాయి. అందుకు కారణం ఏమిటో కొన్ని వందల సంవత్సరాలుగా పరిశోధనలు చేసినా వృక్షశాస్త్రజ్ఞులు కనుగొనలేకపోతున్నారు. గతంలో ఒకసారి బ్రిటిష్ పాలకులు ఇంగ్లాండ్‌కు తీసుకువెళ్లి అక్కడ పెంచే ప్రయత్నాలు కూడా సత్ఫలితాలు ఇవ్వలేదు. ఈ అరుదైన వృక్షసంపదను కాపాడేందుకు 1973లో (కన్వెన్షన్ ఆన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ఇన్ ఎన్ డేంజర్డ్ స్పీసీస్)లోకి చేర్చారు. దాంతో ఎర్రచందనం ఎగుమతిపై నిషేధం అమలులోకి వచ్చింది. పరిమితిగా ఉన్న ఈ వృక్షాలను సంరక్షించుకునేందుకు వెసులుబాటు లభించింది. అయినా ఇది ఏమాత్రం ఆగడం లేదు. ఏదో ఒక రూపంలో చైనా, జపాన్ లాంటి దేశాలకు ఎగుమతి అవుతూనే ఉంది. సముద్ర మార్గాలద్వారా సరిహద్దులుదాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలు అనుసరిస్తూనే ఉన్నారు. గతంలో ఒకసారి పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇరవై మందికిపైగా చనిపోయారు. ఆ కూలీల వెనుకఉన్న అసలు స్మగ్లర్లపై చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. మరొకపక్క అత్యంత విలువైన టేకు లాంటి కలప వివిధ మార్గాల ద్వారా తరలిపోతూనేఉన్నది. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత సవరించి కట్టుదిట్టంగా అమలు చేయాలి. అడవులను, వాటినే ఆధారంగా జీవనం సాగిస్తున్న వన్యప్రాణులను కాపాడేందుకు త్రికరణశుద్ధిగా అన్ని స్థాయిల్లో ప్రయత్నాలు జరగాలి.

ప్రతి ఒక్కరికీ తనని గురించి బహుకొద్దిగా మాత్రమే తెలుస్తుంది. మనిషికి తనని తాను తెలుసుకోవడం చాలా కష్టమైన పని.



సిసిరో

మనకున్న దానితో సంతృప్తి పడడం సబబే అయినా మన స్వభావాన్ని మాత్రం సంస్కరించుకోవాలి.



షేక్‌స్పియర్

# పరీక్షలపై అవగాహనతోనే మంచి ఫలితాలు

**పిండికొద్ది రొట్టె అనేసామెత ఉండనే ఉంది. మొదటి నుండి పట్టించుకోకుండా ఇప్పుడు ఇలా పరీక్షల ముందు హడావిడి చేసి, పక్కవారితో పోల్చి, నిష్టూరాలు ఆడితే అనర్థాలు జరిగే అవకాశం ఉంది. కొంత మంది పిల్లలు బాగా వెనుకబడి ఉంటారు. కావున అటువంటి వారికి తక్కువ అంశాలు ఇచ్చి వారు నేర్చుకుని చెప్పిన ప్రతీసారి వారిని అభినందిస్తూ, ప్రోత్సహిస్తే వారిలో ఇంకా చదవాలనే కాంక్ష పెరుగుతుంది. మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి ఉన్న ఈ తక్కువ సమయాన్ని చక్కగా సద్వినియోగం చేసుకొని ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించడం ఏమంత కష్టం కాదు. పిల్లవాడి స్థాయిని అర్థం చేసుకుని వారికి సరైన మార్గదర్శనం ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. తెలిసిన విష యాలనే స్పష్టంగా, చక్కగా రాసేవిధానం అవలంభించడం ద్వారా చక్కటి మార్కులు పొందవచ్చు. ఇలాంటి సూచనలు పాటించి విద్యార్థులను ప్రోత్సహిస్తే చక్కటి ఫలితాలు సాధించవచ్చు.**



కాళంరాజు వేణుగోపాల్

విద్యార్థి జీవితంలో పదవ తరగతి అనేది ఒక మంచి మలుపు. అప్పటివరకు ఏదో సాదాసీదాగా పరీక్షలు రాసి పాసవుతూ, ఇప్పుడుపబ్లిక్ పరీక్షలంటే ఒక్కసారిగా కొంచెంభయం ఏర్పడడం ఏ విద్యార్థి కైనా సహజం. కానీ కొంచెం ప్రణాళికా బద్ధంగా, చక్కటి ప్రిపరేషన్‌తో కష్టపడితేమంచి ఫలితాలు సాధించడం ఇబ్బందేమీ కాదు. ఎప్పటికప్పుడు మారిన అంశాలకు సంబంధించి పూర్తి అవగాహన సాధించి, పరీక్షలకు ప్రిపేర్ అవడం మంచిది. అంతేకాక ప్రతీ సెంటర్లోని ప్రతీ రూమ్ కూడా సీసీ కెమరాలు బిగించాలని ఈ మధ్య ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు. కాబట్టి కొంచెం జాగ్రత్త వహించడం ఎంతైనా అవసరం. లేకపోతే కొత్త ఇబ్బందులను కొని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇరు రాష్ట్రాలలో పదవ తరగతి విద్యార్థులకు వచ్చే నెల నుండి పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. మొదటిసారి పరీక్షకు హాజరవడం మూలానా, ఎంత కాదనుకున్నా కొంత ఒత్తిడికి గురయ్యే ప్రమాదముంది. అయితే చక్కటి ఆత్మ విశ్వాసంతో పరీక్షకు వెళ్లగలిగితే అద్భుతాలు సృష్టించవచ్చు. పిల్లలలో సహజంగా ఉండే పరీక్ష భయాన్ని పోగొట్టేటట్లు తల్లితండ్రులు, ఉపాధ్యాయులు ధైర్యం పెంపొందించాలి. విద్యార్థి స్థాయిని అర్థమయ్యేటట్లు చెప్పి ఇంకా ఏ రకంగా మెరుగుపడవచ్చో చిన్నచిన్న సలహాలు ఇస్తే సరిపోతుంది. ఇంట్లో తల్లిదండ్రులు కూడా లేనిపోని భయాలు అపోహలు సృష్టించి పిల్లలను గందరగోళంలో నెట్టకుండా వారికి ధైర్యం నూరి పోసి పరీక్షలకు సంసిద్ధం చేస్తే చక్కటి ఫలితాలు రాబట్టవచ్చు. ముఖ్యంగా ఇంకా పరీక్షలకు 20 రోజుల సమయం మాత్రమే ఉన్నది. మంచి మార్కులు సాధించాలనుకున్న విద్యార్థులు జాగ్రత్తగా సమయాన్ని కేటాయించుకొని వారు ఏ ఏ విషయాలలో వెనుకబడి ఉన్నారో, ఏ ఏ అంశాలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో పసిగట్టి దానిపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. ఒక రోజులో వారు ఎక్కడ సమయాన్ని వృథా చేస్తున్నారో తెలుసుకొని దాని విషయంలో జాగ్రత్త వహించాలి. ఇక ఈ ఇరవై రోజులు చాలా కీలకం. మంచి మార్కులు తెచ్చుకోవాలంటే ఏ ఒక్క అంశం వదిలేయకూడదు. ప్రతీ అంశాన్ని జాగ్రత్తగా చదివి ముఖ్యమైన విషయాలను ప్రత్యేకంగా చదవాలి. చదివేటప్పుడు ముఖ్యమైన అంశాలను అండర్ లైన్ చేసుకోవడం, అర్థం కాని విషయాలను ప్రత్యేకంగా నోట్‌చేసుకుని, ఉపాధ్యాయులతో చెప్పించుకోవడం, తోటి విద్యార్థులతో చర్చించడం వలన మంచి ఫలితం ఉంటుంది. మన లక్ష్యాన్ని అనుక్షణం గుర్తుంచుకోవాలి. ముఖ్యంగా మన మీద మనకు నమ్మకం ఉంచుకోవాలి. అదే సమయంలో అతివిశ్వాసం పనికిరాదు. మనం ఏ విషయంలో అయితే వెనుకబడ్డామో అట్టి విషయాల మీద ప్రత్యేక దృష్టి పెట్టాలి. అంతేకానీ వచ్చిన లేదా నచ్చిన విషయాలనే పదే పదే చదివి కాలాన్ని వృథా చేసుకోకూడదు. పరీక్షలంటే ఎక్కువ భయం పెంచుకోకూడదు. దానివలన ఒత్తిడి పెరుగుతుంది. అతిగా నిద్ర మేల్కొని చదవడం కూడా మంచిది కాదు. సరియైన సమ



యంలో సరిపడినంతా ఆహారం తీసుకొని, చక్కగా నిద్రపోతే మిగిలిన సమయం చక్కగా చదువుకోవచ్చు. మెదడు మీద కూడా ఒత్తిడి ఎక్కువగా పడదు. పరీక్షలంటే అదేదో పెద్ద భూతంలా కాకుండా మనం చదివిన దానిని కేవలం పరీక్షిస్తున్నారు అనే భావం పెంచుకుంటే మేలు. అనవసర విషయాల మీద ఆసక్తిని తగ్గించుకొని మీ రోజువారీ సమయానికనుగుణంగా ఒకగంట అధికంగా చదువుకుంటేచాలు. అలాగే అతి ముఖ్యమైన విషయం ఎంత సేపు చదివామన్నది కాదు ముఖ్యం,ఎంత ఆసక్తిగా చదివామన్నదిముఖ్యం. అత్యంత ముఖ్యమైనది ఎక్కువ మంది విద్యార్థులు వారికి ఇష్టమైన సబ్జెక్టులను మాత్రమే పదేపదే చదివి మిగతా సబ్జెక్టులను నిర్లక్ష్యం చేస్తుంటారు. కానీ అన్నింటిలో మంచి మార్కులు వస్తేనే మంచి ర్యాంక్ సాధిస్తారు అన్న సంగతి గుర్తుంచుకోవాలి. అంటే మీకు ఏ సబ్జెక్టులో లేదా ఏ అంశాలలో అయితే కొంచెం వెనుకబడి ఉన్నారో వాటికి సంబంధించిన అనుమానాలను మీ ఉపాధ్యాయులను, పెద్దవారిని, తోటి స్నేహితులను అడిగి నివృత్తి చేసుకుంటే మంచిది. అలాగే ఇప్పటికే చదవడం పూర్తి చేసిన వారుంటే, ఈఇరవై రోజులు చక్కగా ప్రణాళిక రచించుకొని బాగా క్లిష్టతరమైన అంశాలకు తగు ప్రాధాన్యత ఇచ్చి తగిన విధంగా చదివితే మంచి మార్కులు తెచ్చుకోవచ్చు. ఉపాధ్యాయులు కూడా ఎంతో అనుభవం ఉండి,ఎంతో మంది విద్యార్థులను చూసి ఉంటారు. కావున విద్యార్థులను అతిగా బెదిరించవద్దు. సాధ్యమైనంతవరకు వారిని స్వేచ్ఛగా చదివేటట్లు ప్రోత్సహించాలి. చిన్న చిన్న పొగడ్తలు ఇవ్వడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం రెట్టింపవుతుంది. మిగతా వారితో పోల్చి చూడవద్దు. ఒక్కొక్కరిలో ఒక్కో బలం ఉంటుంది. ఎవరి ప్రత్యేకత వారిదే. గ్రామీణ ప్రాంతం వారికి, పట్టణప్రాంతం విద్యార్థులకు కొంచెం తేడా ఉంటుంది. కాబట్టి ప్రతీ విషయంలో పక్కవారిని పోల్చి చెప్పడం వల్ల వారిలో కొంత నైరాశ్యం ఏర్పడే ప్రమాదం ఉంది. విద్యార్థుల వైయక్తిక తేడాను అనుసరించి అవసరమున్న వారికి ప్రత్యేక సమయం కేటాయించడము మంచిదే. కొంత మంది తల్లిదండ్రులు వారి పిల్లలకు పరీక్షలనగానే ఎక్కడ లేని హైరానా పడుతుంటారు. సరిగా తిననివ్వరు, మాట్లాడనివ్వరు, పడుకోనివ్వరు, ఏ పని చేయనివ్వరు. ప్రతీసారి పక్క పిల్లలతో పోల్చి అనుమానించి, అవమానిస్తుంటారు. కనీసం అలా చేస్తే నైనా చదువతారని గుడ్డి నమ్మకం. ఈ విధంగా చేయడం లాభం కంటే నష్టం ఎక్కువ. ప్రతీక్షణంవెంటబడి, అదేపనిగా సాధించి, చీటికిమాటికి తిట్టి ఏదో ఆశిస్తే ఇంకేదో జరిగే ప్రమాదం పొంచి ఉంది. పిండికొద్ది రొట్టె అనేసామెత ఉండనే ఉంది. మొదటి నుండి పట్టించుకోకుండా ఇప్పుడు ఇలా పరీక్షల ముందు హడావిడి చేసి, పక్కవారితో పోల్చి, నిష్టూరాలు ఆడితే అనర్థాలు జరిగే అవకాశం ఉంది. కొంత మంది పిల్లలు బాగా వెనుకబడి ఉంటారు. కావున అటువంటి వారికి తక్కువ అంశాలు ఇచ్చి వారు నేర్చుకుని చెప్పిన ప్రతీసారి వారిని అభినందిస్తూ, ప్రోత్సహిస్తే వారిలో ఇంకా చదవాలనే కాంక్ష పెరుగుతుంది. మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి ఉన్న ఈ తక్కువ సమయాన్ని చక్కగా సద్వినియోగం చేసుకొని ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించడం ఏమంత కష్టం కాదు. పిల్లవాడి స్థాయిని అర్థం చేసుకుని వారికి సరైన మార్గదర్శనం ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. తెలిసిన విషయాలనే స్పష్టంగా, చక్కగా రాసే విధానం అవలంభించడం ద్వారా చక్కటి మార్కులు పొందవచ్చు. ఇలాంటి సూచనలు పాటించి విద్యార్థులను ప్రోత్సహిస్తే చక్కటి ఫలితాలు సాధించవచ్చు.

# యువతపై పెరుగుతున్న సోషల్ మీడియా ప్రభావం

డాక్టర్ మోటె చిరంజీవి

ఉదయం లేచింది మొదలు, రాత్రి పడుకునే వరకు సోషల్ మీడియాలోనే గడిపేస్తున్నారు. పల్లెల నుంచి పట్టణాల వరకు, చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ప్రతీ ఒక్కరూ సోషల్ మీడియాకు అడిక్ట్ అవుతున్న రోజులివి. స్మార్ట్‌ఫోన్ వినియోగం విపరీతంగా పెరిగిపోవడం, ఇంటర్‌నెట్ ఛార్జీలు అందుబాటులోకి రావడంతో ప్రతీఒక్కరూ సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారు. స్మార్ట్ ఫోన్‌చేతిలో ఉంది కదా అని ఏది పడితే అది పోస్ట్ చేయకూడదని టెక్ నిపుణులు చెబుతున్నారు. సోషల్ మీడియా కొన్ని సంవత్సరాలుగా విస్తరించింది. యువతరానికి వార్తల వనరుగా ప్రజలను అనుసంధానించే డిజిటల్ ఫోరమ్ నుండి పరిణామం చెందింది. పిల్లలు మొదులుకొని పెద్దల వరకు ప్రతి ఒక్కరు వారి సెల్‌ఫోన్ల ద్వారానే ప్రపంచంలో జరిగే ఎటువంటి విషయాలను అయినా తెలుసుకుంటున్నారు. అందులో మంచివి ఉన్నాయి. చెడ్డవి ఉన్నాయి. ఆండ్రాయిడ్ ఫోన్లలో వివిధ రకాల యాప్‌ల ద్వారా సోషల్ మీడియాలో ఏం జరుగుతుంది అనే విషయాన్ని తెలుసుకోవచ్చు. సోషల్ మీడియా ఒక కీలకమైన శక్తిగా నిలుస్తుంది. ఇది మనం ఎలా కమ్యూనికేట్ చేస్తామో, దీంతో ఎలా పని చేస్తామో కనెక్ట్ అవుతామో మనకు తెలియదు. మనకు తెలియకుండానే దానికి కనెక్ట్ అవుతాం. విద్యార్థులు, యువత, పెద్దలు, ఉద్యోగులు, ఎక్కువగా ఉపయోగించే వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, స్కైప్ వంటి వాటిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. అయితే ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా వాడకం వల్ల సైబర్ స్టాకింగ్, సైబర్ బెదిరింపు, ట్రోలింగ్ వంటి వాటికి గురికావచ్చు. ఇది ఒత్తిడి, ఆందోళన నిరాశకు దారితీస్తుంది. సోషల్ మీడియాలో కొత్త వార్తలు, కంటెంట్, ఆన్‌లైన్ గేమ్‌లు, ఉత్సాహం వినోదంతో పిల్లలని వ్యసనపరుస్తున్నది. నిరంతరం ఎక్కువగా ఉపయోగించడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అవసరం ఉన్నా లేకున్నా ప్రస్తుతం సమాజంలోని వ్యక్తులు తరచుగా సోషల్‌మీడియా సైట్‌లను నిరంతరం తనిఖీచేసి, వివిధ రకాల వీడియోలను కంటెంట్లను చూడడం, చదవడం జరుగుతుంది. మీరు ఆన్‌లైన్‌లో లేకపోతే ఏదైనా మిస్ అవుతారనే ఆలోచన మీ మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. సోషల్ మీడియా అనేది ప్రజలు వ్యక్తిగత చిత్రాలుసమాచారాన్ని పంచుకునే వేదికగా మారింది. ప్రజల ఆమోదం ప్రశంసలను కోరుకుంటుంది. ఇది స్వీయఇమేజ్ సమస్యలకు దారితీస్తుంది. ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ లింక్డ్ఇన్ వంటి ప్లాట్‌ఫామ్‌లు మన దైనందిన జీవితాల్లో సజావుగా కలిసిపోయాయి. సోషల్‌మీడియా బ్రాండ్ అవగాహనను పెంచుతుంది. సోషల్ మీడియా కంపెనీ పని తీరును విశ్లేషించి, ఉత్పాదకతను ఎలా మెరుగుపరచాలో తెలుసుకోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా 4.2బిలియన్ల క్రియాశీల వినియోగదారులతో, ఇది ఇప్పుడు మన దైనందిన జీవితంలో ఒక భాగమైంది. నిద్రసమస్యలు, ఒత్తిడి, ఆందోళన, మానసిక కల్లోలం వంటి సమస్యలు వచ్చే ప్రమాదంఉంది. నిరాశ, ఒంటరితనం, స్వీయహాని, ఆత్మహత్య ఆలోచనలు వచ్చే ప్రమాదంఉంది. సైబర్ బెదిరింపులకు గురయ్యేప్రమాదం ఉంది. గోప్యతా సమస్యలు వచ్చేప్రమాదం ఉంది. రాజకీయాలను గణనీయంగా ప్రభావితం చేసింది. ఈరోజుల్లో, చాలామంది ప్రజలు వాటిద్వారానే వార్తలను పొందుతున్నారు. కొన్నిసార్లు సాంప్రదాయ మాధ్యమాల కంటే ముందే రాజకీయ ఇతరవార్తలను యాక్సెస్ చేయడానికి ఈమాధ్యమం సులభమైన మార్గం. ఇంతకీ సోషల్ మీడియాలో ఎట్టి పరిస్థితుల్లో షేర్ చేయకూడని అంశాలు డీప్‌ఫేక్ వీడియోలు వంటి భయానక పరిస్థితులు ఉన్న ప్రస్తుత రోజుల్లో పర్సనల్ ఫొటోలను ఎట్టి పరిస్థితుల్లో షేర్ చేయకూడదు. డీపీలుగా కూడామీ వ్యక్తిగత ఫొటోలు పెట్టుకోకపోవడమే మంచిది. ఈఫొటోలను సేకరించి కొందరు ఫేక్‌వీడియోలు తయారు చేసి, బ్లాక్‌మెయిల్ చేసే ప్రమాదం ఉందని గుర్తించాలి. ఇకకొందరు ఎక్కడికివెళ్తున్నారో ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో పోస్ట్‌చేస్తున్నారు. దీనివల్ల మీరు ఇంట్లోలేరన్న విషయాన్ని దొంగలకు మీరేచెప్పినట్లు అవుతుంది. ఇలాంటి వ్యక్తిగత విషయాలను ఎప్పటికీ షేర్ చేసుకోకూడదు.

# ప్రజావాక్కు



## మండలి సభ్యుల వల్ల ఏమి ప్రయోజనం?

ప్రభుత్వ పాఠశాలలోపనిచేస్తున్నఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఈ శాసన మండలి సభ్యుల వల్ల ఏమీ పెద్దగా ప్రయోజనం ఉండదు. ముఖ్యమంత్రి గారు ఏం తలుచుకుంటే అదే అవుతుంది. శాసనమండలి సభ్యులు ఎలాంటి మంచి ఆలోచనా ముఖ్యమంత్రి గారికి అందించలేరు. ఒకవేళమంచి ఆలోచనచెప్పినా అవి చెవిటి వాని ముందు శంఖంఅవుతుంది. ముఖ్యమంత్రులు వినడంలేదు. మేమే సాధించాంమావల్లే ఇవన్నీ ప్రభుత్వ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రయోజనాలు కలిగాయి అనిసంకలు గుద్దుకునే ఉపాధ్యాయసంఘాలుగాని శాసనమండలి సభ్యులు గానీవాళ్లవల్ల సామాజిక న్యాయంజరగలేదు. ఉద్యోగంలో జాయిన్ అయిన తేదీనుండి అన్ని ఆర్థిక ప్రయోజనాలతో అమలు కావలసిన ఆనోషనల్ ఇంక్రి మెంట్లు ఇంప్లిమెంటేషన్ తేదీఅప్రెంటిస్ పూర్తయిన తేదీగా పరిగణలోకి తీసుకున్నారు. ఇది వారికి ఏ రకంగా సమంజసం .

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## అనుమతి లేని ట్యుటోరియల్స్‌పై చర్యలు

తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని మండలకేంద్రాలలో విద్యాశాఖ ద్వారా అనుమతి లేకుండా నడుస్తున్న ట్యుటోరియల్స్ పైచర్యతీసుకోవాలి. తగినంత విద్యార్హతటీచర్ ట్రైనింగ్ లేని కొందరు దర్జాగా ట్యుటోరియల్స్ నడుపుతున్నారు. అట్టివారినిగుర్తించి విద్యాచట్టంప్రకారంశిక్షించాలి. ట్యుటోరియల్స్‌ను రద్దుచేయాలి. చిన్నపిల్లలను విద్యాపరంగా అడ్మిషన్‌లేకుండా మోసంచేస్తున్నారు. తల్లిదండ్రుల నుండి వేల సంఖ్యలో ఫీజులు వసూలు చేస్తున్నారు. మండల విద్యాశాఖఅధికారి పర్యవేక్షణలో ఇట్టివాటిని రద్దు చేయాలి. ఇరుకు ఇరుకుగదులలో తగిన వసతులు లేని ట్యుటోరియల్స్ కేవలం ధనార్జన లాభదృష్టిలో మాత్రమే నెలకొల్పడం జరుగుతుంది. వాటిని రద్దు చేయాలి.

- రాపాక రవీందర్, జనగామ

## పాల కల్తీని అరికట్టాలి

దేశవ్యాప్తంగా లభించే పాలలో68శాతం కల్తీవేనని ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థసర్వే తేల్చి చెప్పింది. కల్తీ పాల వల్ల క్యాన్సర్లు, జీర్ణాశయ సమస్యలు, పిల్లల్లో వినికిడి, దృష్టి లోపాలు తలెత్తవచ్చు. అధికారులు పాల కల్తీని అరికట్టాలి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## పెన్షన్ చెల్లింపుల్లో హెచ్చుతగ్గులు

కోల్ ఇండియా, సింగరేణి బొగ్గు గని అధికారులకు కార్మికులకు కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ద్వారా దాదాపు ఐదులక్షల మందికి పింఛన్ చెల్లిస్తున్నారు. అధికారులు, కార్మికుల వద్ద బేసిక్ నుంచి ఏడు శాతం వసూలు చేసి యాజమాన్యాలు ఏడుశాతం కలిపి పెన్షన్‌ఫండ్‌కు జమచేస్తున్నారు. పదవి విరమణ తర్వాత వారి బేసిక్, మారేడు కరువు భత్యంపై ఇరవై శాతం పెన్షన్ చెల్లిస్తున్నారు. నవంబర్ 2024సం॥వరకు రూ.3389.53 కోట్లు పెన్షన్ ఫండ్‌కు వచ్చాయి. కానీపెన్షన్ చెల్లింపులు 3705.76 కోట్లు చెల్లింపులు జరిగాయి. పెన్షన్ ఫండ్‌కు వచ్చిన మొత్తం కంటే 316.23కోట్లు తక్కువ జమకావడంతో చెల్లింపుల మధ్య ఆంతర్యం పెరుగుతుంది. 2021సంవత్సరంనుంచి కోల్ ఇండియా, సింగరేణి సంస్థలు టన్ను బొగ్గు ఉత్పత్తికి రూ.10 పెన్షన్ ఫండ్‌కు జమ చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో జరిగిన కమిటీ సమావేశంలో ప్రతిటన్ను బొగ్గుఉత్పత్తిపై 20లేదా25 రూపాయలు కోల్ ఇండియా కాంట్రిబ్యూషన్ చెల్లించేందుకు కుదిరిన అంగీకారం అమలు పరచాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

## టిక్కెట్ ధరలను తగ్గించాలి

ఏపిఎస్ఆర్‌టీసి, ఏ.సి బస్‌చార్జీలు బేసిక్ టికెట్‌కు అదనంగా టోల్ ఫీజు, లేవీ ఫీజు, రిజర్వేషన్ ఫీజు కలిపి ఒక టికెట్‌కు సీనియర్ సిటిజన్ అయిన మరీ ఎక్కువగాఉంది. ఆధార్ నెంబర్ ఇచ్చినా టికెట్‌లో తగ్గింపులేదు. లేవీ ఫేసు డీసెల్ పెంపు కారణంగా ఉంటే బేసిక్ టికెట్ ధర కొంత పెంపు సాధారణం. దీని కారణంగా రైలు ప్రయాణమే ఇబ్బంది అయిన తప్పదు. లేవీ ఫీజునీ మినహాయింపు చేయడం సబబు.

-బొల్లోజు మెఘానాథం, విశాఖపట్నం

## తీగల కింద చెట్లు నాటొద్దు

పచ్చదనం కోసంరోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటడం చేస్తుంటారు. రోడ్ల వెంబడి విద్యుత్తు లైను నడపబడి ఉన్నా అవేవీ పట్టించుకోకుండా మొక్కలు నాటేస్తున్నారు. అవిపెరిగి పెద్దయ్యాక విద్యుత్ తీగలకు అడ్డు వస్తుండడంతో వాటి కొమ్మలు కొట్టి వేసి మోడుగా మిగిలిస్తున్నారు. మొక్కలను నాటి వాటికి నీరు పోసి, జంతువుల నుండి కాపాడేందుకు ఫెన్సింగ్ వేసి వాటినిచెట్లుగా మార్చడంచాలా వ్యయప్రయాసతో కూడిన పని. ఇంత చేశాక విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మొక్కలను ఎదగనీయకుండా కొమ్మలు నరకడం చూస్తున్నాం.

-సి. చంద్రశేఖర్, నెల్లూరు జిల్లా

# ప్రభుత్వ నియంత్రణలో ఎన్నికల కమిషన్!

ఎం.కె.కుమార్

భారత ప్రభుత్వం ఇటీవల శ్రీ జ్ఞానేశ్‌కుమార్‌ను ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమించింది. ఈ నియామకం 'ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) చట్టం, 2023' ప్రకారం జరిగింది. జ్ఞానేశ్‌కుమార్ కేరళ కేడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ఇంతకుముందు, ఆయన కేంద్ర హోంశాఖలో కీలకపాత్ర పోషించారు. జమ్మూ కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370 రద్దు బిల్లులో ఆయన ముఖ్యపాత్ర పోషించారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల కమిషన్ (ఈసిఐ) కీలక భూమికను పోషిస్తుంది. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడమే దీని ప్రధాన బాధ్యత. అయితే 2023లో అమలులోకి వచ్చిన ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) చట్టం ఎన్నికల సంఘం స్వాతంత్ర్యాన్ని హాని చేస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ చట్టం ఈసిఐని పూర్తి స్వతంత్ర సంస్థగా కాకుండా, రాజకీయ కార్యనిర్వాహకుడి ఆధీనంలోకి తెచ్చేలా మారుస్తుంది. దీన్ని రాజకీయ, న్యాయ నిపుణులు విమర్శిస్తున్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం, ఎన్నికల కమిషన్ పార్లమెంటరీ, శాసనసభ ఎన్నికల నిర్వహణ బాధ్యతను తీసుకుంటుంది. 1949లో రాజ్యాంగ సభలో ఈ అంశం చర్చించబడింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్వతంత్ర ఎన్నికల కమిషన్ ఏర్పాటును ప్రజాస్వామ్యానికి అత్యవసరమైన అంశంగా పేర్కొన్నారు. అంబేద్కర్ తన ప్రసంగంలో, 'ఎన్నికల కమిషన్ కార్యనిర్వాహక నియంత్రణకు వెలుపల ఉండాల్సిన ప్రాథమిక అవసరం ఉన్నది' అని స్పష్టం చేశారు. అంటే, ప్రభుత్వ ప్రమేయం లేకుండా పనిచేసే స్వతంత్ర సంస్థగానే ఎన్నికల కమిషన్ ఉండాలి. అయితే 2023 చట్టం ఆ ఉద్దేశాన్ని దెబ్బ తీసేలా ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కొత్త చట్టం ద్వారా ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక విధానం పూర్తిగా మారింది. గతంలో సుప్రీంకోర్టు తీర్పు మేరకు, ప్రధానమంత్రి, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, భారత ప్రధాన న్యాయమూర్తిలతో కూడిన కమిటీ ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించేది. అయితే, 2023 చట్టం ద్వారా ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేంద్ర మంత్రివర్గానికి చెందిన ఒక సభ్యుడిని చేర్చారు. ఇది ఎన్నికల కమిషనర్ నియామకంపై ప్రభుత్వం మితిమీరిన అధికారం కలిగివుండేలా చేస్తుంది అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రధానంగా, ఇది ఎన్నికల కమిషన్‌ను నిష్పాక్షికంగా కాకుండా, అధికారంలో ఉన్నపార్టీకి అనుకూలంగా మార్చే ప్రమాదం ఉన్నది. ఈ వ్యవహారంపై సుప్రీం కోర్టు కూడా కీలక వ్యాఖ్యలు చేసింది. మార్చి 2023లో, అనూప్ బరన్వాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ఇండియా కేసులో ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం తీర్పు చెప్పింది. ఎన్నికల కమిషనర్ల నియామక విధానంపై పారదర్శకత అవసరమని తీర్పు చెప్పింది. అయితే, ప్రభుత్వం ఈ తీర్పును అమలు చేయలేదు. తనకు అనుకూలంగా ఉండేలా కొత్త నియామక వ్యవస్థను రూపొందించింది. మాజీ ఉప ప్రధాని ఎల్.కె. అద్వానీ 2012లో అప్పటి ప్రధాన మంత్రి



డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు లేఖరాశారు. ఎన్నికల కమిషనర్ల ఎంపిక ప్రక్రియ ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించకపోవడం వల్ల దీనిని పారదర్శకంగా మార్చాల్సిన అవసరంఉందని సూచించారు. కానీ, 2023చట్టం ఈ సూచనలను పాటించకుండా, ప్రజాస్వామ్య మూలాలను మరింత బలహీనపరిచేలా మారింది. ఈ పరిణామాలు ప్రజాస్వామ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ఈసిఐ నిష్పాక్షికత దెబ్బతినే ప్రమాదం వుంది. ఎన్నికల కమిషనర్ల నియామకంపై కేంద్ర ప్రభుత్వ అధికారం పెరిగితే, కమిషన్ స్వతంత్రంగా వ్యవహరించలేని పరిస్థితి వస్తుంది. ఎన్నికల స్వేచ్ఛపై భయాలు పెరుగుతాయి. రాజకీయ పక్షపాతం లేకుండా ఎన్నికలు నిర్వహించాల్సిన కమిషన్ ప్రభుత్వ నియంత్రణలోకి వెళుతుంది. భవిష్యత్ ఎన్నికల నిష్పాక్షి కతపై అనేక సందేహాలు కలుగుతాయి. దీనివల్ల ఎన్నికలపై ప్రజల విశ్వాసం తగ్గే అవకాశం వుంది. ఓటింగ్ ప్రక్రియ, ఎన్నికల ఫలితాలపై ప్రజలు ఒక వేళ అనుమానం కలిగితే, అది ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్రమైన ప్రమాదంగా మారుతుంది. ఇటీవల, లక్షలాది మంది ఆందోళన చెందుతున్న పౌరులు, న్యాయవాదులు, రాజకీయ నిపుణులు ఈ అంశంపై గౌరవ రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1)ప్రకారం, రాష్ట్రపతి సుప్రీంకోర్టును సంప్రదించి, ఈ కొత్తచట్టం రాజ్యాంగబద్ధమా లేదా అనే దానిపై మార్గదర్శకత కోరవచ్చు. "ప్రజాస్వామ్య మూలాలను కాపాడడం మీ బాధ్యత" అనే అభిప్రాయంతో, ఈసిఐ నియామక వ్యవస్థపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు. భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యాన్ని, స్వతంత్ర ఎన్నికలను భద్రపరిచేలారూపొందించబడింది. కానీ, 2023లో అమలులోకి వచ్చిన ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకచట్టం, ఈసిఐ స్వతంత్రతను ప్రమాదంలో పడేసేలాఉంది. అందుకే, ఈ చట్టాన్నితిరగదిద్దే విధంగా పార్లమెంటులో చర్చజరపాలి. రాష్ట్రపతిసుప్రీంకోర్టు ద్వారా సిఫారసులు కోరాలి. ప్రజాస్వామ్యం బలహీనపడకుండా, ఈసిఐ పూర్తిగా రాజకీయ స్వతంత్రంగా ఉండేలా మార్పులు అవసరం. రాజ్యాంగ నిర్మాతలు కలలు కన్న స్వతంత్ర ఎన్నికల వ్యవస్థను కాపాడటానికి ప్రజలు, న్యాయ నిపుణులు, రాజకీయ నాయకులు కలసి కృషి చేయాలి. లేదంటే, ఒక రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యం నెమ్మదిగా ఏకపక్ష పాలన వైపు దారితీయబడే ప్రమాదం ఉంది. భారత ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా నిలవడానికి, ఎన్నికల కమిషన్ పూర్తిగా స్వతంత్రంగా ఉండటం అత్యంత కీలకం. 2023 ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం, ప్రభుత్వం అధిక నియంత్రణ కలిగి ఉండేలా మార్పులు చేయడంవల్లఎన్నికల స్వేచ్ఛ, నిష్పాక్షికతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉంది. ఈ విధానాన్ని పునరాలోచించకపోతే, ప్రజల నమ్మకం తగ్గిపోవడమే కాకుండా, ఎన్నికల వ్యవస్థపై అనిశ్చితి నెలకొంటుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజకీయపార్టీలు, న్యాయ నిపుణులు, పౌర సమాజ సంస్థలు కలిసికట్టుగా చర్యలు తీసుకోవాలి. ఎన్నికల కమిషన్ నియామక ప్రక్రియ మరింతపారదర్శకంగా ఉండేలా మార్పులు చేయాలి. అదేవిధంగా, రాష్ట్రపతి ఆర్టికల్ 143(1) ప్రకారం సుప్రీంకోర్టు అభిప్రాయం కోరితే, ఈ చట్ట రాజ్యాంగ బద్ధతపై స్పష్టత వస్తుంది. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల ద్వారా ప్రజాస్వామ్య విలువలు రక్షించబడతాయి. రాజ్యాంగ నిర్మాతలు కలలుకన్న స్వతంత్ర ఎన్నికల వ్యవస్థను కాపాడడం నేటి సమాజ బాధ్యత. లేకుంటే, ప్రజాస్వామ్య వ్యవస్థ నెమ్మదిగా ఏకపక్ష పాలన వైపు మళ్లే ప్రమాదం ఉంది. అందువల్ల, ఎన్నికల కమిషన్ పూర్తిగా స్వతంత్రంగా ఉండేలా కఠినమైన రాజ్యాంగ భద్రత అవసరం.

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# హోదా, గౌరవం ఉంటేనే శాసనసభకు జగన్ వస్తాననటం

## జగన్ పలాయనతత్వానికి నిదర్శనం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** హోదా, గౌరవం ఉంటేనే శాసనసభకు జగన్ వస్తాననటం పలాయనతత్వానికి నిదర్శనమని మాజీమంత్రి,నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభాని



యమాలకు విరుద్ధంగా అరుపులు, కేకలతో ప్రతిపక్షహోదా సాధించుకోవాలను కోవడం జగన్ కుటిల మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు. గతంలో టిడిపి సభ్యులను సభనుంచి గెంటివేసి వైసిపి నాయకులు మాటలు, సైగలతో చంద్రబాబును మానసికంగా వేదించినా వెనకడుగు వేయక ఆయన ప్రజల పక్షాన మాట్లాడారని గుర్తుచేశారు. పట్టుమని 10నిమిషాలు స్థిమితంగా గవర్నర్ ప్రసంగం వినని వ్యక్తి ప్రతిపక్ష హోదా ఇస్తే అసెంబ్లీకి వస్తాననడం ఆయనలో దాగున్న భయాన్ని సూచిస్తుందని అన్నారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ప్రజల పక్షాన గొంతెత్తడానికి హోదాలు, గౌరవాలు అడగటం సిగ్గుచేటని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. గతంలో టిడిపి 23స్థానాలకే పరిమితమైనా 1984 లోక్‌సభ ఎన్నికల తరువాత తెలుగుదేశం పార్టీ అప్పట్లో కాంగ్రెస్ తరువాత దేశంలో రెండవ పెద్ద పార్టీగా నిలిచినప్పటికి ప్రధాన ప్రతిపక్షహోదా దక్కలేదని, అయినప్పటికి టిడిపి ప్రజల పక్షాన పోరాడిందని ప్రత్తిపాటి తెలిపారు. గౌరవం ప్రజలు ఇస్తే రావాలికాని, సభానియమాలకు విరుద్ధంగా అరుపులు, కేకలతో సాదిద్దామనుకోవడం వారి కుటిల మనస్తత్వానికి నిదర్శనమని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించిన పల్నాడుజిల్లా కలెక్టరు

**నరసరావుపేట , ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** పట్టణంలోని ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి విధులు నిర్వహించే అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని వారు ఆదేశాలు ఇచ్చారు. స్థానికంగా ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్‌సామాగ్రి పంపిణి చేసే కేంద్రం ఏర్పాటు చేసిన



ఎస్ఎస్అండ్ ఎన్ కళాశాలలో అధికారులతో కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడారు. బుధవారం ఎన్నికల సామాగ్రి పంపిణి చేయటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వారి వెంట అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జిల్లా డిఆర్‌వో మురళి, రెవిన్యూఅధికారులు ఉన్నారు.

# పోలింగ్ కేంద్రం పరిశీలన

**యడ్లపాడు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** యడ్లపాడు బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించ నున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం సందర్శించిన జిల్లా ఎన్నికల నిర్వహణ అధికారిణి



వాకాటి అరుణ పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు చేయవల్సిన వసతులు, తీసుకోవలసిన జాగ్రత్తలపై రెవిన్యూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. తహశీల్దార్ వివరిస్తూ ఎన్నికల సందర్భంగా మండల ఎన్నికల నిర్వహణ యడ్లపాడు పరిధిలో 144వ సెక్షన్ 26,27వ తేదీలలో అమలులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ విజయశ్రీ, ఎంపీడీవో హేమలతాదేవి, ఇవోపిఆర్‌డి జాకీర్ హుసేన్, విఆర్వోలు కేప చారి, రవుల్ల పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందచేసిన పూర్వవిద్యార్థులు

**చిలకలూరిపేట, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** మండలంలోని పసుమర్రు మద్దికామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వతరగతి విద్యార్థుల వీడ్కోలు సభ మంగళవారం పాఠశాల ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు గద్దె హరి బాబు మాట్లాడుతూ 10వతరగతి పరీక్షలలో విద్యార్థులు చక్కగా పరీక్షలు రాసి మంచి



ఫలితాలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి షేక్ సుభాని సహకారంతో 10వతరగతి విద్యార్థులకు ప్యాడ్‌లు,పెన్నులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వై హనుమంతురావు, శిఖాకొల్లి అప్పారావు, వల్లూరి సాంబశివరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్య కమిషనర్‌ను కలసిన మునిసిపల్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు

**గుంటూరు విద్య,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజును ప్రొగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు సోమరౌతు



శ్రీనివాసరావు తదితరులు ఆయన చాంబర్లో కలసి పలు అంశాలపై వినతిపత్రం అందజేశారు. పురపాలక పాఠశాలలు లేని పట్టణాల్లో నూతనంగా మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాటు చేయాలని,పురపాలక టీచర్ల సమస్యలు పరిష్కరించాలని ,పురపాలక పరిధిలోని ఒకే ప్రాంగణంలో ఉన్న హైస్కూల్ ఎలిమెంటరీ పాఠశాలను నూతనంగా ఏర్పడిన హేబిటేషన్ లోనికి బదిలీ చేయాల్సిందిగా కోరారు.రాష్ట్రంలోని పురపాలక పరిధిలో ఉన్న 164మున్సిపల్ అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌ను ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా ఉన్నత పాఠశాలలకు 3కిమీ రేడియస్‌అనే నిబంధనలతో సంబంధం లేకుండా ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీకరణ చేయాల్సిందిగా అభ్యర్థించారు. పురపాలక పాఠశాలల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యా యులకు జీతాలు చేసే అధికారం కాంప్లెక్స్ హెచ్‌ఎంలకు ఇవ్వవలసిందిగా కోరడమైంది. మున్సిపల్ ఎడ్యుకేషనల్ యూనిఫైడ్ సర్వీసు రూల్స్ విడుదల చేసి,పురపాలక ప్రధానో పాధ్యాయులకు ఎంఈవో మరియు డివైఈఓ పదోన్నతులను ఇప్పించాల్సిందిగా కోరారు.కొత్తగా ఏర్పడిన పట్టణ మురికివాడల్లో పురపాలక ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయాలని కోరడమైంది.ప్రాసెస్‌చేసిన గ్రేడ్ 2లాంగ్వేజ్ పండితుల పోస్టులు అప్‌గ్రేడేషన్ ఫైల్‌పూర్తి చేయించి,భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వాలని కోరారు.మున్సిపల్ ఎడ్యుకేషనల్ యూనిఫైడ్ సర్వీసు రూల్స్ విడుదల చేసి,మున్సిపల్ ఉపాధ్యాయులకు జనరల్ ట్రాన్స్‌ఫర్స్ నిర్వహించాలని కోరారు.

# యువతకోసమే మెగా డీఎస్సీ

### -మొదటి సంతకమే యువత కోసం : ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డేగల ప్రభాకర్

**గుంటూరు క్రైమ్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** ఇచ్చినమాట ప్రకారం సచివాలయంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం చంద్రబాబునాయుడు టీచర్‌పోస్టుల భర్తీఫైల్ పై తొలి సంతకం చేశారని ఏపిఐడిసి ఛైర్మన్ డేగల ప్రభాకర్ అన్నారు.గుంటూరు అర్బన్ టిడిపి కార్యాలయంలో ప్రభాకర్ విలేకరులతో మాటా్లడారు.ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకోసం ప్రభుత్వం మెగా డీఎస్సీ -2025 నోటిఫికేషన్ మార్చి నెల్లో విడుదల చేయనుందన్నారు. మొత్తం 16.347ఉపాధ్యాయ పోస్టులను ఈ నియామక ప్రక్రియద్వారా భర్తీ



చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఈ పోస్టుల ద్వారా ఎంపికైన అభ్యర్థులను వచ్చే ఏడాది విద్యాసంవత్సరానికి పోస్టింగులు కూడా ఇవ్వనుందన్నారు.దీనికి సంబందించిన ప్రణాళికను కూడా సిద్ధం చేస్తుందని పేర్కొన్నారు.2014-19 మధ్య 2డీఎస్సీలు జరిపి 18వేల ఉపాధ్యా పోస్టులను భర్తీ చేసింది టిడిపి ప్రభుత్వం అని గుర్తుచేశారు. చంద్రబాబు 14ఏళ్ళ ముఖ్యమంత్రి హోదాలో దాదాపు 11డీఎస్సీలు జరిపి లక్షా 50వేల పోస్టులు భర్తీచేసి చరిత్ర సృష్టించారన్నారు.ఇప్పుడు విదులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల్లో అధిక భాగం ఆయన హాయాంలోనే ఉద్యోగాలు పొందినవారేనన్నారు.

# మార్కెటింగ్ రంగంలో కీలకంగా కృత్రిమ మేధస్సు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** మారుతున్న ప్రపంచీకరణకు అనువుగా మార్కెటింగ్ రంగంలో కృత్రిమ మేధస్సు కీలకంగా మారే అవకాశాలు ఉన్నాయని విట్



విశ్వవిద్యాలయ అధ్యాపకులు సుహేల్ అహ్మద్‌భట్ అన్నారు.విశ్వవిద్యాలయంలోని వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో మార్కెటింగ్ రంగంలో కృత్రిమ మేదస్సు పాత్రఅనే అంశంపై అతిథి ఉపన్యాస కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధస్సును ఉపయోగించుకొని మార్కెటింగ్ రంగంలో ఎన్నో రకాలైన అద్భుతాలు చేయవచ్చన్నారు.విలువలతో కూడిన వస్తువులను సేవలను వినియోగదారులకు అందించుటకు తద్వారా వ్యాపార సంస్థలు లాభాలు అర్జించే అవకాశాలు మెండుగా ఉంటాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థులకు డిజిటల్ మార్కెటింగ్ మేనేజర్ లాగా ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని వివరించారు.ఈ ఏడాది చివరికి దాదాపు 20మిలియన్ల కొత్త ఉద్యోగ అవకాశాలు కృత్రిమ మేధస్సు వినియోగం ద్వారా సాధ్యపడుతుందని పేర్కొన్నారు.ఈ అవకాశాలను విద్యార్థులు సొంతం చేసుకోవాలంటే తప్పనిసరిగా కృత్రిమ మేధస్సు ను వినియోగించుకొని సాఫ్ట్ స్కిల్స్‌ను పెంచు కోవాలన్నారు.డిజిటల్ స్కిల్స్, టెక్నికల్ నైపుణ్యాలు, కోర్ మార్కెటింగ్ నైపుణ్యాలు నేర్చుకోవాల్సిన అవశ్యకతను విపులంగా వివరించారు.మార్కెటింగ్ రంగంలో నైతిక విలువలు,గోప్యత పరిమితులు ఎంతో ప్రాముఖ్యమైనవన్నారు.కార్యక్రమానికి విభాగాధిపతి ఆచార్య ఆర్.శివరామ్ ప్రసాద్ అధ్యక్షత వహించారు.విభాగం అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై నిర్లక్ష్యం వద్దు : మునిసిపల్ కమిషనరు పి శ్రీహరిబాబు

**చిలకలూరిపేటటౌన్, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** పట్టణంలో త్రాగునీరు, పారిశుధ్య విభాగాలలో పనిచేసే సిబ్బంది విధులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు సిబ్బందిని హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని మార్కెట్, నరసరావుపేట సెంటర్ తదితర ప్రాంతాలలో పారిశుధ్య



పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీలు, రహదారులు ఎప్పుడూ శుభ్రంగా ఉండాలని సూచించారు. పలు ప్రాంతాలలో కుళాయిల ద్వారా నీటి సరఫరా వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా పైప్‌లైన్ల మరమ్మత్తులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు.

# ఎస్సీ వర్గీకరణ త్వరితగతిన జరగాలి

**గుంటూరు విద్య,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ త్వరితగతిన జరగాలని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ ప్రభుత్వాన్ని కోరారు.గుంటూరు సిటీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎస్సీ ఉపవర్గీకరణ ఏకసభ్య కమిషన్ విచారణ గడువు పొడిగించడం,విచారణ కొత్త జాప్యం జరగటం ఎస్సీ కులాల్లోని కొన్ని ఉపకులా ప్రజలు ఆందోళన గురవుతున్నారని ఏసుబాబు మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు.పక్కా తెలంగాణా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పూర్తి చేయడమే కాకుండా,శాసనసభ కూడా ఆమోదించిందని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఉపకులాల వర్గీకరణ పనులు వేగవంతం కావాలని ఆయన కోరారు.ముఖ్యంగా మోగా డీఎస్సీ ద్వారా వందలాది ఉపాధ్యాయ పోస్టులు త్వరలో భర్తి చేయదానికి నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో ఉప వర్గీకరణ చాలా అవసరమన్నారు.ఉప వర్గీకరణ తర్వాతే నోటిఫికేషన్లు జారీ చేస్తామని ప్రభుత్వం ఇంతకుముందేచెప్పిందని దీనికి కట్టుబడి త్వరితగతిన ఉప వర్గీకరణ జరిపి ఉద్యోగాల భర్తికి శ్రీకారం చుట్టాలని ఏసుబాబు మాదిగ కోరారు.ఈ సమావేశంలో మండల,నియోజకవర్గ,జిల్లాస్థాయి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, సమయపాలన విజయానికి మెట్లు

### -అంజుమన్ ఇస్లామియా పాఠశాల ఫేర్ వెల్ వేడుకలో ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు తూర్పు,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** సమయపాలన, క్రమశిక్షణ విద్యార్థుల విజయానికి మూల స్తంభాలని, పదో తరగతి విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని, అత్యద్భుతమైన ఫలితాలు సాధించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు.మంగళవారం గుంటూరులోని



అంజుమన్ ఇస్లామియా పాఠశాల ఫేర్ వెల్ వేడుకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత ఎమ్మెల్యేకు పాఠశాల యాజమాన్యం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ "లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి." అంటూ వివేకానంద చెప్పిన మాటలను ఈ సందర్భంగా ఉటంకించారు. ప్రతి విద్యార్థిలోనూ అపారమైన శక్తి ఉందని, దానిని గుర్తించి ముందుకు సాగాలని సూచించారు. జీవిత నిర్మాణానికి, మానవత్వ వికాసానికి, వ్యక్తిత్వ పరిపూర్ణతకు విద్య తోడ్పడుతుందన్నారు. విద్యార్థులకు ఇప్పటి నుంచే స్పష్టమైన లక్ష్యాలు ఉండాలని, ఆ లక్ష్యం కోసం ఎంతటి కష్టమైనా ప్రయత్నించాలని చెప్పారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకున్న వారిని మార్గదర్శంగా తీసుకోవాలని సూచించారు. సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా ప్రణాళికలు రూపొందించారని తెలిపారు. మెగా పేరెంట్స్, టీచర్స్ ఈవెంట్స్ ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల ప్రోగ్రెస్ పెరిగిందని, దీనికి తల్లిదండ్రులు సంతోషగా ఉన్నారని చెప్పారు. విద్యార్థుల ఆత్మస్థైర్యతో మానసిక ప్రశాంతతో పరీక్షలకు హాజరు కావాలని, ప్రతి ఒక్కరూ మంచి ర్యాంకులతో పాస్ కావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ సూచించారు.

# ముగిసిన శిక్షణా తరగతులు

**కొల్లూరు, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త) :** హైస్కూల్లో గత ఆరు రోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తలకు జరుగుతున్న శిక్షణ తరగతులు మంగళవారంతో ముగిశాయి. దోనేపూడి సెక్టార్ సూపర్‌వైజర్ ఫజరున్నీసా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సిడిపిఓ విజయలక్ష్మి, ఈసిడిపిఓ విజయ్‌రాణి, రిసోర్స్ పర్సన్స్ సుధాకర్,



సాల్మన్, శ్రీనివాసరావు, యోగ నిర్వాహకులు ప్రసాద్, నిర్మల తదితరులు అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షన తరగతులు నిర్వహించాన్నారు. ఈ సమావేశంలో ఫజరున్నీసా మాట్లాడుతూ కార్యకర్తలు శిక్షణలో తీసుకున్న అంశాలను భాష మీద సామాజిక భావోద్వేగం వంటి నైపుణ్యాలు పిల్లలలో కలిగించడం ద్వారా ప్రైమరీ విద్య కలుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేష డే మరియు బాల్య ఆరంభ సంరక్షణ విద్య కార్యక్రమాలు చేయవలసిన విధానం గురించి మూలంకషంగా వివరించారు. శిక్షణ తరగతులలో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు వివిధ రకాల కృత్యాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు దోనేపూడి సెక్టార్ అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**కొల్లూరు బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో**

కొల్లూరు బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో గత ఆరు రోజుల నుండి కార్యకర్తలకు జరుగుతున్న శిక్షణా తరగతులు మంగళవారంతో ముగిశాయి. సూపర్‌వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ తరగతులలో సిడిపిఓ విజయలక్ష్మి, ఎసిడిపివో విజయరాణి, యోగ నిర్వాహకులు ప్రసాదు, నిర్మల రిసోర్స్ పర్సన్స్ సుధాకర్, సాల్మన్, శ్రీనివాసరావు సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, ఫజరున్నీసా అంగన్‌వాడీ కార్యకర్తలకు పిల్లల విద్య బోధనపై పలు అంశాలను వివరించారు. ఈ సమావేశంలో విజయలక్ష్మి మాట్లాడుతూ శిక్షణలో తీసుకున్న అంశాల ద్వారా అంగన్‌వాడీ కార్యకర్తలు పిల్లలకు విద్యాబోధన చేయాలన్నారు. పాఠశాల సంస్థిత అనేది పిల్లలకు సులభంగా విజయం విజయవంతంగా ఉన్నారనే విషయాన్ని సూచిస్తుందన్నారు. సమావేశంలో ప్రీస్కూల్ యాక్టివిటీస్ చార్ట్ వర్కులను కార్యకర్తలు ప్రదర్శించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రిసోర్స్ పర్సన్స్, యోగ నిర్వాహకులు, కొల్లూరు అనంతవరం సెక్టార్ల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొల్లూరులోని ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో రోబోటిక్స్ అండ్ ఏఐ వర్క్‌షాప్

**కొల్లూరు, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరులోని ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో రోబోటిక్స్ అండ్ ఏఐ వర్క్‌షాపు మంగళవారం ఆ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా హైటాస్ రోబోటిక్స్ టెక్నాలజీ ఇండియా సీఈవో డాక్టర్ జి.రామకృష్ణ మాట్లాడుతూ నెక్స్ట్ జనరేషన్ కోసం బైటాస్ రోబోటిక్స్ టెక్నాలజీ ఎంతో ఉపయోగం ఉంటుందని ఆయన అన్నారు. పాఠశాల విద్యార్థులచే కొంత మెటీరియల్ ఇచ్చి తద్వారా కొన్ని ఐటమ్స్ చేయించారు. ఈఐటమ్స్ తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ తెనాలి నవీన్‌పాల్, ప్రిన్సిపాల్ అనితకుమారి, రాజన్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగుపాలెంలో పొలం పిలుస్తోంది

**వినుకొండ, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఏనుగుపాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జి. వరలక్ష్మమ్మ, విస్తరణాధికారి సునీత, సహాయకులు



యస్వంత్ తదితరులు పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో కంది, వరి, మిరప, పొగాకు పంటలను పరిశీలించి చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు రైతులకు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు, పథకాలు గురించి తెలియజేశారు.

# ఘనంగా కేజీబీవి వార్షికోత్సవ వేడుకలు

**నూజెండ్ల,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** మండలకేంద్రం నూజెండ్లలోని కేజీబీవి విద్యాలయంలో వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ఏపీ బాలల పరిరక్షణ కమీషన్ సభ్యురాలు భక్తుల పద్మావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా క్రమశిక్షణతో కష్టపడి సమాజంలో ముఖ్య పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.



కార్యక్రమంలో భాగంగా గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాఘవ పదవ తరగతి విద్యార్థులకు మెటీరియల్ ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడివో ఉమాదేవి, కేజీబీవి స్పెషలాఫీసర్ ఉషారాణి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కోటప్పకొండలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

**వినుకొండ,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** మహాశివరాత్రి పురస్కరించుకొని కోటప్పకొండ పుణ్యక్షేత్రం నందు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించిందుకు వినుకొండ మున్సిపల్ కార్మికులు పాల్గొంటున్నారని మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్ తెలియ జేశారు. వినుకొండ శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఇస్మాయిల్, శానిటరీ మేస్త్రీలు అబ్దుల్ ఖాదర్ తదితరులు ఉన్నారు.



# విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ

**యడ్లపాడు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉన్నవ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు బోయపాలెం వాస్తవ్యులు కీర్తిశేషులు బద్దుల బ్రహ్మయ్య జ్ఞాపకార్థం ప్యాడ్లు, పెన్సిల్, రబ్బరులు పంపిణీ కార్యక్రమాన్ని



మంగళవారం తండ్రి బద్దుల సుబ్బారావు, అతని కుమారులు విద్యార్దులు అందజేసారు. కార్యక్రమంలో శ్రీనివాస నాయక్, నాగ శంకర్, అల్లావుద్దీన్, రవికుమార్, హరీష్, నాగేశ్వరనాయక్, కె సుబ్బారావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

# పొగాకు వ్యసనం నుండి బయటపడాలి

### -కెఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి

తాడేపల్లి,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త : పొగాకు ఉత్పత్తులకు బానిసలైనవారు ఆ వ్యసనం నుంచి బయటపడి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని కెఎల్ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్



డాక్టర్ చక్రవర్తి సూచించారు.మండల పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో పొగాకు ఉత్పత్తుల వలన కలిగే అనర్థాల గురించి కెఎల్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు .సిగరెట్,బిడి, గుట్కా,ఖైనీ తదితర పొగాకు ఉత్పత్తులు వాడకం వలన నోరు,గొంతు తదితర ఆవయవాలకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని,గుండె,ఊపిరితిత్తులు అనారోగ్య సమస్యలు వస్తాయని,ఆ వ్యసనం నుంచి బయటపడాలంటే పొగాకును మానాలనే దృఢమైన నిర్ణయం తీసుకోవడం,నికోటిన్ రిప్లేస్‌మెంట్ థెరపీ తీసు కోవడం,మెల్లగా తగ్గిస్తూ మానేయటం ,మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు యోగా, ధ్యానం, వ్యాయామం చేయడం,కుటుంబ సభ్యుల మద్దతు తీసుకోవడం చేస్తే పొగారు ఉత్పత్తుల వ్యసనం నుంచి బయటపడవచ్చని విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్ సూచించారు.అనంతరం గ్రామస్తులకు రక్తపోటు, బరువు,ఎత్తు పరీక్షలు నిర్వహించి బిఎంఐ పై అవగాహన కల్పించినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్‌రెడ్డి అవగాహన కల్పించారు.అధ్యాపకురాలు డాక్టర్ టి.శ్రావణి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.సుప్రియ, సమన్వయకర్త పి.సురేష్,వాలంటీర్లను యూనివర్సిటీ ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు ,ప్రొఫెసర్ లు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్రామ్,డీన్ డాక్టర్ హబీబుల్లా ఖాన్ తదితరులు అభినందించారు.

# బొప్పూడి గ్రామంలో ప్రభను ప్రారంభించిన జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని కోటప్పకొండ తిరునాళ్లకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన మండలంలోని బొప్పూడి గ్రామానికి చెందిన విద్యుత్ ప్రభను మంగళవారం జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి రోజున భక్తి శ్రద్దలతో శివనామం జపిస్తూ చేపట్టే ఉపవాసదీక్షలు, రాత్రి జాగరణ, పూజలు, అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని, పరివర్తనను కలిగిస్తాయని బాలాజీ అన్నారు. జనసైనికులకు,



నియోజకవర్గ ప్రజలకు బాలాజీ శివరాత్రి శుభాకాంక్షలు తెలియచేశారు. మహాశివరాత్రి సందర్భంగా పరమేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు.

# ఏఐతో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు

### -కంప్యూటర్ సైంటిస్ట్ డాక్టర్ కన్నెగంటి రామారావు

గుంటూరు విద్య,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త : డిజటల్ కార్పొరేట్ రంగంలో భాషా డేటా అనువాద ప్రక్రియ ప్రదాన పాత్ర పోషిస్తుందని,ఏఐ అనుసంధానంతో టెక్నాలజీ రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని కంప్యూటర్ సైంటిస్ట్,కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ స్టార్టప్ ఫౌండర్ డాక్టర్ కన్నెగంటి రామారావు పేర్కొన్నారు.స్థానిక చౌడవరంలోని ఆర్‌విఆర్ జెసి ఇంజనీరింగ్ కళాశాల్లో "ఎంప్లాయర్ ఎక్స్‌పెక్టేషన్ ఇన్‌ది ఎరా ఆఫ్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్" అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా వచ్చి ఏఐ ఆధారిత టూల్స్,పెద్దభాషా మోడల్ ,ఎల్ఎల్ఎం లద్వారా వేగంగా మరియు సమర్థవంతంగా జరిగే కంటెంట్ క్రియేషన్,డేటా,కమ్యూనికేషన్ తదితర అంశాలను గూర్చిన విశ్లేషణను అందించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్,కళాశాల అకడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర,కళాశాల డైరెక్టర్ ఫైనాన్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు,కళాశాల ఏఐ అండ్ ఎంఎల్ విభాగాధిపతి ప్రొఫెసర్ జి.రామమోహనబాబు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఈ-పంట నమోదు త్వరితగతిన పూర్తి చేయాలి

**నూజెండ్ల,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** ఈ-పంటలో నమోదు చేసుకున్న రైతులందరూ తప్పనిసరిగా ఈకేవైసి చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి సుగుణాబేగం తెలిపారు. మండల కేంద్రమైన నూజెండ్ల రైతు సేవా కేంద్రంలో జరుగుతున్న ఈ-పంట నమోదు, ఈకేవైసి కార్యక్రమాన్ని ఆమె



మంగళవారం పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఈ నెల 3వ తేదిలోగా ఈకేవైసి చేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు జి. మౌనిక, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ కేంద్రాలు పరిశీలన

**నూజెండ్ల,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు పురస్కరించుకొని మండలకేంద్రమైన నూజెండ్ల జిల్లా పరిషత్ స్కూల్ నందు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తహశీల్ధార్ రమేష్‌కుమార్ పరిశీలించారు. పోలింగ్ సందర్భంగా 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో



ఉంటుందని తెలిపారు. మండల పరిధిలో 1011 ఓట్లు ఉండగా 1 నుంచి 600 వరకు 365 బూత్, 601 నుంచి మిగిలిన వాటికి 365/ఏ బూత్‌ను కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటికి మద్దతుగా ప్రచారం

**వినుకొండ,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలని కోరుతూ ఎస్టియు నాయులు, గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంగినేని రాఘవ తదితర నాయకులు పట్టణంలో ప్రచారం నిర్వహించారు. పట్టణంలో ని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కాలేజి తదితర పాఠశాలలు, కాలేజిలు సందర్శించి ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పట్టభద్రులను కలసి ఆలపాటికి తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బచ్చు అంజిరెడ్డి, భక్తుల సుబ్బారావు, గుత్త గోవిందయ్య, ఎస్టీయు నాయకులు జి. కృపాదాస్, వి. శ్రీనివాస్, ఎం. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు,ఆస్తులను సంరక్షించాల్సిన బాధ్యత
# ప్రభుత్వ అధికారులదే

**బాపట్ల,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** ప్రభుత్వ భూములు, ఆస్తులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులపై ఉందని సి సి ఎల్ ఏ ముఖ్య కమిషనర్ జయలక్ష్మీ అన్నారు.మంగళవారం ఆమె రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ



భూములన్నిటిని పూర్తిస్థాయిలో గుర్తించడానికి రీ సర్వే చేయాలని ఆమె ఆదేశించారు. రీసర్వే చేస్తున్న సిబ్బంది సకాలంలో హాజరయ్యేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవిన్యూ సదస్సుల్లో నమోదైన దరఖాస్తుల పరిష్కారంలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ఐదవ స్థానంలో నిలిచిందన్నారు. కేవలం 4.93 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని పరిష్కరించాలన్నారు. అందరికీ గృహాలు కార్యక్రమాన్ని కలెక్టర్లు సమర్థంగా చేపట్టాలని ఆమె సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంపై నమోదయ్యే అర్జీలను పున పరిశీలన చేయాలన్నారు. భూముల రీ సర్వే, తదితర రెవెన్యూ అంశాలపై కలెక్టర్లతో ఆమె చర్చించారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ అందరూ తినండి, అపోహలు వద్దు

**బాపట్ల,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** చికెన్ అందరూ తినండి,అపోహలు వద్దని, ఎలాంటి హాని లేదని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు.చికెన్ మరియు కోడి గ్రుడ్లు మేళా కార్యక్రమం మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న పార్కింగ్ ప్రదేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్, జిల్లా అధికారులు హాజరయ్యారు. చికెన్ తో తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను అధికారులు తినడమే



గాకుండా అందరూ ధైర్యంగా తినాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపోహలు మాని ఎంతో విలువైన ప్రోటీన్ లు ఉండే చికెన్ తినాలన్నారు. చికెన్ తినడం వల్ల జీబీఎస్ వ్యాధి శోకదని, ఎలాంటి అనారోగ్యం ఉండదన్నారు. అందరికీ ఆదర్శంగా ఉండాలని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అత్యధికమైన వేడిలో ఉడికించడం ద్వారా బ్యాక్టీరియా చనిపోతుందన్నారు. ప్రజలు భయపడవద్దు, అపోహలు మానాలన్నారు. అపోహలతో పౌల్ట్రీ వ్యాపారాలకు నష్టం వాటిల్లిందని, అవగాహనతో చికెన్ వినియోగించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పౌల్ట్రీ వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి పండుగ సందర్భంగా ముఖ్యమైన దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు

- ఆలయ పరిసర ప్రాంతాలలో డ్రోన్ల ఏర్పాటు
- ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు
- అశ్లీల నృత్యా ప్రదర్శనలు చేస్తే ఉపేక్షించం

- జిల్లా ఎస్పీ తుషార్ డూడీ

**బాపట్ల,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** ఆలయ పరిసర ప్రాంతాలలో నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడీ అన్నారు.మంగళవారం ఎస్పీ చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో సోపిరాల గ్రామంలోని శ్రీ రామ కోటేశ్వర స్వామి దేవాలయం, కొత్తపాలెం గ్రామంలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవాలయలను సందర్శించారు. ఫిబ్రవరి 26 న



శివరాత్రి పండుగ సందర్భంగా తీసుకుంటున్న భద్రత పరమైన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. క్యూ లైన్ ల నిర్వహణ, బారిగెట్స్ ఏర్పాట్లను, భక్తులు దేవాలయాలలోకి ప్రవేశించు, బయటకి వచ్చు మార్గాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా శివాలయాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో సోపిరాల గ్రామంలోని శ్రీ రామ కోటేశ్వర స్వామి దేవాలయం, కొత్తపాలెం గ్రామంలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవాలయలకు మహా శివరాత్రి సందర్భంగా సుమారు 80,000 మంది భక్తులు విచ్చేస్తారని అంచనా వేస్తున్నామన్నారు. దానికి అనుగుణంగా చీరాల డిఎస్పీ మోయిన్ ఆధ్వర్యంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొత్తం 130 మంది పోలీసులను బందోబస్తు విధులకు వినియోగిస్తున్నమన్నారు. వీరిలో ఒక ట్రైనీ డిఎస్పీ, ముగ్గురు సీఐలు, 9 మంది ఎస్ఐలు ఉన్నారన్నారు. ఆలయాల పరిసర ప్రాంతాలలో 30 సిసి కెమెరాలను ఏర్పాటు చేశామని, రెండు డ్రోన్లను కూడా వినియోగించుకోనున్నామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకున్నామని, వాహనాల పార్కింగ్ కి అనువైన ప్రదేశాలను ఏర్పాటు చేశామన్నారు. అమర్తలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గోవాడ గ్రామంలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి దర్శనానికి సుమారు లక్ష మంది భక్తులు విచ్చేస్తారని అంచనా వేస్తున్నామని, రేపల్లె డిఎస్పీ శ్రీనివాసరావు సారధ్యంలో ముగ్గురు సిఐ లు, ఆరుగురు ఎస్సై లతో కలిపి సుమారు 100 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. గోవాడ గ్రామంలో ఆలయ పరిసర ప్రాంతాలలో 50 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు సూచనలు, హెచ్చరికలు, ఆదేశాలు జారీచేసేందుకు ప్రతి చోట పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. డెకరేషన్ లైటింగ్ ఏర్పాటు చేసే ప్రదేశాలలో, విద్యుత్ ప్రభల కరెంట్ వైర్ల వద్దకు భక్తులు, పిల్లలు వెళ్లకుండా తగిన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. దొంగతనాలు ఇతర అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సాధారణ దుస్తులలో కూడా పోలీస్ సిబ్బందిని నియమించాలలని ఆదేశించారు. రైల్వే ట్రాక్ ఇరువైపులా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని పోలీస్ అధికారులకు తెలిపారు. విద్యుత్ ప్రభల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక పోలీస్ అధికారులు ఎండోమెంట్ (ఆలయ సిబ్బంది), ప్రాథమిక ఆరోగ్య, అగ్నిమాపక విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయంగా వ్యవహరిస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ప్రశాంత వాతావరణంలో మహా శివరాత్రి ఉత్సవాలు జరిగేవిధంగా భద్రత చర్యలు తీసుకున్నామన్నారు. తిరునాళ్ళ సందర్భంగా నిర్వహించుకొనే కళాప్రదర్శనలు, నాటకాలలో అస్లీల నృత్య ప్రదర్శనలు చేస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ మోయిన్, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఇంకొల్లు సిఐ రమణయ్య, చిన్నగంజాం ఎస్.ఐ రమేష్ దేవాలయ కమిటీ ఛైర్మెన్ లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కోటప్పకొండ తిరునాళ్లకు పటిష్ట బందోబస్తు : రూరల్ సిఐ బత్తిన సుబ్బనాయుడు

**చిలకలూరిపేటరూరల్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైనటువంటి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రూరల్ సిఐ బత్తిన సుబ్బా నాయుడు అన్నారు. మంగళ వారం రూరల్ సర్కిల్ కార్యాల యంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్ధం ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా పోలీస్‌శాఖ అన్ని చర్యలు చేపట్టిందని అన్నారు. భక్తులు, పోలీసులు సూచించిన సూచనలు పాటించాలని కోరారు. తిరునాళ్ల సందర్భంగా చిలకలూరిపేట ప్రాంతంలో బందోబస్తు నిర్వహించడానికి 500మంది పోలీస్ సిబ్బంది సిద్దంగా ఉన్నారని చెప్పారు. ఇందులో ఇద్దరు డిఎస్‌పిలు, 9మంది సిఐలు, 18మంది ఎస్‌ఐలు, మిగితా సిబ్బంది విధులలో ఉంటారని తెలియచేశారు. కోటప్పకొండ వెళ్లటానికి, తిరిగి



పట్టణానికి చేరుకోవడానికి వన్‌వే విధానాన్ని అవలంభిస్తున్నట్లు తెలిపారు. చిలకలూరిపేట వైపునుంచి ఆర్‌టిసి బస్‌లలో వెళ్తే భక్తులు పురుషోత్తమపట్నం, యడవల్లి, యూటి జంక్షన్‌మీదుగా నిర్దేశించిన ఆర్‌టిసి బస్టాండ్‌కు చేరుకోవాలని అన్నారు. విఐపిలు యూటి వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్‌లో వాహనాలు నిలుపుకోవాలని అన్నారు. ఇతర వాహనాలు పురుషోత్తమపట్నం, యడవల్లి, అట్టలఫ్యాక్టరీ, కట్టుబడివారిపాలెం మీదుగా ప్రభల స్టాండ్ వద్దకు చేరుకోవాలని అన్నారు. తిరుగు ప్రయాణంలో క్రషర్ రోడ్డు, కమ్మవారిపాలెం, 52 ఎకరాలలో ఉన్న టిడ్కో గృహసముదాయం మీదుగా చిలకలూరిపేటకు చేరుకోవాలని తెలిపారు తిరునాళ్ల సందర్భంగా భక్తులు అప్రమత్తంగా ఉండాలని, విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా పోలీసుల దృష్టికి తీసుకురావాలని రూరల్ సిఐ సుబ్బానాయుడు తెలిపారు.

## చివరి ఓటు పోలయ్యేవరకు అప్రమత్తంగా పనిచేయండి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** ఉమ్మడి గుంటూరు,కృష్ణ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్దిగా పోటీచేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఎన్నికలలో చివరి ఓటు పోలయ్యేవరకు టిడిపి నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. మంగళవారం పట్టణంలోని స్వచ్ఛంద సంస్ద అసిస్ట్ ఇండియాకు వెళ్లి అక్కడి సిబ్బందిని, డైరక్టర్ జాష్టి రంగారావును కలసి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. అనంతరం పలు ప్రైవేటు బ్యాంకుల సిబ్బందిని, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బందిని కలిసి ఆలపాటికి మద్దతు తెలపాలని కోరుతూ ప్రచారం చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో పోలింగ్ సరళిపై నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల అధికారులతో మాట్లాడి పోలింగ్ ఏర్పాట్లు గురించి విచారించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే విధంగా ఎక్కడా చిన్నతప్పు జరగకుండా చూడాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, బిజెపి నాయకులు తాటిపర్తి జయరామిరెడ్డి, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, మక్కెన నరసింహరావు, దడబడ పుల్లయ్య, మిరిమాల రత్నకుమారి, పాల్గొన్నారు.

## అంగన్వాడి చిన్నారులకు వినోదంతో కూడిన విద్యను అందించాలి

**కర్లపాలెం,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** అంగన్వాడి చిన్నారులకు వినోదంతో కూడిన విద్యను అందించాలని సమగ్ర శిక్ష బాపట్ల అకడమిక్ మానిటరింగ్ అధికారి బిల్లా మోజేష్ అన్నారు.మంగళవారం జ్ఞాన జ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్స్ శిక్షణ తరగతుల కేంద్రాన్ని ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరవ రోజున దిగ్విజయంగా జిల్లా రిసోర్స్ పర్సన్స్ నిర్వహిస్తున్నారన్నారు. అంగన్వాడి కార్యకర్తలు ఎంతో శ్రద్ధగా కృత్యాల ద్వారా నేర్చుకున్న



సామర్థ్యాలను అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు అందించినప్పుడే ఈ ట్రైనింగ్ యొక్క లక్ష్యాలు నెరవేరు తాయన్నారు.కర్లపాలెం ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్వాడి పిల్లలకు ఆట, పాట, మాటలు,కృత్యాల ద్వారా అద్భుతమైన విద్యాబోధనను అందించాలన్నారు. కోర్స్ డైరెక్టర్ మండల విద్యాశాఖ అధికారి1 టి.యు. మనోరంజని మాట్లాడుతూ ఆరు రోజులు జరిగిన జ్ఞాన జ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్సు శిక్షణలో పిల్లలు ఐదు రకాల అభివృద్ధిలను సాధిస్తారన్నారు. మండల విద్యాశాఖ అధికారి2 ఎన్. విజయ శ్రీ మాట్లాడుతూ ఎఫ్.ఎల్.ఎన్ యొక్క లక్ష్యాలను నెరవేర్చటమే ఈ ట్రైనింగ్ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఎంవి రాజుపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.విజయ భాస్కర్ రెడ్డి, డిఆర్పీలుగా గ్రుడారు వెంకయ్య ఉన్నారు.

## ఏకగ్రీవమా...? ఎన్నిక....?
### -అంజుమన్ కమిటి ఏర్పాటులో భిన్నాభిప్రాయాలు

**పొన్నూరు, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** స్థానిక షాదీఖానాలో అంజుమన్ కమిటి సర్వసభ్య సమావేశం అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము) అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాము మాట్లాడుతూ అంజుమన్



కమిటి పదవీకాలం ఈ నెల 27వ తేదీతో ముగుస్తున్నందున నూతన కమిటి ఏర్పాటుకు కోర్ కమిటిని ఏర్పాటు చేసి, ఆ కమిటి సూచన మేరకు నూతన కమిటి ఎన్నుకొందామని చెప్పారు. గతంలో ఎప్పుడూ ఎన్నికలు జరగలేదని, మూడేళ్ళ క్రితం అనివార్య కారణాల వల్ల జరిగిందన్నారు. అయితే ప్రస్తుత కమిటి కాలపరిమితి పూర్తయిన సందర్భంగా నూతన కమిటిని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే విషయమై పలువురు సభ్యులు మాట్లాడుతూ అంజుమన్ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ద్వారా ప్రయోజనం ఉంటుందని, ఎన్నికలకు వెళ్ళడం వల్ల ఉపయోగం ఉండదన్నారు. మనలో మనకు మనస్పర్థలు రాకుండా ఉండాలంటే అందరి సలహా మేరకు ఏకగ్రీవంగా నూతన కమిటిని ఎన్నుకొందామని కొందరు సభ్యులు సూచించారు. మళ్ళీ కోర్ కమిటి ఏర్పాటు చేసుకోవడం, మళ్ళీనూతనంగా సభ్యత్వాలు చేర్పించడం ఇలాంటి అనేక కారణాల వల్ల నూతన కమిటి ఏర్పాటు ఆలస్యం అవుతుందన్నారు. గత ఎన్నికల్లో కూడా ముగ్గురు పోటీ చేయడం ద్వారా మూడు గ్రూపులుగా అయి విడిపోవడం జరిగిందన్నారు. మనమందరం కలిసి కట్టుగా ఉన్నప్పుడే మన ముస్లీం సోదరులకు, పేదల కుటుంబాలకు అంజుమన్ కమిటి ద్వారా మంచి చేసే అవకాశం ఉంటుందని పలువురు సూచించారు. ఈ విధంగా కొంతమంది కోర్ కమిటి ఏర్పాటు చేయాలని, మరికొందరు ఏకగ్రీవంగా నూతన కమిటిని ఎన్నుకొందామని భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. రానున్న కాలంలో అంజుమన్ కమిటి ఎన్నిక అనేది ఏకగ్రీవమా...? కాదా..? అనేది వేచి చూడాల్సిందే. ఈ సమావేశంలో అంజుమన్ కమిటి సభ్యులు నసీరుద్దీన్ బాషా, కెప్టెన్ మస్తాన్‌సాహెబ్, షేక్ కరిముల్లా, షేక్ రబ్బాని, షేక్ హుస్సేన్ మాట్లాడారు. షేక్ బాజిసాహెబ్, పఠాన్ పిరోజ్‌ఖాన్, తదితరులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## ఎన్నికల నిబంధనావళి అతిక్రమిస్తే చర్యలు తప్పవు :ఎక్సైజ్ సిఐ రమేష్

**పొన్నూరు, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి ఈ నెల 27న జరుగనున్న పోలింగ్ సందర్భంగా మద్యం దుకాణాలన్నింటికి మంగళవారం సాయంత్రం 4గంటల కల్లా సీళ్ళు వేయడం జరిగిందని ఎక్సైజ్ సిఐ రమేష్ తెలిపారు. ఎవరైనా ఎన్నికల నిబంధనావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఈ నెల 27వ తేదీ 4గంటల వరకు మద్యం షాపులకు వర్తిస్తుందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాల్సిందేనన్నారు. కోడ్ ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.




## విద్యా వ్యవస్థలో సమూల మార్పులు అవసరం

**గుంటూరు విద్య,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** కార్పొరేట్ విద్యావ్యవస్థ ఎంత అవసరమో, ప్రభుత్వ విద్యా నిర్వహణ కూడా అంతకంటే ఎక్కువ అవసరమని,విద్యావ్యవస్థలో సమూల మైన మార్పులు అవసరమని ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సత్యబాల సుందరరామ శర్మ చుండూరు



తెలిపారు.విలేకరుల సమావేశంలో పలు అంశాలను వివరించారు.విద్యా వ్యవస్థ కార్పొరేటీకరణ జరగటం వల్ల మధ్యతరగతి దిగువ తరగతి కుటుంబాల పిల్లలు చదువుల కోసం అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ స్కూళ్ళ ఆధునీకరణ,పోటీ ప్రపంచంలో నిలబడటానికి ఇంగ్లీష్ మీడియం,పిల్లలకు మధ్యాహ్న భోజనం,పుస్తకాలు పంపిణీ తదితర అంశాలు అమలు పరచమని ప్రభుత్వంపై ఒత్తిడి చేసే బాద్యతను నన్ను గెలిపిస్తే తప్పకుండా తీసుకుంటానని ఆయన తెలిపారు.ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు జీతాలు, పదవి విరమణ పొందినవారికి ఆయా ప్రయోజనాలు సకాలంలో అందటం లేదన్నారు. కానీ శాసన వ్యవస్థలోనిసభ్యులకు వేతనాలు పింఛన్లు సకాలంలో అందుతున్నాయని, మరి ఈ సమస్య ఎక్కడుందని ఆయన ప్రశ్నించారు.

ప్రభుత్వాలు ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయకుండా ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టు పద్ధతుల్లో వెళుతూ నిరుద్యోగాన్ని మరింతగా పెంచుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.నిరుద్యోగ భృతి ఇవ్వడం లేదని ఈ సమస్య గురించి శాసనమండలిలో ప్రస్తావించే వారే కరువయ్యారన్నారు.కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం నుండి గెలిచి శాసనమండలి లోకి వెళ్ళిన సభ్యులు ఆయా జిల్లాల నిరుద్యోగులకు పట్టభద్రులకు ఇంతవరకు ఏమి చేశారంటూ ఆయన ప్రశ్నించారు.17ప్రైవేట్ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేయవద్దని విజ్ఞప్తి చేశారు .శాసనమండలి సభ్యులుగా నన్ను గెలిపిస్తే సమస్యలపై పోరాటం చేసి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాననీ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర రామశర్మ తెలిపారు.

## అష్టబంధన మహాసంప్రోక్షణ సహిత మహా కుంభాభిషేక మహోత్సవం

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీకంచి కామకోటి పీఠాధిపతులు చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి,శ్రీజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామి దివ్యస్మరణతో,శ్రీవిజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామివారి దివ్య ఆశీస్సులతో



నిర్వహించు అష్టబంధన మహాసంప్రోక్షణ సహిత మహా కుంభాభిషేక మహోత్సవాలు సప్తాహ్నిక దీక్షతో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి కుంభాభిషేక మహోత్సవాలు మార్చి 1నుంచి 7వ తేది వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రాంగణంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీపద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి 26వ వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 11నుంచి 14వ తేది వరకు జరుగుతాయన్నారు. కుంభాభిషేకం మహోత్సవాల్లో ప్రతిరోజు నిత్యపూజలతో పాటు సభా కార్యక్రమాలు జరుగుతాయని పురప్రముఖులు,ఆధ్యాత్మిక వేత్తలు,పీఠాధిపతులు పాల్గొంటారన్నారు. కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ ప్రత్యేక కార్యక్రమాల్లో ఆదివారం శేషవాహన సేవ,సోమవారం గజవాహన సేవ,మంగళవారం హనుమత్ వాహన సేవ బుధవారం గరుడవాహన సేవ జరుగుతాయన్నారు.బొల్లేపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గురువారం మహాశాంతి అభిషేకం, శాంతిహోమం,పూర్ణాహుతి నిర్వహించనున్నట్లు తెలిపారు.శుక్రవారం శ్రీస్వామివారి కళ్యాణం, అన్నసమారాధన, ఆశీర్వచనం జరుగుతాయన్నారు.కుంభాభిషేక కార్యక్రమానికి బ్రహ్మశ్రీ నోరి నారాయణమూర్తి వ్యాఖ్యానం,ఆలయ ప్రదానార్చకులు మాధవాచారి బృందం పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు.భక్తులు విశేషంగా పాల్గొని స్వామి,అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.సమావేశంలో పుట్ట ప్రభాకరరావు, సత్యనారాయణ ఉపాధ్యక్షులు లంక విజయబాబు,బొల్లేపల్లి సత్యనారాయణ, ఆలయ అర్చకులు మాధవాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరచిన విద్యార్థులు

**పొన్నూరు, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** జిల్లా రీసోర్స్ సెంటర్లో మంగళవారం జరిగిన ది వర్డ్ పవర్ ఛాంపియన్‌షిప్'2025జిల్లా స్థాయి పోటీలలో శ్రీరామ పురపాలక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచినట్లు ప్రధానోపాధ్యాయుడు నరేష్ తెలిపారు. ఈ పోటీలలో నాల్గవ తరగతికి చెందిన నేనావత్ యశస్విని ద్వితీయ బహుమతి, 5వ తరగతి విభాగంలో చలంచర్ల జగదీష్ ద్వితీయస్థానాన్ని, పఠాన్ అస్మ తృతీయ బహుమతిని పొందినట్లు చెప్పారు. అదేవిధంగా మూడవ తరగతిలో పొట్లూరి దేవేష్ ద్వితీయ బహుమతి పొందినట్లు చెప్పారు. మండల పరిధిలోని వెల్లలూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన సిహెచ్ లేఖన ద్వితీయ బహుమతి పొందినట్లు చెప్పారు.బహుమతులు పొందిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.




## ఆయుష్మాన్ ఫిజియో కేర్ ఉచిత మెగా ఫిజియోథెరపీ క్యాంపు

**గుంటూరు విద్య,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** ఆయుష్మాన్ ఫిజియో కేర్ ఉచిత మెగా ఫిజియోథెరపీ క్యాంపు అవగాహన సదస్సు మంగళదాస నగర్‌లోని పాల్ జి సుమంత్ అకాడమీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జరిగింది,.ఆయుష్మాన్ అడ్వాన్స్ ఫిజియోథెరపీ అండ్ రీహెబిలిటేషన్ ఇనిస్టిట్యూట్ అధినేత డాక్టర్ ఇర్ఫాన్ షరీఫ్ నేతృత్వ ంలో జరిగిన ఈ క్యాంపులో దాదాపు 50నుంచి 60మంది రోగులు వివిధ పరీక్షలను చేయించుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ఇర్ఫాన్ మాట్లాడుతూ చాలామంది మోకాలు,నొప్పులు,భుజాల నొప్పులు,బ్యాక్ పెయిన్,పక్షవాతం,తదితర సమస్యలతో బాధపడుతూ ఉంటారని వీరిలో చాలామంది మెడికల్ వరకే వైద్యం చేయించుకుంటూ ఉంటారని పేర్కొన్నారు.అయితే మెడికల్ తోపాటు ఫిజియోథెరపీ కూడా చాలా అవసరం అని ఆయన పేర్కొన్నారు.ఈ కా ్యంపు ద్వారా ఫిజియోథెరపీ పట్ల అవగాహన కల్పించడమే కాకుండా ఏమేమి చేయకూడదు,ఏమేమి చేయ్యాలో అనే ఇతా ్యధి అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.గుంటూరు నగరంలోని కొత్తపేట,అమరావతి రోడ్డుల్లో అడ్వాన్స్ రిహాబిలిటేషన్ ఇన్‌స్టిట్యూట్ ఉందని ఇప్పటికే అత్యుత్తమ వైద్య సేవలను అందిస్తున్నామని ఇరా ్ఫన్ వెల్లడించారు.ఈ సందర్భంగా పాల్ జె సుమ ంత్ అకాడమీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ ఎన్‌విఐ ప్రకాష్,ప్రిన్సిపాల్ ప్రిస్కిల్లా ప్రకాష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



## లయన్స్ క్లబ్ పల్నాడు సేవలు అభినందనీయం : మునిసిపల్ ఛైర్మన్

**మాచర్ల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ పల్నాడు సేవలు అభినందనీయమని మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా మంగళవారం లయన్స్‌క్లబ్ పల్నాడు ఆధ్వర్యంలో ఆర్టీసీ వలంటీర్లకు ఉచితంగా టోపీలు, విజిల్స్, బ్యాడ్జిలు పంపిణీ కార్యక్రమానికి ఛైర్మన్ పోలూరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభకు



డిపో మేనేజరు బత్తుల వీరాస్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ చేస్తున్న సేవలు ఎనలేనివన్నారు. ఉచిత మెడికల్ క్యాంపులు, నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తున్న క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యర్శులు కేపీ చంద్రశేఖరరెడ్డి, అంకప్రకాష్, నరసింహారావు, లయన్స్‌క్లబ్ పాస్ట్ రీజియన్ ఛైర్మన్లు చుండూరు వెంకటేశ్వర్లు, కుర్రి సాయి మార్కొండారెడ్డి, పాస్ట్ జోన్ ఛైర్మన్ ఒరుగంటి చెన్నకేశవరావు, సభ్యులు అల్లం కోటిరెడ్డి, జేబీవుల్లా, బత్తుల ఏడుకొండలు, డాక్టర్ వీడేల హరీష్, సీహెచ్ వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటికి మొదటి ప్రాధాన్యత ఓటు : యాగంటి మల్లికార్జునరావు

**మాచర్ల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** కృష్ణా, గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మద్ధతు తెలపాలని మాచర్ల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. మంగళవారం మాచర్ల మండలం జమ్మలమడక, లింగాపురం గ్రామాల్లో టీచర్లను, పట్టభద్రులను కలిసి మద్ధతు కోరారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం వల్లే అవుతుందన్నారు. ఈ నెల 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటిని గెలిపించాలన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ఏ విధంగా అభివృద్ధిలో వెనుకబడిందో మనమందరం చూశామని, ఉద్యోగాలు లేక యువత భవిష్యత్తుని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, టీచర్స్‌ని బ్రాందీ షాపుల దగ్గర కాపలాగా పెట్టి వారి మనోభావాల్సిన దెబ్బతీసిందన్నారు. మళ్లీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నాం న్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఏ విధంగా కృషి చేశారో అదే విధంగా ఆలపాటిని గెలిపించాలని యాగంటి మల్లికార్జునరావు కోరారు. ఈ కార్యక్రమంలో గొబ్బూరి కోటయ్య, మున్నా నరసింహారావు, గోవిందయ్య, దుర్గెంపూడి పాపిరెడ్డి, అంజిరెడ్డి, గొబ్బూరి సుబ్బయ్య, తిక్కా కొండలు, బొట్టు కోటేశ్వరరావు, గాజుల ఆంజనేయులు, దుబ్బాకుల ప్రసాద్, కోటేశ్వరరావు, సత్యం, కూరాకుల శ్రీను, వీర్ల మల్లయ్య, చంద్రయ్య, శ్రీను, రామాంజనేయులు, వీరయ్య, మల్లికార్జునరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించిన అధికారులు

**మాచర్ల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ బూత్‌లను అధికారులు మంగళవారం పరిశీలించారు. మాచర్ల తహశీల్దారు అధ్యక్షతన స్థానిక కార్యాలయంలో సెక్టార్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, వీఎస్‌టీ, ఎంసీసీ, ఎస్ఎస్‌టీ సంబంధించిన అధికారులకు సమావేశం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని 318, 319, 319ఎ, 320 పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. పోలింగ్ బూత్‌లలో ఏర్పాటు చేసిన వసతులను, ఉండాల్సిన వాటి గురించి ఆరా తీశారు. ఈ సమావేశంలో అధికారులకు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సలహాలు, సూచనలు తెలిపారు. ఈ సమావేశానికి మాచర్ల మున్సిపల్ కమిషనర వేణుబాబు, మాచర్ల ఎంపీడీఓ ఆర్వీ ఫణికుమార్ నాయక్, హౌసింగ్ డీఈ బాలాజీనాయక్, ఏఈ మరియదాసు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తిని ఎన్నుకొందాం
### -స్పెల్టో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పి.నాగయ్య

**పొన్నూరు, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** ప్రజా సమస్యలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ, కార్మిక, కర్షక సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడు కెఎస్ లక్ష్మణరావును అత్యధిక మెజార్జీటతో ఎన్నుకొందామని సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పి.నాగయ్య కోరారు. పట్టణంలోని వివిధ ప్రైవేట్, ప్రభుత్వ విద్యాలయాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ



సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ లక్ష్మణరావు మంచి వ్యక్తి అని, సుదీర్ఘకాలం నుంచి రాజీకయాల్లో ఉండి అనేక సమస్యలపై తమ గళాన్ని వినిపించారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక సమస్యలపై పోరాటం చేశారన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రజా పక్షాన ఉండి పోరాడిన నాయకుడు కెఎస్ లక్ష్మణరావు అని చెప్పారు. కృష్ణా-గుంటూరు జిల్లాల్లో కెఎస్ లక్ష్మణరావు అంటే తెలియని వారుండరన్నారు. పట్టభద్రులందరూ ఏకతాటిపైకి వచ్చి లక్ష్మణరావును గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శాసనమండలిలో అన్ని వర్గాల సమస్యల పరిష్కారానికి తమ గళాన్ని విప్పగలిగే వ్యక్తి లక్ష్మణరావు మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళాశాలల అధ్యక్షుడు గోవిందరాజు, రాష్ట్ర స్కూల్ అధ్యక్షుడు కొండపల్లి విల్సన్, కార్యదర్శి యం.రాకేష్ తదితరులున్నారు.

## ముగిసిన జ్ఞానజ్యోతి శిక్షణ

**పొన్నూరు, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** గత వారం రోజుల నుండి అంగన్‌వాడీ వర్కర్స్‌కు నిర్వహించిన జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమంలో మంగళవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. శిక్షణ పొందిన అంగన్‌వాడీలు తమదైన శైలిలో



ఫలితాలు సాధించే విధంగా విద్యార్థుల్లో చైతన్యం తేవాలన్నారు. మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసి, ప్రనభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా సంసిద్ధతా మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపిడిఓ చంద్రశేఖరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్పీలు, సిఆర్పీలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# శివ పూజకు వేళాయరా...

- నేటి శివరాత్రి జాతరకు సకలం సిద్ధం..
- విస్తృత ఏర్పాట్లు నిర్వహించిన ప్రభుత్వ శాఖలు
- 15నుండి20 లక్షల మంది భక్తులు తరలివస్తారని అంచనాలు

**నరసరావుపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** సమస్త మానవాళికి సృష్టి, స్థితి, లయ కారకుడైన పరమేశ్వరుని ప్రత్యేక సేవలకు సర్వం సిద్ధమైంది. స్వామివారి మహత్యాన్ని తెలిపే శివరాత్రికి కోటప్పకొండ ముస్తాబైంది. జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు, ఎస్పీ కె శ్రీనివాసరావు, ఆర్డీఓ మధులత, డిఎస్‌పి కె.నాగేశ్వరరావులు కొండ జాతరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. త్రికోటేశ్వరుడు కొలువై ఉన్న ఆలయాన్ని సర్వాంగసుందరంగా ఆలయ అధికారులు తీర్చిదిద్దారు. హరహరో.. చేదుకో కోటయ్య.. చేదుకొని మమ్మాదుకోవయ్యా అంటూ భక్తులు ఆర్తితో పిలిస్తే ప్రత్యక్షమై దీవెనలిచ్చే స్వామివారిని దర్శించుకునేందుకు సుదూర జిల్లాలు, రాష్ట్రాల నుండి ఇప్పటికే భక్త జనులు ఉత్సవాలను తిలకించేందుకు యాత్రికులు కొండకు చేరుకున్నారు.





**ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో సేవలు సిద్ధం :**



విద్యుత్, ఆర్అండ్‌బి, పబ్లిక్‌హెల్త్, ఆర్‌డబ్ల్యూఎస్, రెవిన్యూ, టెలిఫోన్, అగ్నిమాపక శాఖ, అటవీశాఖ, దేవాదాయశాఖ, ఆర్టీసీ తదితర శాఖల ఆధ్వర్యంలో భక్తుల కొరకు ఏరా ్పటుచేసిన కార్యక్రమాలు పూర్తిస్థాయిలో సిద్ధమయ్యాయి. ఆర్‌డబ్ల్యూఎస్‌శాఖ ఆధ్వర ్యంలో కొండ దిగువన, ఎగువన ఘాట్‌రోడ్డులో భక్తులకొరకు మంచినీటిని అందుబాటులో ఉంచారు. తిరునాళ్ళ బందోబస్తుకు పోలీస్ సిబ్బంది ఇప్పటికే వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చారు. కొండపైన, దిగువన సిసి కెమేరాలతో పాటు డ్రోన్ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ ఏర్పాటు చేశారు. ఆలయ అధికారులు దేవాలయాన్ని అలంకరించేందుకు వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక పూలను తీసుకొని వచ్చారు. ఆర్అండ్‌బిశాఖ ఆధ్వర్యంలో కొండ దిగువన యోగివేమారెడ్డి ఛారిటబుల్‌ట్రస్ట్ వరకు బారికేడ్లు సిద్ధం చేశారు. ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసులను గుంటూరు, చిలకలూరిపేట, పిడుగురాళ్ళ, మాచర్ల, వినుకొండ, నరసరావుపేట ప్రాంతాల నుండి భక్తులను కొండపైకి చేర్చేందుకు బస్సులను నడుపుతున్నారు. ఇందు కోసం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శివరాత్రి ప్రత్యేక టిక్కెట్ కౌంటర్‌లను ఏర్పాటు చేశారు. విద్యుత్‌శాఖ కొండపైన, దిగువన సాధారణ ట్రాన్స్‌ఫార్మంలతో పాటు మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేశారు. టెలిఫోన్ శాఖ టవర్‌ను ఏర్పాటుచేయడంతో పాటు సిమ్‌కార్డులను, రీచార్జ్‌కార్డుల కౌంటర్‌లను తిరునాళ్ళలో ఏర్పాటు చేశారు. ప్రభుత్వ శాఖలు నిర్వహిస్తున్న కార్యక్రమాలను పర్యవేక్షించేం దుకు ఇప్పటికే జిల్లా ,డివిజన్‌స్థాయి అధికారులు కొండ వద్ద మకాంవేసి పర్యవేక్షిస్తున్నారు.

**ముందస్తు తిరునాళ్ళ వాతావరణం:** శివరాత్రి తిరునాళ్ళ ఒకరోజు ముందుగానే వచ్చినట్లుగా కోటప్పకొండలో పండుగ వాతావరణం నెలకొంది. శివరాత్రి రోజున స్వామి దర్శనానికి ఉన్న రద్దీని దృష్టిలో పెట్టుకొని దూర ప్రాంతాలతోపాటు సమీప గ్రామాలు, నరసరావుపేట పట్టణం నుండి పెద్దసంఖ్యలో భక్తులు కొండకు చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. దూర ప్రాంతాలనుండి వచ్చిన యాత్రికులు కొండవద్ద ఉన్న విశ్రాంత గృహాల్లో, అన్నదాన సత్రాల్లో విడిది చేశారు. అదే విధంగా ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ పలు స్టాల్స్ ఏర్పాటయ్యాయి. కోటప్పకొండకు చిన్న, పెద్ద ప్రభలు పెద్ద సంఖ్యలోనే తిరునాళ్ళ ముందురోజున చేరుకున్నాయి. కొండకు తరలివచ్చిన భక్తులతో ఘాట్‌రోడ్డుతోపాటు, సోపానమార్గంలోనూ సందడి నెలకొంది. గొల్లభామగుడి, బొచ్చుకోటయ్య, ధ్యానశివుడు, నాగేంద్రస్వామిపుట్ట, పర్యాటక కేంద్రంలోని కాళిందిమడుగు, పిల్లల రాజ్యం, జూపార్క్‌లో యాత్రికుల సందడి అధికంగా కనిపించింది. దేవాదాయ శాఖ అధికారులు ప్రత్యేక ప్రసాద కౌంటర్‌లను ఏర్పాటుచేశారు.

**స్వామివారి సేవకు, అలంకరణకు బెంగుళూరు, ఇతర ప్రాంతాల నుండి ప్రత్యేక పూలు :** మహాశివరాత్రి పర్వదినాన స్వామివారి సేవకు, ప్రత్యేక అలంకరణకు దేవస్థానం ఆధ్వర్యంలో బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్, నెల్లూరు తదితర ప్రాంతాల నుండి ప్రత్యేక పూలను తెప్పించారు. నాలుగైదు క్వింటాళ్ళకు పైగా ప్రత్యేక పూలు తెప్పించారు. వీటిలో 20 రకాల పూలు ఉన్నాయి. గులాబీలు, మల్లెలు, బంతిపూలు, సంపంగి, కారపు బంతి, రోజా పూలు, స్టార్ రోజాలు, జరబరలు, కార్నేష్, ఆర్కెట్, ఆంథోనియం తదితర పూలను దేవాలయంలో సిద్ధం చేస్తున్నారు. దేవాలయ అలంకరణకు ప్రత్యేకంగా సిబ్బంది పనులు నిర్వహిస్తున్నారు.

## కుందేరువాగు ఆక్రమణల తొలగింపుకు చర్యలు

### -బాపట్ల జిల్లా కలెక్టరు

**బాపట్ల, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** కుందేరు వాగు ఆక్రమణల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో కుందేరు వాగు ఆక్రమణలు తొలగించడానికి తీసుకోవాల్సిన చర్యల పై రెవెన్యూ ,డ్రైనేజ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుందేరువాగు జిల్లాలో బాపట్ల, చీరాల, చిన్నగంజాం, వేటపాలెం మండలాలలో ప్రవహిస్తుందన్నారు. ఆయా మండలాల్లోని కుందేరు వాగు సర్వే పై తాసిల్దార్లను ఆరా తీశారు. కుందేలు వాగు బాపట్ల మండలంలో 97.20 ఎకరాలు, చీరాల మండలంలో 267 ఎకరాలు, చినగంజాం మండలంలో 460 ఎకరాలు, వేటపాలెంలో 650 ఎకరాల విస్తీర్ణంలో ఉందన్నారు. వాగుకు ఇరువైపులా ఆక్రమణలు తొలగించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. వాగుకు ఇరువైపులా ఉద్యానవన పంటలు, వ్యవసాయ పంటలు వేసిన వారితో మాట్లాడి వాటిని తొలగించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. వాగుపై కట్టడాలు ఉన్నాయెడల వారికి నోటీసులు ఇచ్చి ఖాళీ చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కుందేరు వాగులో ఉన్న చెట్ల వేలం పై సంబంధిత డ్రైనేజీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఆరా తీశారు. చెట్ల వేలంను త్వరితగతిన పూర్తి చేసి వాటిని తొలగించాలని ఆయన ఆదేశించారు. వేలం ద్వారా వచ్చిన నిధులను కాలువ మరమ్మత్తులకు ఖర్చు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో కుందేరు వాగు ఆక్రమణల తొలగింపు చర్యలను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, డ్రైనేజ్ శాఖ ఇంజనీర్ మురళి కృష్ణ, బాపట్ల తహసిల్దార్ సలీమా, చీరాల తహసీల్దార్ గోపికృష్ణ, చిన్నగంజాం తాసిల్దార్ ప్రభాకర్ రావు, వేటపాలెం తాసిల్దార్ శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో మైనారిటీలకు అన్యాయం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** వైసిపి పాలనలో మైనారిటీలకు తీవ్ర అన్యాయం జరిగిందని మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం ప్రత్తిపాటి నివాసంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వేటపాలెం సుభానితో పాటు 50మంది మైనారిటీ నాయకులు ప్రత్తిపాటి సమక్షంలో టిడిపిలో చేరారు. వారిని ప్రత్తిపాటి పార్టీ కండువాల కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు గతంలో మైనారిటీల కోసం అమలుచేసిన పథకాలను జగన్ రద్దు చేశారని అన్నారు. ముస్లిం మైనారిటీలను జగన్ నమ్మించి మోసం చేశారని, అధికారంలో ఉండికూడా వైసిపి వారిని మోసం చేసిందన్నారు. మైనారిటీల సంక్షేమానికి ఖర్చు చేయవలసిన నిధులన్నీ జగన్ సర్కార్ నవరత్నాల పథకాలకు మళ్లించి వారికి తీరని అన్యాయం చేసిందన్నారు. ఆఖరికి వక్ఫ్ భూములను కూడా వైసిపి నేతలు ఆక్రమించుకున్నా జగన్మోహన్‌రెడ్డి పట్టించుకోలేదన్నారు. ముస్లింల హక్కులను కాపాడటంతో కూటమి ప్రభుత్వం రాజీ పడబోదని ప్రత్తిపాటి తెలిపారు. టిడిపిలో చేరిన మాజీ కౌన్సిలర్ వేటపాలెం సుభాని మాట్లాడుతూ తొలుత కాంగ్రెస్‌లో ఉన్న మేము అనంతరం వైసిపిలో చేరామని, ఆ పార్టీలో ఉన్నంతకాలం తమను నమ్ముకున్న మైనారిటి కుటుంబాలకు న్యాయం చేయలేకపోయామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ నెల్లూరి సధాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, ముల్లా కరిముల్లా, వేటపాలెం కరిముల్లా, వలపర్ల కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ పర్యాటకానికి ప్రాధాన్యత అవసరం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి



25, ప్రభాతవార్త : వర్సిటీలోని టూరిజం అండ్ హాస్పటాలిటి మేనేజ్‌మెంట్ విభాగం యుజిసి సహకారంతో రెండోరోజు సోషల్, ఎకనామిక్ ఇంపాక్ట్స్ ఆఫ్ రెస్పాన్సిబుల్ రూరల్ టూరిజం ఇన్ ఇండియా అనే అంశంపై జాతీయ వర్క్‌షాపు డైక్‌మన్ ఆడిటోరియంలో వర్క్‌షాప్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.పూర్ణచంద్రరావు ప్రారంభించారు. ఈ సదస్సులో మొదటి టెక్నికల్ సెషన్స్ లో టూరిజం ఎంపర్‌మెంట్ విత్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే అంశంపై వైజాగ్ నుంచి వచ్చిన రేగిడి గుణాదిత్య మాట్లాడతూ గ్రామీణ పర్యాటకాన్ని భారతదేశంలో అభివృద్ది చేయడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ ఏవిధంగా ఉపయోగపడుతుందో విత్ ప్రాక్టికల్ నాలెడ్జి గురించి క్లుప్తంగా వివరించారు. విశాఖపట్నం నుంచి విచ్చేసి డాక్టర్ రేగిడి మాణిభూషణ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో పాశత్య బుధ్ధిజం గ్రామీణ ప్రాంతంలో ఏ విధంగా గ్రామీణ పర్యాటకంగా ఉద్భ వించిందో పిపిటీ ద్వారా వివరించారు. అదేవిధంగా విశాఖ టూరిజం ఫౌండేషన్ తరుపున రేగిడి నిరజ కొన్ని షార్ట్ ఫిలిమ్స్ ఈ వర్క్‌షాప్‌లో ప్రదర్శించారు. ముంబై బిట్స్‌పిలాని స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జీనత్ భాను, గ్రామీణపర్యాటకంలో స్థిరమైన అభివృద్ధి అనే అంశంపై మాట్లాడుతూ గ్రామీణ పర్యాటకం స్థిరమైన అభివృద్ధి యొక్కప్రధాన లక్షణాల గురించి వివరించారు. తెలంగాణా గవర్నమెంట్ టూరిజం ఇండస్ట్రీ ఎక్స్‌పర్ట్ అయిన ఇమ్మడి గోవిందరాజు మాట్లాడుతూ టూరిజం ఇండస్ట్రీలో ఉన్న అవకాశాలు గ్రామీణ పర్యటకం ద్వారా ఎలా పొందాలో వివరిస్తూ టూరిజం ఇండస్ట్రీలో జాబ్ ఎక్స్‌పిరియన్స్ గురించి వివరించారు.

## ఘనంగా ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు

కొల్లిపర, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: మహాశివరాత్రి ఉత్సవాలు మండంలోని గ్రామాల్లో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లోభాగంగా శివాలయాల్లో వివిధ అభిషేకాలు నిర్వహించి శ్రీపార్వతీ పరమేశ్వర్లకు ఘనంగా పూజలు చేసారు. వల్లభాపురం, మున్నంగి, తూములూరు ,దావులూరు, హనుమాన్‌పాలెం, అన్నవరం, అత్తోట, చివలూరు, సిరిపురం, దంతలూరు గ్రామాల్లోని శివాలయాల్లో పండితులు తెల్లవారు జామునుంచే వివిధ అభిషేకాలు నిర్వహించి శివలింగాన్ని సుందరంగా తీర్చి దిద్దారు. మండల కేంద్రం కొల్లిపర శ్రీగంగా పార్వతీ సమేత శ్రీముక్త్వేశ్వరస్వామి దేవస్థానంలో పండితులు సుప్రభాతసేవ, అష్టోత్తర, గరికపూజ, ఏకాదశ రుద్రాభిషేకం తదితర పూజలు నిర్వహించారు.



## నేడే కోటప్పకొండ చరిత్ర ప్రదర్శన

**తెనాలి, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త) :** సుప్రసిద్ధశైవ క్షేత్రమైన కోటప్పకొండ స్థలపురాణ మహాత్యాన్ని మహాశివరాత్రి సందర్భంగా భక్తజన కోటి కోసం కోటప్పకొండలో బుధవారం రాత్రి ప్రదర్శిస్తున్నట్లుగా మా ఏపీ వ్యవస్థాపకులు సినీ దర్శకులు దిలీప్‌రాజా తెలిపారు. పెదరావూరు ఫిల్మ్ స్టూడియోలో మంగళ వారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో దిలీప్ రాజా మాట్లాడుతూ మా ఏపి నుండి నరేష్ దోనే, మణివరన్‌లను కోటప్ప కొండ వోటీటీ చిత్రంతో దర్శకులుగా పరిచయం చేస్తున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి రోజున కోటప్పకొండను దర్శించుకునే 15లక్షలకు పైగా భక్తుల కోస ప్రత్యేక స్క్రీన్లను ఏర్పాటు చేసి తెల్లవారు కోటప్పకొండ స్థలపురాణం యదార్ధ గాధను ప్రదర్శిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సమర్పణలో రూపొందిన కోటప్పకొండ ఓటీటీ చిత్రాన్ని దూరదర్శన్ సప్తగిరి శివరాత్రి రోజున రాత్రి 9గంటలకు ప్రసారం చేస్తుందని దిలీప్‌రాజా చెప్పారు. కోటప్పకొండ దేవస్థానం ఛైర్మన్ జమీందర్ శ్రీరామకృష్ణ కొండలరావు ప్రదర్శన ఏర్పాట్లను ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు సమర్పణలో రూపొందిన కోటప్పకొండ ఓటీటీ చిత్రాన్ని దూరదర్శన్ సప్తగిరి శివరాత్రి రోజున రాత్రి 9గంటలకు ప్రసారం చేస్తుందని దిలీప్‌రాజా చెప్పారు. కోటప్పకొండ దేవస్థానం ఛైర్మన్ జమీందర్ శ్రీరామకృష్ణ కొండలరావు ప్రదర్శన ఏర్పాట్లను ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో సమీక్షిస్తున్నారని తెలిపారు. కాగా కోటప్పకొండ వోటీటీ చిత్రాన్ని ఒక శాటిలైట్ ఛానల్లోను ముంబాయికి చెందిన వోటిటి జాగారం సందర్భంగా హిందీలో స్ట్రీమింగ్ చేస్తున్నట్లు వివరించారు. మహాశివరాత్రి కానుకగా అనుపమ ఆర్ట్స్ పతాకంపై నిర్మాత రావూరి సురేష్‌బాబు అందిస్తున్నారని చెప్పారు. ప్రముఖ జానపద నటుడు నరసింహారాజు ఇందులో పరమశివుడిగా నటించగా సినీనటుడు బస్టాప్ కోటేశ్వరరావు, మరో ముఖ్య పాత్రలో నటించారని తెలిపారు. కథ, మాటలు, స్క్రీన్‌ప్లే దర్శకత్వం నరేష్ దోనే, మణివరన్ తొలి ప్రయత్నాన్ని ప్రేక్షక భక్తులు ఆశీర్వదించాలని కోరారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సహాయ ఎన్నికల అధికారులు

**తెనాలి, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త) :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు వీలుగా పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్నికల సహాయ అధికారులు తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ, కమీషనర్ బి.శేషన్నలు మీడియాకు వివరించారు. ఈనెల 27వ తేదిన నిర్వహించనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై అధికారులు కసరత్తు చేస్తున్న నేపథ్యంలో మంగళవారం పట్టణంలోని ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సహాయ అధికారులు సందర్శించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ మీడియాతో మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు తెనాలి అర్బన్, రూరల్ ప్రాంతాలతో కలుపుకొని 26 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే బీఎల్‌ఓల ద్వారా ఓటర్ స్లిప్పులను ఇళ్ళకు పంపించడం జరిగిందన్నారు. ఒకవేళ స్లిప్పులు పొందని వారు పోలింగ్ కేంద్రాల వద్దకు వస్తే ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తద్వార ఓటరు యొక్క ఓటు వేసి కేంద్రం వివరాలను తెలియజేయడం జరుగుతుందన్నారు. ముందస్తుగా మెడికల్ క్యాంపు కూడా ఉంటుందన్నారు. ఎన్నికల సహాయ అధికారి మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్లన్నిటినీ పరిశీలించామని, లోటుపాట్లు లేకుండా చూస్తున్నామన్నారు. 26మధ్యాహ్నానికి ఏర్పాట్లు అన్ని పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## నందీశ్వరుని పూజిస్తే సర్వపాపహరణం

### -అర్చకస్వామి వడ్లమూడి గోపి

**పొన్నూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** నందీశ్వరుని పూజించడం ద్వారా సర్వపాపాలు హరింపబడుతాయని అర్చక స్వామి వడ్లమూడి గోపి చెప్పారు. మండల పరిధిలోని కట్టెంపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ సమేత సుందర మల్లికార్జునస్వామి వారి దేవాలయంలో మంగళవారం నందీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వామి మాట్లాడుతూ శివాలయంలో అడుగుపెట్టగానే పరమేశ్వరుని కంటే ముందు నందినే దర్శించుకొంటామన్నారు. తద్వారా మనలోని పాపాలు తొలగిపోవడమే కాకుండా మనస్సుకు ప్రశాంతత చేకూరుతుందన్నారు. కొందరు భక్తులు నంది రెండు కొమ్ముల మధ్య నుండి పరమేశ్వరుని దర్శించుకొంటారని, తద్వారా పరమేశ్వరుని చెవిలో తమ అభీష్టాలను చెప్పుకొంటారన్నారు. పరమేశ్వరునికి ద్వారపాలకుడు కాబట్టే ఆయనకు ప్రాముఖ్యత లభించిందన్నారు. ప్రతి ఒక్కరూ నందీశ్వరుని పూజించి ఆయన ఆశీస్సులను అందుకోవాలని అర్చకస్వామి కోరారు. తొలుత అర్చకస్వాములు నందీశ్వరుని వివిధ రకాల పూలతో అలంకరించారు. అనంతరం పూజాధికార్యక్రమాలు నిర్వహించారు. వివిధ రకాలైన హారతులను నందీశ్వరునికి అర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి గోపి, పొత్తూరి వాసు, దేవాలయం కమిటి ఛైర్మన్ వడాలశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శి వేంపాటి శంకర్, కుమారస్వామి దంపతులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలపాటికి ఓటు అభివృద్ధికి రూటు

### -గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు తూర్పు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** పట్టభద్రులు, ఉద్యోగులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు వేసే ఓటు అభివృద్ధికి రూటుగా మారుతుందని, గత ఎనిమిది నెల కాలంలోనే రాష్ట్రం ఐదేళ్ల విధ్వంసం నుంచి అభివృద్ధి వికాసం వైపు పయనిస్తోందని, దీన్ని కొనసాగింపుగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపించుకోవాలని పట్టభద్రులను గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కూటమి బలపరిచిన ఆలపాటి రాజా పోటీ చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ మనసారా ఆశీర్వదించాలని కోరారు. మంగళవారం గుంటూరులో మాజీ మంత్రి ఆలపాటి రాజా, జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పట్టభద్రులు, ఉద్యోగుల భవిత భద్రంగా ఉండాలంటే కూటమి ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలవాలని, శాసనమండలిలో ఆలపాటి రాజా ద్వారా ప్రజా గళాన్ని వినిపించుకోవాలని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక పీఎం నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో కనీవినీ ఎరుగని ప్రగతి కనిపిస్తోందని చెప్పారు. గత ఐదేళ్లలో ఏపీ రాజధాని ఏమిటని అడిగితే గూగుల్ కూడా సమాధానం చెప్పలేని పరిస్థితి ఉందని, ప్రస్తుతం ఒకటో తరగతి విద్యార్థిని అడిగినా అమరావతి అని ఠక్కున చెబుతున్నారని పేర్కొన్నారు. నూతన పారిశ్రామిక విధానం ద్వారా రాష్ట్రంలో ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేసేందుకు సీఎం చంద్రబాబు ప్రణాళిక రూపొందించారని, ఇవన్నీ రానున్న భవిష్యత్తును బంగారుమయంగా చేయబోతున్నాయని అన్నారు. విద్యావంతులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు గుంటూరు, కృష్ణా జిల్లాలపై పట్టు ఉందని, ఎక్కడ ఏ సమస్య వచ్చినా తాను ముందుంటారని చెప్పారు. విద్యావంతులు ఆలోచనాత్మకంగా ఓటు వేయాలని, పెద్దల సభకు వివేకమున్న ఆలపాటి వంటి వారిని పంపించాలని విన్నవించారు.

## ఏపిఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావును కలసిన పాతూరి నాగభూషణం సోదరులు

**మంగళగిరి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** మంగళగిరి ఆటోనగర్‌ని ఏపిఎంఎస్ఐడి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావును ఆయన కార్యాయంలో ఏపి బిజెపి స్టేట్ మీడియా ఇన్‌చార్జ్. మాజీ గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ పాతూరి నాగభూషణం మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో మౌలికమైన ఆరోగ్య సదుపాయాలను పౌరులందరికి అందిండం కోసం అమలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించుకున్నారు.



## నగర శివారుప్రాంతాల అభివృద్ధికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

### -నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు కొర్పొరేషన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** గుంటూరు నగర శివారు ప్రాంతాల అభివృద్ధికి ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రధానంగా మోలిక వసతులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ స్పష్టం చేశారు. మంగళవారం అడవితక్కెల్లపాడు రాజీవ్ గృహకల్ప సముదాయం, స్వర్ణభారతి నగర్, అశోక్ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అడవితక్కెళ్ళపాడు రాజీవ్ గృహకల్ప ప్రాంతాన్ని పరిశీలించి, పారిశుధ్య పనులపై స్థానికుల ఫిర్యాదు మేరకు మెరుగైన చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. త్రాగునీటి సరఫరా, డ్రైన్ల సమస్యలపై ఇంజినీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అశోక్ నగర్ లో పలు అభివృద్ధి పనులను పరిశీలించి, పనులు జరిగే సమయంలో తప్పనిసరిగా ఎమినిటి కార్యదర్శులు అక్కడే ఉండి నిర్దేశిత ప్రమాణాలకు తగిన విధంగా పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలన్నారు. అనంతరం ఆర్టీఓ కార్యాలయం దగ్గర అన్న క్యాంటీన్ ని పరిశీలించి, క్యాంటీన్ లో త్రాగునీటి సరఫరాపై ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతి రోజు డిమాండ్ కి అనుగుణంగా ఆహారం అందుబాటులో ఉంచాలని అక్షయపాత్ర ప్రతినిధులను ఆదేశించారు. పర్యటనలో డిఈఈ శ్రీనివాస్, ఆర్ఓ రవికిరణ్ రెడ్డి, ఏసిపి రెహ్మాన్, ఏఈలు, టిపిఎస్ లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు



## ఫిజిక్స్ విభాగంలో జాతీయ సదస్సు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** వర్సిటీలోని ఫిజక్స్ విభాగంలో రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సు కన్వీనర్ ఆచార్య సిహెచ్ లింగరాజు తెలిపారు. ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ అడ్వాన్సెస్ ఇన్ మల్టి ఫంక్షనల్ మెటీరియల్స్ అనే అంశంపై మార్చి 20, 21తేదీల్లో సదస్సు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సదస్సు బ్రోచర్లను మంగళవారం ఇన్‌చార్జ్ విసి ఆచార్య కె.గంగాధరరావు, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం లు ఆవిష్కరించారు. ఈ సందర్భంలో ఇన్‌చార్జ్ ఓఎస్‌డి ఆచార్య రవి కుమార్, ఆచార్య నాగరాజు, ఆచార్య సంధ్య కోలే, ఆచార్య వి.రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




ప్రభాత వార్త

**స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

బాపట్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్, పల్నాడు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, రేపల్లె ఆర్‌సి ఇన్‌చార్జి, ప్రత్తిపాడు ఆర్‌సి ఇన్‌చార్జి, అమరావతిక్రైం, క్రోసూరు, అచ్చంపేట, పెదనందిపాడు, కాకుమాను, మేడికొండూరు, ఫిరంగిపురం, తాడికొండ.

గుంటూరు యూనిట్ కార్యాలయంలో 7-3-2025న జరిగే ఇంటర్వ్యూలకు ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో సంప్రదించగలరు.

'వార్త' యూనిట్ కార్యాలయము
NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు.
ఫోన్ :8978645935

26-2Pg5.qxd:26-2Pg5.qxd 01/01/01 8:11 AM Page 1



# అసెంబ్లీని కుదిపిన 'కాగ్' నివేదిక




## లిక్కర్ కుంభకోణంలో ప్రభుత్వానికి రూ. 2002.68 కోట్ల నష్టం : కాగ్

## ఢిల్లీ ఎక్సైజ్ నిబంధనల్లో ఎన్నో లొసుగులు

## మద్యం షాపుల అనుమతుల్లో భారీగా అవకతవకలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** ఢిల్లీలో జరిగిన మద్యం పాలసీ కుంభకోణం వల్ల రాష్ట్రప్రభుత్వానికి 2002.68 కోట్ల నష్టం కలిగిందని బిజెపి నేతలు అసెంబ్లీలో ప్రకటించారు. కాగ్ నివేదికను ఢిల్లీ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తర్వాత ఈ నివేదికలపై జరిగిన చర్చల్లో సభ్యులు ఆప్ అవినీతికి అంతులేకుండా పోయిందంటూ ఆరోపించారు. ఈ లిక్కర్ పాలసీ కుంభకోణంలో మాజీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్, డిప్యూటి సిఎం మనిశ్ సిసోడియాలను జైలుకు పంపించింది. ఈసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమికి ఈ మద్యంపాలసీ అవినీతి కూడా ఒకకారణం అయిందని చెప్పవచ్చు. పెద్ద ఎత్తున ఆప్ సభ్యుల నిరసన నినాదాల మధ్య అసెంబ్లీలో కాగ్ నివేదికను ప్రవేశపెట్టారు. నిరసన నినాదాలను మిన్నంటి చేయడంతో 15 మంది ఆప్ ఎమ్మెల్యేలను స్పీకర్ విజేందర్‌గుప్తా సస్పెండ్‌చేసారు. కాగ్ నివేదికలో వివిధ ఉపఖాతాలపరంగా ప్రభుత్వానికి విపరీతమైన నష్టం తెచ్చారని భారీ మొత్తంలో ఒకేసారి 941.53 కోట్లు వాటిల్లిందని అన్నారు. ధృవీకరించని ప్రాంతాల్లో మద్యం షాపులు తెరిచేందుకు అనుమతిలేదు. అంతేకాకుండా అధికారికంగా మద్యం షాపులు ఇచ్చేందుకు ఎలాంటి చట్టపరమైన అనుమతులు లేవు. అయినా కూడా వాటిని నిర్వహించుకునేందుకు అనుమతించారు. అలాగే 19 జోన్లలో మద్యం షాపులకు టెండర్లు విడుదలచేయలేదు. దీనివల్ల 890.15 కోట్లు నష్టం వచ్చినట్లు కాగ్ స్పష్టంచేసింది. దీనివల్ల ఈప్రాంతాలనుంచి ఎలాంటి అబ్కారీ ఆదాయం లేకుండాపోయింది. ఇందుకు ప్రత్యామ్నాయ రాబడి ఏర్పాట్లుకూడా చేయలేదు. అలాగే కొవిడ్-19 పేరిట లైసెన్సులు రద్దుచేసింది. దీనివల్లకూడా 144 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందని, సక్రమ వసూళ్లు లేకపోవడం వల్ల కూడా 27 కోట్లు నష్టం వచ్చిందని జోనల్ లైసెన్సులకు ధరావత్తు వసూలుచేయకపోవడం వల్ల కూడా నష్టం వాటిల్లింది. మొత్తంగాచూస్తే 2002.68 కోట్లునష్టం వాటిల్లిందన్న కాగ్ నివేదికలను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఢిల్లీ ఎక్సైజ్ నిబంధనలకు సంబంధించి 35వ నిబంధనను ఎక్సైజ్ అధికారులు అమలుచేయలేదని, విభిన్న కేటగిరీలకు సంబంధించి ఒకటికిమించి లైసెన్సులు జారీపై ఉన్న నిషేధం అమలుచేయలేదు. హోల్‌సేలర్, రిటైలర్, హెచ్‌సిఆర్ అంటే హోటల్, క్లబ్, రెస్టారెంట్లు వంటి వాటికి ఇచ్చేసారి దీనివల్ల కొందరికి అనుచిత లబ్ధిచేకూర్చినట్లయింది. హోల్‌సేలర్ మార్జిన్‌ను ఐదునుంచి 12శాతానికి పెంచారని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా అవినీతిని నిర్ధారించింది. 12శాతం కమిషన్‌లో 50శాతం ఆప్ నేతలకు కిక్‌బాక్స్‌గా వెళ్లాయి. మార్జిన్‌ను పెంచడంద్వారా ఈ కిక్‌బ్యాక్‌లు పొందారన్నారు. దీనివల్ల వెండార్లు నాణ్యతలేని నాసరికం మద్యం విక్రయించేందుకు వీలు కల్పించారని కాగ్ అభిప్రాయపడింది. స్థానిక రవాణాఖర్చులు కూడా భరించేటట్లు ఒప్పందంచేసినట్లు తేల్చారు. స్థానిక రవాణా ఛార్జిలకు మేలు చేయాలని పంపిణీదారు మార్జిన్‌ను పెంచారని, క్వాలిటీ తనిఖీచేసే ల్యాబ్‌లు కూడా అమలులోకి రాలేదని కాగ్ నిర్ధారించింది. ధరల్లో గుత్తాధిపత్యం, సిండికేటిజం పెంచేసారని ఆరోపించింది. కేవలం ముగ్గురేముగ్గురు హోల్‌సేలర్లు 70శాతం ఢిల్లీలో మద్యం విక్రయానికి అనుమతులు సాధించారని 367 బ్రాండ్ల స్వదేశీతయారీ విదేశీ మద్యంను 13 హోల్‌సేల్ లైసెన్సుదారులకే సరఫరా అనుమతులిచ్చారన్నారు. ఇండోస్పిరిట్ 76, మహాదేవ్ లిక్కర్స్ 71, బ్రిండ్‌కో 45 బ్రాండ్లు సరఫరాచేసాయని, ఈముగ్గురు హోల్‌సేలర్లు 71.70 శాతం ఢిల్లీలో విక్రయాల వాటాతో ఉన్నట్లు తేలింది.



## మాజీ సిఎం సహా 15 మంది

# ఆప్ ఎమ్మెల్యేల సస్పెన్షన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** మాజీ ముఖ్యమంత్రి అతిశి మర్లేనాతోపాటు ఆమ్ ఆద్మీపార్టీకి చెందిన 15 మంది ఎమ్మెల్యేలను ఢిల్లీఅసెంబ్లీనుంచి సస్పెండ్ చేసారు. బిజెపి సభ్యులకు ఆప్ ఎమ్మెల్యేలకు మధ్య జరిగిన వాగ్వాదంలో వీరు అనుచితంగా సభలో వ్యవహరించారని ప్రవేశపెట్టిన తీర్మానంపై ఎమ్మెల్యేలను సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ విజేందర్‌గుప్తా తెలిపారు. సీనియర్ ఆప్ నాయకుడు గోపాల్ రాయ్ కూడా వీరిలో ఒకరు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కాగ్ నివేదికపై చర్చను ప్రవేశపెడుతున్న క్రమంలోనే ఆప్ సభ్యులకు, బిజెపి ఎమ్మెల్యే మధ్య తీవ్రస్థాయిలో వాగ్యుద్ధమే నడిచింది. ఆప్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ తర్వాత సభను మరో రెండురోజులపాటు పొడిగించారు. ఆప్ ప్రభుత్వ హయాంలో కనీసం 12కిపైగా అవినీతి ఆరోపణలు ఉన్నట్లు తేల్చారు. అలాగే ఆర్థికపరమైన అవకతవకలకు పాల్పడినట్లు ఢిల్లీ అసెంబ్లీలో ఆర్థికమంత్రి వెల్లడించారు. అలాగే శీష్‌మహల్ ఆధునీకరణలో కూడా భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ఢిల్లీ అసెంబ్లీలో చేసిన ప్రసంగం నుంచే ఈ నిరసనలు ప్రారంభం అయ్యాయి. ఆప్ ఎమ్మెల్యేలు జైభీమ్ నినాదాలుచేస్తూ నిరసనలు తెలిపారు. డాక్టర్ అంబేద్కర్, భగత్ సింగ్ ఫోటోలు కొత్త సిఎం కార్యాలయంలో తొలగించడంపై ఆప్ ఎమ్మెల్యేలు తీవ్ర నిరసన తెలిపారు. ఈ ఫోటోల స్థానంలో ప్రధాని నరేంద్రమోడీ ఫోటోలు ఏర్పాటుచేసినట్లు వారు అభ్యంతరం వ్యక్తం చేసారు. ఆప్ అవాస్తవాలు చెపుతోందంటూ బిజెపి ఈ ఆరోపణలు కొట్టివేసింది. బిజెపి సిఎం గుప్తా కార్యాలయం విడియోలను కూడా విడుదలచేసింది. ముఖ్యమంత్రి డెస్క్ వెనుకభాగంలోనే ఆప్ పరిపాలనలో ఈ ఫోటోలు ఉన్నాయని, వాటిని ఇపుడు సైడ్ వాల్స్‌కు మార్చామని వాటిస్థానంలో మహాత్మాగాంధీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ ఫోటోలు ఉంచామని ప్రకటించింది. ఈ ఫోటోలను యధాస్థానంలో ఉంచేంతవరకూ తమ ఆందోళన కొనసాగుతుందని మాజీ సిఎం అతిశి మండిపడ్డారు.

గతపదేళ్ల పాలనలో జరిగిన అవినీతిని బయటపెడతామని, కాగ్ నివేదికల అవినీతిని ప్రజలకు తెలియజేస్తామన్న భయాలతోనే ఆప్ ఈ విధంగా వ్యవహరిస్తున్నదంటూ డిప్యూటి సిఎం పర్వేష్‌సింగ్ వర్మ, ఢిల్లీ పర్యావరణ మంత్రి మంజీందర్‌సిర్సాలు ఆరోపించారు. కాగ్‌కు సంబంధించిన మొత్తం 14 నివేదికలు బయటపెడతామన్న భయంతోనే అనవసర విమర్శలుచేస్తున్నారని, వారి నిరసనలకు అర్థంలేదని విమర్శించారు.



## 30 యేళ్లలో 299 మందిపై

# అత్యాచారం

### ఫ్రాన్స్‌లో ఓ వైద్యుడి నిర్వాకం

**పారిస్, ఫిబ్రవరి 25:** అమూల్యమైన వైద్య వృత్తిలోఉంటూ ఒకవైద్యుడు అత్యంత క్రూరంగా వ్యవహరించాడు. తనవదనదకు వచ్చే రోగులకు వైద్యంచేయాల్సిందిపోయి వారిపై అత్యాచారాలకు పాల్పడ్డాడు. మూడు దశాబ్దాల్లో ఏకంగా 299 మంది రోగులపై లైంగిక హింసకు పాల్పడినట్లు తేలింది. వీరిలో ఎక్కువమంది చిన్నారులే కావడం మరింత విచారకరం. ఫ్రాన్స్‌లో ఆలస్యంగా వెలుగుచూసిన ఈకేసులో నిందితుడైన 74 ఏళ్ల జోయెల్ లి స్కోర్నెక్‌పై విచారణసాగుతోంది. ఫ్రాన్స్‌లోని బ్రిటానీ ప్రాంతంలో నిందితుడు జోయెల్ ఆసుపత్రి సర్జన్‌గా ఉండేవాడు. 30 ఏళ్లపాటు తనవద్దకు వచ్చేరోగులపై ఆతడు ఈ దారుణాలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. వారు మత్తులో ఉండగానే లైంగిక దాడిచేసాడు. 2017లో ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. తన పొరుగింట్లోని ఒక ఆరేళ్ల చిన్నారిపై అసభ్యంగా ప్రవర్తించడంతో జోయెల్‌పై కేసు నమోదయింది. ఈ కేసు దర్యాప్తునిమిత్తం పోలీసులు ఆతడి ఇంట్లో సోదాలుచేస్తే ఏకంగా మూడు లక్షలకు పైగా ఫోటోలు లభించాయి. 650కిపైగా అశ్లీల విడియోలు ఉన్నాయి. నిందితుడి మానసిక ప్రవర్తనపై పోలీసులు నివ్వెరపోయారు. అందరి వివరాలను తనడైరీలో నోట్‌చేసుకునేవాడు. 2020లో కోర్టుజోయెల్‌ను దోషిగా తేల్చి 15 ఏళ్లజైలుశిక్ష విధించింది. ఈకేసు మరింతలోతుగా దర్యాప్తుచేస్తే ఆతడి పాపాల చిట్టా బయటపడింది. దర్యాప్తు నివేదికను చూస్తే 1989 నుంచి 2014 మధ్యలో 158 మంది అబ్బాయిలు, 141 మంది అమ్మాయిలపై ఆతడు అత్యాచారానికి పాల్పడినట్లు న్యాయస్థానంలో తెలిపాడు. వీరిలో అత్యధికులు చిన్నారులేనన్నాడు. నేను చాలా క్రూరమైన పనులుచేసా. నా చర్యలకు పూర్తి బాధ్యత వహిస్తున్నా అని జోయెల్ అంగీకరించాడు. ప్రస్తుతం విచారణసాగుతోంది. దోషిగా తేలిస్తే 20 ఏళ్ల శిక్షపడే అవకాశం ఉంది.

## సిబ్బంది భుజంపై చేయివేసినందుకు మంత్రిపదవికి రాజీనామా

**వెల్లింగ్టన్, ఫిబ్రవరి 25:** తన మంత్రిపదవికి రాజీనామాచేసినట్లు న్యూజిలాండ్ నాయకుడు ఆండ్రూ బేలీ తెలిపారు. ఒక చర్చలోభాగంగా సిబ్బంది భుజంపై చేయివేసినందుకు ఆయన పదవి ఊడింది. ఆ సమయంలో తన ప్రవర్తన అహంకారపూరితమైనదేనని బేలీ అంగీకరించారు. అలాప్రవర్తించినందుకు క్షమించండి. చర్చల్లో మునిగిపోయి సిబ్బంది భుజంపై చేయివేసాను. అది సరైంది కాదు ఈ వ్యవహారంపై కేసు కూడా నమోదయిందని బేలీ మీడియాకు తెలిపారు. క్రిస్టఫర్ లక్సన్ నేతృత్వంలోని న్యూజిలాండ్‌ప్రభుత్వంలో వాణిజ్యమంత్రిగా బేలీ పనిచేసారు. ఈనెల 18వ తేదీ ఈఘటన జరిగింది. ఇప్పటికే ఆయన రాజీనామాను ఆమోదించినట్లు లక్సన్ తెలిపారు.

ఇక తాను మంత్రిపదవికి రాజీనామాచేసినా ఎంపిగా కొనసాగుతానని ఆండ్రూ వెల్లడించారు. ఇదిలా ఉంటే కొన్ని నెలల క్రితం కూడా అమర్యాదపూర్వకంగా వ్యవహరించినందుకు విమర్శలు ఎదుర్కొన్నారు. గత అక్టోబరులో జరిగిన ఒక కార్యక్రమానికి ఆయన తాగి వచ్చారని కించపరిచేలా మాట్లాడారని ఒక వర్కర్‌ఫిర్యాదుచేసారు. నామాటలను తప్పుగా అర్థంచేసుకున్నారని అన్నారు. ఆసమయంలో నేను తాగలేదని అంటూ ఈ నేత క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది.

# మరో భాషా యుద్ధానికి సిద్ధం



## తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్

**చెన్నై, ఫిబ్రవరి 25:** లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పందించారు. ఈ అంశం దక్షిణాది రాష్ట్రాలపై వేలాడుతున్న కత్తి అని వ్యాఖ్యానించారు. చెన్నైలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై చర్చించేందుకు మార్చి 5న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. జనాభాను నియంత్రించడం భారత్ ముందున్న అతిపెద్ద లక్ష్యం. ఇందులో తమిళనాడు విజయం సాధించింది. అయితే తక్కువ జనాభా ఉండడం వల్ల పార్లమెంట్ సీట్లు తగ్గే అవకాశంఉంది. ఈ పరిస్థితిని రాష్ట్రం ఎదుర్కొంటోంది. ఒకవేళ సీట్లు తగ్గితే 39 కాకుండా 31మంది ఎంపిలు మాత్రమే ఉంటారు అని పేర్కొన్నారు. జాతీయ విద్యావిధానంలో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు, కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ అంశాన్ని ఉద్దేశిస్తూ స్టాలిన్ మరోసారి మాట్లాడారు. మరో భాషా యుద్ధం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కాగా నూతన విద్యావిధానం ద్వారా హిందీని బలవంతంగా రుద్దుతున్నారంటూ రాష్ట్రానికి రావాల్సిన నిధులను నిలిపివేశారని గతంలో స్టాలిన్ ప్రభుత్వం ఆరోపించింది. భాషలను రాజకీయ కోణంలో చూడవద్దంటూ కేంద్రాన్ని కోరింది. తమిళనాడుతో పెట్టుకోవద్దంటూ స్టాలిన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఇటీవల స్పందించిన ప్రధాని మోడీ భారతీయ భాషల మధ్య మంటలె పెట్టొద్దంటూ హితబోధ చేశారు. దేశ భాషల మధ్య ఎన్నడూ వైరం లేదని అవన్నీ పరస్పరం చేయూతనందించుకుంటూ సుసంపన్నమయ్యాయని తెలిపారు.

# ఆరుగురిని హత్యచేసిన కిరాతకుడు



**తిరువనంతపురం, ఫిబ్రవరి 25:** కేరళలోని తిరువనంతపురం సబర్బన్ ప్రాంతంలో ఒక 23ఏళ్ల యువకుడు పోలీస్ స్టేషన్‌కు వచ్చి తాను ఆరుగురిని హత్యచేసానని చెప్పి లొంగిపోయిన ఉదంతం పోలీసులను ఆశ్చర్యపరిచింది. ఆఫన్ అనే ఈ యువకుడు మొత్తం తన తల్లి, బామ్మ, తన ప్రియురాలు, 13 ఏళ్ల తమ్ముడిని కూడా హత్యచేసినట్లు వెల్లడించారు. కేన్సర్‌రోగి అయిన తల్లిని కూడా దారుణంగా హత్యకు పూనుకున్నాడని ఆమెను ఆసుపత్రిలో చేర్చామని, ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. ఆఫన్ వెంజరమూడులో మూడు ఇళ్లకు వెళ్లాడు. ఈ ఇళ్లలోని వారినే దారుణంగా హత్య చేసాడు. తన తండ్రికి దుబాయిలో షాపు ఉందని, అయితే 75 లక్షలమేర అప్పులుచేసాడని, తానుకూడా ఈ అప్పుల్లో భాగం కావాల్సి వచ్చిందని, తనను ఎవ్వరూ ఆదుకునేందుకు కూడా ఇష్టపడలేదని చెప్పాడు. అయితే ఆతడి ప్రియురాలిని ఈ ఉదంతంలోకి ఎలా తెచ్చాడన్నదే పోలీసులకు అంతుబట్టడంలేదు. ముందు తన తల్లి, ప్రియురాలిపై దాడిచేసాడని, పదునైన ఆయుధంతో దాడికి దిగి తన 13 ఏళ్ల తమ్ముడిని కూడా సుత్తితో కొట్టి హత్యచేసాడన్నారు. ఇరుగుపొరుగు వాసులు మాట్లాడుతూ 23 ఏళ్ల ఈ యువకుడు ఎంతో మంచివాడిగా మెసిలేవాడని ఇంతటి క్రూరత్వం ఎలా వచ్చిందని ఆశ్చర్యపోతున్నారు.

ఆఫన్ ఇంటివద్దనే ఒక మహిళ టీషాపు నడుపుతోంది. ఆమెకు ఆఫన్ సోదరుడు అంటే ఎంతోప్రేమగా చూసుకునేది. ఈఉదంతం తెలిసి ఆమెకూడా ఆశ్చర్య పోయిందని పోలీ సులు తెలిపారు. తన ఇంటినుంచి వెళ్లిన తర్వాత ఆఫన్ తన మేనమామ ఇంటికివెళ్లి ఆతడితో పాటు ఆయన భార్యతో కూడా గొడవపడి ఇరువురినీ హత్య చేసాడు. తన బామ్మ ఇంటికి వెళ్లి అక్కడ ఆమెను కూడా పదునైన ఆయుధంతో చంపివేసాడు. ఆ తర్వాత వెంటనే వెంజరమూడు పోలీస్‌స్టేషన్‌కువెళ్లి లొంగిపోయాడని ప్రస్తుతం ఆతనిమానసిక పరిస్థితిని అంచనా వేస్తున్నామని, కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రులకు తరలించినట్లు విజంరాముడు పోలీసులు తెలిపారు.

## రష్యా-ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ సాధ్యమే

### ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్



**ప్యారిస్, ఫిబ్రవరి 25:** రష్యా-ఉక్రెయిన్ మధ్య పోరు ముగింపు దశకు చేరిందన్న సంకేతాలు బలంగా వెలువడుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమావేశం ముగిసిన తర్వాత ఫ్రాన్స్ అధినేత ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ 'ఫాక్స్ న్యూస్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తిర వ్యాఖ్యలు చేశారు. మరికొన్ని వారాల్లో రష్యా-ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ సాధ్యమేనని పేర్కొన్నారు. కానీ, ఇందుకోసం మాస్కో నుంచి బలమైన సెక్యూరిటీ గ్యారెంటీలు అవసరమని వెల్లడించారు. దీంతోపాటు చర్చలు సమయంలో క్రెమ్లిన్‌తో ట్రంప్‌సహా మిగిలిన నేతలు మొత్తం అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. '2014 నుంచి మనకు రష్యాతో ఓ కాల్పుల విరమణ ఒప్పందం ఉంది. దానిని ప్రతిసారి ఉల్లంఘించారు. ఏ శాంతి ఒప్పందంలోనైనా ఉక్రెయిన్ పూర్తిగా లొంగిపోకూడదు. పుతిన్ ఏ ఒప్పందానికైనా వెనుక సెక్యూరిటీ గ్యారెంటీలు అవసరం. ట్రంప్ రెండో విడత ఎంపికై శ్వేతసౌధంలో అడుగుపెట్టడమే కీలక మలుపు. కొన్ని వారాల్లో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ సాధ్యమని నమ్ముతున్నాను. మరో 30 మంది ఐరోపా నేతలు, మిత్రులతో చర్చలు జరిపాను. వారు కూడా ఉక్రెయిన్‌కు సెక్యూరిటీ గ్యారెంటీ విషయంలో సానుకూలంగా ఉన్నారు. బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌తో కలిసి ఆ ప్రాంతంలోకి దళాలను పంపడంపై పనిచేస్తున్నాం. అవి సరిహద్దుల్లోకి వెళ్లవు.. యుద్ధంలో పాల్గొనవు.. కానీ, ఒప్పందం ప్రకారం కొన్ని ప్రాంతాల్లో మాత్రం శాంతిని కొనసాగించడానికి అవి ఉంటాయి' అని మేక్రాన్ పేర్కొన్నారు. యుద్ధాన్ని వీలైంత వేగంగా ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఫ్రాన్స్ అధినేత మేక్రాన్ చర్చలు జరిపారు.

## వివేక్! మా మద్దతు నీకే..

### ప్రకటించిన ట్రంప్, ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 25:** భారత సంతతికి చెందిన అమెరికన్ వివేక్ రామస్వామి ఒహాయో గవర్నర్ అభ్యర్థిత్వానికి వేగంగా మద్దతు సమకూరుతోంది. తాజాగా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, డోజ్ సారథి ఎలాన్‌న మస్క్‌లు అతనికి అండగా నిలిచారు. రామస్వామి ఒహాయోను కచ్చితంగా ఉన్నతస్థానంలో ఉంచుతారని విశ్వాసం వ్యక్తం చేశారు.

ట్రంప్ ట్రూత్ సోషల్‌లో మంగళవారం స్పందిస్తూ.. 'గొప్ప రాష్ట్రమైన ఒమాయో గవర్నర్ పదవికి వివేక్ రామస్వామి పోటీ పడుతున్నారు. అతడు నాకు బాగా తెలుసు. ప్రత్యర్థిగా ఉన్నాను కూడా. రామస్వామిలో ఏదో ప్రత్యేకత ఉంది. కుర్రాడు, తెలివైనవాడు. మన దేశాన్ని నిజంగా ప్రేమించే చాలా మంచి వ్యక్తి వివేక్. అతడు ఒహాయోకు గొప్ప గవర్నర్ అవుతాడు. రాష్ట్రాన్ని ఎప్పుడూ వెనకపడనీయడు. నా సంపూర్ణ మద్దతు అతడికి ఉంది' అని పేర్కొన్నారు. మరోవైపు ఎలాన్ మస్క్ కూడా రామస్వామికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'గుడ్‌లక్, నీకు నా సంపూర్ణ మద్దతు ఉంటుంది' అని పేర్కొన్నాడు. దీనికి వివేక్ స్పందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. బయోటెక్ పారిశ్రామికవేత్త అయిన రామస్వామి 2024 అధ్యక్ష ఎన్నికల బరిలో దిగి అమెరికా దృష్టిని ఆకర్షించారు. కానీ, మధ్యలో వైదొలిగి ట్రంప్‌నకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఎన్నికలు ముగిసిన తర్వాత డోజ్ సంయుక్త సారథిగా ఆయన్ను ట్రంప్ ప్రకటించారు. కానీ, వివిధ కారణాలతో ఆ బాధ్యతలు స్వీకరించకుండా ఒహాయో గవర్నర్ పదవిపై ఆసక్తి కనబర్చాడు. తాజాగా తన అభ్యర్థిత్వాన్ని బహిరంగంగానే ప్రకటించారు. అపలాచియాకు చెందిన నల్లజాతి పారిశ్రామికవేత్త హీథర్ హిల్, వైద్యవిభాగం మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎమీ ఏక్టన్ (డెమోక్రాట్) గవర్నర్ పదవి బరిలో దిగుతున్నారు.

# కెనడా, మెక్సికోపై భారీగా అమెరికా సుంకాలు

## మార్చి 4 నుంచి అమలులోకి: ట్రంప్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 25:** అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వాములైన కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకాలు విధించే ఆర్డర్లపై ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే సంతకం చేసిన విషయం తెలిసిందే. ఈ సుంకాలు మార్చి 4నుంచి అమలులోకివస్తాయని తాజాగా ప్రకటిం చారు. ఇందులో ఎలాంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. వాస్తవానికి ఈ టారిఫ్‌లు ఈ నెల 4 నుంచే అమలు కావాల్సి ఉంది. మెక్సికో అధ్యక్షుడు క్లాడియా షీన్ బామ్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో అమెరికా అధ్యక్షుడితో చర్చలు జరిపిన తర్వాత ఇరుదేశాలపై విధించిన అదనపు సుంకాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ట్రంప్ మరో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకాలు చేశారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ ట్రంప్ ఈ ప్రకటన చేశారు. ఇన్నాళ్లు కెనడా, మెక్సికోలే కాకుండా చాలా దేశాలు తమపై అధిక సుంకాలు విధించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తాను ఆ దేశాలను తప్పుబట్టనని అయితే అందుకు అవకాశం ఇచ్చిన అమెరికా ప్రభుత్వా నిదే తప్పని అన్నారు. ఇకపై ప్రపంచ దేశాలపై తాము విధించే సుంకాలు కొనసాగుతాయని తెలిపారు. తమపై అధిక సుంకాలు విధించే వారి నుంచి టారిఫ్‌లు పొందడం సరైన చర్చే అని సమర్థించుకున్నారు. తన నిర్ణయాల ద్వారా అమెరికా మళ్లీ సుసంపన్న దేశంగా మారుతుం దని ఆశాభావం వ్యక్తం చేశారు.

అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తమ పొరుగు దేశాలైన మెక్సికో, కెనడాలతోపాటు చైనాపైనా సుంకాల కొరడా ఝుళిపించారు. దీర్ఘకాలిక మిత్రదేశాలైన కెనడా, మెక్సికోల నుంచి తాము దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25 శాతం చొప్పున, చైనా నుంచి వచ్చే అని ఉత్పత్తులపై 10 శాతం సుంకం విధిస్తూ ఆర్డర్లపై సంతకం చేశారు. అంతే కాకుండా వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాను సరి హద్దుల్లోనే కట్టడి చేయడంలో విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా కెనడా చేరాలని ట్రూడోకు చురకలు అంటించారు. దీంతో మెక్సికో, కెనడా..ప్రతీకార చర్యలకు దిగాయి.

అమెరికా ఉత్పత్తులపై తామూ 25 శాతం సుంకం విధించనున్నట్లు కెనడా ప్రధానమంత్రి జస్టిస్ ట్రూడో ప్రకటించారు. అయితే అమెరికా విధిస్తున్న టారిఫ్‌లు ద్రవ్యోల్బ ణాన్ని మరింత దిగజార్చే అవకాశం ఉందని.. ఉత్తర అమెరికా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. నిత్యావసరాల ధరలు మరింతపెరిగి, అమెరికన్ల కష్టాలు రెట్టిం పవ్వొచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామంతో అమెరికా ఆర్థిక వృద్ధి మందగించే అవకాశాలున్నాయని యేల్‌లోని బడ్జెట్ ల్యాబ్ విశ్లేషించింది.

## కెనడా వీసానిబంధనలు కఠినతరం

**టొరంటో, ఫిబ్రవరి 25:** కెనడా ప్రభుత్వం వలసదారుల నిబంధనల్లో సమూల మార్పులు తెచ్చింది. ఇమ్మిగ్రేషన్ అండ్‌రెఫ్యూజీ ప్రొటెక్షన్ రెగ్యులేషన్స్ పేరుతో రూపొందించిన ఈ నిబంధనలు జనవరి 31నుంచి అమలులోకి వచ్చాయి. వీటిద్వారా బోర్డర్ అధికారులకు మరిన్ని అధికారాలు వచ్చాయి. ఎలక్ట్రానిక్ ట్రావెల్ ఆథరైజేషన్స్ టెంపరరీ రెసిడెంట్ వీసా వంటి డాక్యుమెంట్లను రద్దుచేసే అధికారం బోర్డర్ అధికారులకు ఉంది. ఇతర దేశాలనుంచి కెనడాకు విద్య, ఉద్యోగాలు తాత్కాలిక బసకోసం వెళ్లేవారిపై మరీముఖ్యంగా భారతీయులపై ఈప్రభావం పడుతుంది. కెనడాలో సుమారు 4.5 లక్షలమందివరకూ భారతీయులు నివసిస్తున్న సంగతి తెలిసిందే. వివిధకారణాలు చూపించి ఇటిఎ, టిఆర్‌వి, వర్క్‌పర్మిట్, స్టడీ పర్మిట్లను కెనడా ఇమ్మిగ్రేషన్ సరిహద్దు అధికారులు రద్దుచేయవచ్చు. తప్పుడు సమాచారం ఇవ్వడం క్రిమినల్ రికార్డు ఉండటం వంటి కారణాలను చూపి రద్దుచేయవచ్చు. నిర్ణీత గడువు ముగిసిన తర్వాత కెనడా నుంచి తిరిగి వెళ్లిపోతానని వీసాదారు సంబంధిత అధికారికి నమ్మకం కలిగే విధంగా చెప్పలేకపోయినా ఆపర్మిట్‌ను రద్దుచేయవచ్చు. పర్మిట్లు రద్దయితే కెనడా నౌకాశ్రయాల్లోకి ప్రవేశించే అవకాశం ఉండదు. దీనితో ఇపుడు అమెరికా బిలియనీర్ ఎలాన్ మస్క్ కెనడా పౌరసత్వానికి ఎసరు తెచ్చిపెట్టింది. మస్క్ కెనడా పౌరసత్వం రద్దుచేయాలని 1.5 లక్షలమంది పార్లమెంటరీ పిటిషన్‌పై సంతకంచేసారు. డొనాల్డ్‌ట్రంప్‌నకు సలహాదారు డోజ్‌హెడ్‌గా ఉన్న మస్క్ కెనడా జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగాపనిచేసున్నారంటూ హౌస్‌ఆఫ్ కామన్స్‌లో పార్లమెంటరీ పిటిషన్ దాఖలుచేసారు. మస్క్ కెనడా పాస్‌పోర్టు,పౌరసత్వాన్ని వెంటనే రద్దుచేయాలని ప్రధాని జస్టిన్‌ట్రూడోను పిటిషన్‌లోకోరారు.

26-2Pg6exHMNWJQE.qxd:26-2Pg6exHMNWJQE.qxd 01/01/01 9:53 AM Page 1



# అనారోగ్యంతోనే బాలుడు మృతి

## - క్యూలైన్లో తొక్కిసలాట తప్పుడు ప్రచారం:టిటిడి



**తిరుమల,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనానికి కుటుంబసభ్యులతో వచ్చి, దర్శనానంతరం ఆలయంవెలుపల తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం స్వీకరించి బయటకు వస్తూ శనివారం సాయంత్రం అపస్మారకస్థితిలో వెళ్ళాడు. అక్కడ ఉన్న సిబ్బంది వెంటనే బాలుడ్ని తిరుమల అశ్వినీ ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు సలహాతో తిరుపతి స్విమ్స్ సూపర్స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించారు. స్విమ్స్ లో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. అయితే దురదృష్టవ శాత్తు బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. దీనిపై కొందరు సామాజిక మాధ్యమాల్లో, వైసిపి నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అన్నప్రసాదం క్యూలైన్లో తోపులాట కారణంగా బాలుడు క్రిందపడటంతోనే ఇలా జరిగిందని చెప్పడం బాధాకరమని టిటిడి తెలిపింది. అయితే కర్నాటక రాష్ట్రం మడికెరకు చెందిన మల్లేశ్ కుమారుడు మంజు నాథ్(07)బాలుడు దీర్ఘకాలంగా గుండె జబ్బుతో బాధపడు తున్నాడని, ఆరేళ్ళక్రిందటే గుండెకు చికిత్స చేసుకోవడం జరిగిందని టిటిడి వెల్లడించింది. వాస్తవాలు ఇలా ఉంటే కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేయడం పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి హెచ్చరించారు. అవాస్తవాలు ప్రచారం చేసి, భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ఎవరూ వ్యవహరించొద్దని విజ్ఞప్తి చేశారు.

# భక్తజనవల్లభునికి పట్టువస్త్రాల సమర్పణ



పట్టు వస్త్రాలను తీసుకొస్తున్న దేవాదాయశాఖ మంత్రి ఆనంరామానారాయణరెడ్డి కలెక్టర్, ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్ర దర్శనం భక్తజన వల్లభుని సుదర్శనం కోసం అన్ని ఏర్పాట్లు చేసామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రభుత్వం నుంచి స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను అందించారు. మొదట ఈ ఏడాది స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అందిస్తారని ప్రకటించారు. అయితే అనివార్యకారణాలతో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అందిస్తారని సోమవారం సమాచారం అందింది. దాంతోమంగళవారం ఆనం రామనారాయణరెడ్డి శ్మశానాధీశునికి అంగరంగ వైభవంగా పట్టు వస్త్రాలను అందించారు. మంత్రి రావటంతోనే జ్ఞాన ప్రసూనాంబ అతిధి గృహం ఎదురుగా ఉన్న బ్రహ్మగుడి నుంచి మేళ తాళాలు మంగళవాయిద్యాలతో అంగరంగ వైభవంగా అధికారులు, పాలకులు వెంటరాగా వేద పండి తుల వేద మంత్రాలతో ఆలయంలోనికి ప్రవేశించారు. అలంకార మండపం లో స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, కరుణాకర్గురుకుల్, సంబంధం గురుకుల్కు అందించారు. తరువాత స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయ దర్శనం చేసుకున్నారు. స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను అందించిన దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాము ఈ నెల 1న శ్రీకాళహస్తిలో ఏర్పాటు చేసిన సమీక్షల్లో కొందరు భక్తులకు వరాలిచ్చాము. వాటిని అమలు చేయటానికి జిల్లా కలెక్టర్, ఎస్పి, శ్రీకాళహస్తి ఆర్డిఓ, శ్రీకాళహస్తీశ్వరాలయం ఇఒ, ఇంజనీరింగ్ విభాగా నికి చెందిన ఇఇ, వారి సిబ్బంది పరుగులు తీసి అమలు చేసారన్నారు. వారిని అభినందించారు. ఇక ఇక్కడ ఏర్పాట్లు చేసామని చక్కటి ఏర్పాట్లు, చక్కటి లైటింగ్, పూల ముస్తాబులు ఏమిని వర్ణించనని మంత్రి అభినందించారు. ఇక సామాన్యభక్తునికి సుదర్శనం కోసం గతంలో ఎన్నడూలేని విధంగా ఈ సారి సామాన్యభక్తులకు ఉచిత దర్శనానికి ంరెండుక్యూలు ఏర్పాటు చేసామన్నారు. మహిళా భక్తులకు బుధవారం అమ్మవారి ఆలయం వద్ద జాకెట్, పసుపు కుంకుమ, గాజులు అందిస్తామన్నారు. వచ్చిన ప్రతి భక్తుడు సంతృప్తిగా సుదర్శనం, సత్వర దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేసి ఉన్నారని సుమారు లక్షన్నర మంది భక్తులు దర్శించుకుంటారని అంచనా వేస్తున్నామన్నారు. పూల ముస్తాబులు ఏర్పాట్లులో శాసనసభ్యుడు యువకుడు బొజ్జల వెంకటసుధీర్రెడ్డి సూపర్ అన్నారు. పట్టుబట్టి అభివృద్ధి పనులు చేయించారన్నారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్, ఆర్డిఓ భాను ప్రకాష్రెడ్డి, ఎస్పి హర్షవర్ధన్రాజు ఆలయ ఇఒ బాపిరెడ్డి సేవకమిటికి చెందిన రంగినేని చెంచయ్యానాయుడు, బిజెపి నాయకుడు కోలా ఆనంద్కుమార్, పట్టణ తెలుగుదేశం పార్టీఅధ్యక్షుడు జి.విజయకుమార్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక

## హైకోర్టులో బిజెపి నేత సుబ్రహ్మణ్యస్వామి పిల్

**విజయవాడ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో హింస జరిగిందంటూ ఏపీ హైకోర్టులో పిల్ వేసిన బీజేపి సీనియర్ నేత సుబ్రహ్మణ్యస్వామి తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికల సందర్భంగా దురదృష్టకరమైన సంఘటన జరిగింది. చాలా మందిని భయపెట్టడం దాడులు చేశారు. ఎన్నికలు జరుగుతున్న సమయంలో హింసను నివారించేందుకు తీవ్రమైన చర్యలు తీసుకోవాలని నేను పిల్ వేశాను. నేను వేసిన పిల్ మార్చి 12 కు విచారణకు వస్తుందని తిరుపతి ఘటనలో కేవలం ఎఫ్ఐఆర్లో మాత్రమే వేశారు. ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఈ విషయంపై కోర్టు చర్యలు తీసుకుంటే దేశవ్యాప్తంగా ఇదొక చట్టంగా మారుతుంది. మంచి విషయం ఎప్పుడు ఎవరు మాట్లాడినా పార్టీలకు అతీతంగా దానిని అంగీకరించాలి. నేను తీసుకునే నిర్ణయాలపై నా పార్టీ ఎప్పుడూ వ్యతిరేకించలేదని అన్నారు. ఇక అసెంబ్లీలో తక్కువమంది ఎమ్మెల్యేలు ఉన్నా వైఎస్సార్సీపీకి ప్రతిపక్షహోదా ఇవ్వాలి అని డిమాండ్ చేశారు సుబ్రహ్మణ్యస్వామి ప్రతిపక్షంలో ఒక్కటే పార్టీ ఉంది కాబట్టి ప్రతిపక్ష హోదా ఇవ్వడంలో తప్పులేదని పేర్కొన్నారు. మరోవైపు తిరుపతి లడ్డూ అంశం ముగిసిపోయింది. కల్తీలాంటి అంశాలు జరగకుండా ఉండేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించిందన్నారు. తిరుపతి లడ్డూ గురించి అబద్దాలు ప్రచారం చేయడం కూడా పెద్ద తప్పే అవుతుందన్నారు. తిరుపతి లడ్డూను కల్తీ చేయాలని నిజమైన భక్తులు ఎవరూ అనుకోరని తెలిపారు. బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి.

# జనసేన ఆవిర్భావ వేడుకలకు పార్లమెంట్ నియోజకవర్గాల సమన్వయకర్తలు

**విజయవాడ.ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** పిఠాపురంలో మార్చి 14వ తేదీన నిర్వహించబోయే జనసేన ఆవిర్భావ వేడుకల నిర్వహణలో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించినట్లు ఆ పార్టీ కార్యాలయం వెల్లడించింది. పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జులు, పి.ఓ.సి.లు, మండలాధ్యక్షులతో సమావేశాలు నిర్వహించి పార్టీ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేసే బాధ్యతను అప్పగించారు. శ్రీకాకుళం – కొరికన రవి కుమార్, విజయనగరం– లోకం నాగ మాధవి, విశాఖపట్నం– సిహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్, అనకాపల్లి– పంచకర్ల రమేశ్ బాబు , అరకు– వంపూరు గంగులయ్య, కాకినాడ– తుమ్మల రామస్వామి , రాజమండ్రి – యర్నాగుల శ్రీనివాసరావు , అమలాపురం – బండారు శ్రీనివాసరావు నరసాపురం – కొటికలపూడి గోవిందరావు, ఏలూరు – రెడ్డి అప్పల్నాయుడు, మచిలీపట్నం – బండి రామకృష్ణ, విజయవాడ – సామినేని ఉదయభాను, గుంటూరు – గాదె వెంకటేశ్వర రావు, బాపట్ల– శ్రీ వడ్రాణమ్ మార్కండేయబాబు, నరసరావుపేట– కిలారు రోశయ్య, ఒంగోలు –షేక్ రియాజ్, నెల్లూరు – వేములపాటి అజయ కుమార్, కడప – తాతంశెట్టి నాగేంద్ర, రాజంపేట– శ్రీ అతికారి కృష్ణ, కర్నూలు: శ్రీ చింతా సురేష్, నంద్యాల– శ్రీ నయుబ్ కమల్, అనంతపురం: శ్రీ టి.సి.వరుణ్, హిందూపురం– శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి, చిత్తూరు –డా.పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి – ఆరణి శ్రీనివాసులు పార్లమెంట్ నియోజక వర్గాల సమన్వయకర్తలుగా నియమితులయ్యారు.

# పెద్దల సభకు ప్రతిఫలం ఆశించని వారినే ఎన్నుకోండి

**ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్రప్రసాద్**



సమావేశంలో మాట్లాడుతున్న ఐలూ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్ర ప్రసాద్

**విజయవాడ,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త** రాబోయే ఎంఎల్సి ఎన్నికలలో కృష్ణా–గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ ఎన్నికలో విద్యారంగంలో నిష్ణాతుడైన, ప్రతిఫలం ఆశించని కెఎస్ లక్ష్మణరావునే తిరిగి ఎంఎల్సిగా ఎన్నుకుని పెద్దల సభకు ఉన్న గౌరవాన్ని కాపాడాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియర్ జాతీయ వర్కింట్ ప్రెసిడెంట్, సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ పిలుపిచ్చారు. గవర్నర్పేట లోని బాలోత్సవ భవన్లో ఐలూ అధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్ష్మణరావు శాసనమండలి సభ్యునిగా ఉన్న సయంలో ప్రభుత్వం ఇచ్చే ఇంటి స్థలాన్ని సైతం తిరస్కరించి పెద్ద మనిషిగా వ్యవహరించారన్నారు. పిడిఎఫ్(ప్రోగ్రెసివ్ డెమెక్రటిక్ ఫ్రంట్) ఎంఎల్సీలు ఎవ్వరూ కూడ ఇంత వరకు ప్రభుత్వం నుండి ఎటువంటి లబ్ధి పొంద లేదన్నారు. ఆయన వ్యక్తిగతంగా మచ్చలేని వ్యక్తి అని, విద్యారంగానికి బహుళ కృషి సల్పారన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ప్రజల తరపున తన వాణిని వినిపించడానికి లక్ష్మణరావును ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఐలు కృష్ణాజిల్లా గౌరవాధ్యక్షులు ఆలూరి సుధాకరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపర దుర్గా శ్రీనివాసరావులు మాట్లాడుతూ లక్ష్మణరావు శాసనమండలిలో ప్రజా పక్షాన అనేక సమస్యలను లేవనెత్తేవారని ఉద్ఘాటించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వంతో పోరాటం చేయడంలోకాని, సంప్రదింపులు చేయడంలో కాని ముందుండే వారన్నారు. ప్రజాసేవకు నిస్వార్థంగా అంకితమైన లక్ష్మణరావును తిరిగి ఎంఎల్సిగా గెలిపించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. సమావేశంలో ఐలూ నాయకులు వి.రాజారత్నం, సివి సుబ్రహ్మణ్యేశ్వరరావు, సప్పా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హంస, శుకవాహనాలపై సోమస్కందమూర్తి,జ్ఞానప్రసూనాం బ

(శ్రీకాళహస్తి ప్రభాతవార్త)

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం స్వామి అమ్మవార్లను పురవీధులలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. రోమాంచితమయ్యే వాయిద్యాల మోతతో ఉత్సవాలు సాగాయి. ఉదయం ఆలయంలోని అలంకార మండపం నుంచి స్వామి అమ్మవార్లను చక్కగా ముస్తాబు చేసి ఊరేగింపుపకు పంపారు. ముందు నందీశ్వరుడు సాగుతుండగా వెనుక ఎలుకవాహనంపై వినాయకుడు, నెమలి వాహనంపై వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి రాగా, హంసవాహనంపై సోమస్కంద మూర్తి, చిలుక వాహనంపై దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సారి ఉత్సవాలు ప్రత్యేక వాయిద్యాలతో ఆకట్టుకున్నాయి. అక్కడ నుంచి వాహనాల మండపంలోకి తెచ్చి వాహనాలపై ప్రతిష్ఠించి పట్టణంలోని తేరువీధి, నెహ్రూవీధి, సినిమావీధి, నగరివీధి, బజారువీధిల గుండా ఊరేగించారు. ఈ ఉత్సవాలతో పాటు ఆలయ ఉత్సవాల ఇన్చార్జి లోకేష్బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ లోకేష్బాబు ఉభయ దారులు, దఫేదార్లు రాజ హాజర య్యారు. ఉత్సవం పట్టణంలో సుమారు రెండు గంటల పాటు సాగింది. స్వామి అమ్మవార్లను చూడడానికి భక్తులు హాజరయ్యారు.

# విజయవాడ పాస్పోర్ట్ సేవాకేంద్రంలో అదనంగా 100 పాస్పోర్టు స్లాట్ల పెంపు

**విజయవాడ,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ లోని పాస్పోర్టు సేవా కేంద్రంలో నిత్యం 100 చొప్పు అదనపు అపాయింట్మెంట్స్ (స్లాట్)లు పెంచినట్లు ప్రాంతీయ పాస్పోర్టు అధికారి శివహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి, ఫిబ్రవరి నెలల మాదిరిగానే మార్చి నెలలో కూడ ప్రతి బుధవారం 250 అదనపు స్లాట్స్ కొనసాగిస్తామని పేర్కొన్నారు. ధరఖాస్తుదారులు

తాజా అపాయింట్మెంట్స్ ఇప్పటికే పొందిన అపాంయింట్మెట్ల రీ షెడ్యూలింగ్ను వెబ్సైట్లో పొందవచ్చని సూచించారు.

# అమరావతిలో శ్రీనివాస కళ్యాణం

## టిటిడి ఇఒ జె. శ్యామల రావు



**తిరుపతి,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో మార్చి 14న శ్రీనివాస కళ్యాణాన్ని నిర్వహిస్తున్నామని టిటిడి ఈవో జె. శ్యామల రావు తెలిపారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మంలతో కలసి మంగళవారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, అమరావతి సమీపంలోని వెంకటపాలెంలో ఉన్న టిటిడి శ్రీవేంకటేశ్వర ఆలయం ప్రాంగణంలో వైభవంగా శ్రీనివాస కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిష్టాత్మకంగా శ్రీనివాస కళ్యాణాన్ని చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు గడువులోపు పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు వారాలు గడువు ఉండడంతో టిటిడి అధికారులు క్షేత్రస్థాయిలో శాఖల వారీగా పనులు పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన భద్రత, భక్తులకు క్యూలైన్లు, కల్యాణం రోజున భక్తులు వీక్షించేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

అమరావతి పరిసర ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేసేందుకు వీలుగా సంబంధిత జిల్లా అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

కళా బృందాలు, ఆకట్టుకునేలా విద్యుత్, పుష్పాలంకరణలు, అన్నప్రసాదాలు పంపిణీ ఏర్పాట్లు చేయాలని కోరారు.

# యూట్యూబర్ శ్రీరెడ్డికి హైకోర్టులో ఊరట

**విజయవాడ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** యూట్యూబర్ శ్రీరెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాన్, మంత్రులు నారా లోకేశ్ వంగలపూడి అనిత, వారి కుటుంబ సభ్యులను దూషిస్తూ సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడంపై వివిధ పోలీసు స్టేషన్లలో నమోదు చేసిన ఆరు కేసులలో ముందస్తు బెయిలు కోసం నటి శ్రీరెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు విచారణ జరిపింది. విశాఖ పోలీసులు నమోదు చేసిన కేసులో షరతులతో ముందస్తు బెయిలు ఇచ్చింది. వారానికోసారి దర్యాప్తు అధికారి ముందు హాజరుకావాలని శ్రీరెడ్డికి స్పష్టంచేసింది. చిత్తూరు పోలీసులు పెట్టిన కేసులో ముందస్తు బెయిలు పిటిషన్కు విచారణార్హత లేదని స్పష్టంచేస్తూ పిటిషన్ను కొట్టేసింది. అనకా పల్లిలో నమోదైన కేసులో సహాయ పీపీ సాయిరోహిత్ వాదనలు వినిపిస్తూ శ్రీరెడ్డి అత్యంత అభ్యంతరకరమైన భాష వాడారన్నారు. న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి విచారణను వారం రోజులకు వాయిదా వేశారు.

# గవర్నర్ ప్రసంగంలో అన్నీ సత్యదూరాలే : వైఎస్సార్సీ

## - అభ్యంతరం తెలిపిన మంత్రి లోకేష్



**సచివాలయం,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** శాసనమండలి ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని మండలి చైర్మన్ మోషెన్రాజు తిరస్కరించారు. ఈ విషయంపై ప్రతిపక్ష వైకాపా సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ చైర్మన్సభను కొనసాగించారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించినప్పుడు ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం ఉంటుందని దయచేసి సభ్యులు అర్థం చేసుకోవాలని సూచించారు. దీంతో అధికార పక్ష సభ్యుడు తిరుమల నాయుడు కు గవర్నర్ ప్రసంగంపై మాట్లాడే అవకాశం కల్పించారు, ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇబ్బంది పడుతున్న రాష్ట్రాన్ని తీర్చిదిద్దే క్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ కార్యక్రమాలు రాష్ట్ర ప్రజల అభివృద్ధికిసూచికలగా గవర్నర్ తెలపటం పట్ల ధన్యవాదాలు తెలిపారు,. అనంతరం ఎమ్మెల్సీ అశోక్బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అప్పులోకి నెట్టిప్రజల మనోభావలు దెబ్బతీయడంతోపాటు ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని తెలిపారు. అందుకే ప్రజలు ఎన్డ్ఏ కూటమికి అధికారం ఇచ్చి గతప్రభు త్వానికి కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని సభ్యుల దృష్టికి తెచ్చారు. ఈ విషయాన్ని మర్చిపోయిన వైకాపా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రతి పక్ష హోదా అర్హత లేక పోయినా వైకాపా అధినేతకు ప్రతిపక్ష నాయకుడి హోదా కల్పించాలని డిమాండ్ చేయడం సరికాదని తెలిపారు. గవర్నర్ ప్రసంగంలో అన్ని సత్యదూరాలేనని అధికార పార్టీ రాసిన స్క్రిప్ట్లా ఉందని వైకాపా ఎమ్మెల్సీ టి. మాదవరావు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎక్కడ బడ్జెట్లో ప్రస్తావించకుండా అధికార ప్రభుత్వం గవర్నర్తో అన్ని తప్పిదాలు చదివించిందని వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధిని సృష్టిస్తామని ఊదరగొట్టారని వాటికిసంబంధించి ఎక్కడ ప్రస్తావివంచలేదని తెలిపారు. సూపర్సిక్స్ హామీల్లో భాగంగా 1మినహా ఏ ఒక్కటి అమలు జరగలేదని తెలిపారు. తల్లికి వందనం జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి ఎస్సీ,ఎస్టీ,బీసీలకు ఫించన్ పథకం వీటి గురించి గవర్నర్ కనీసం తెలియకుండాజాగ్రత్తలు తీసుకోవడం దారుణమన్నారు. కలిపి ఒకే పదకంగా బడ్జెట్లో గవర్నర్ ప్రసంగంద్వారా రాష్ట్రప్రజలను తప్పుదారి పట్టించారని విమర్శించారు.

## విశాఖ,విజయవాడలలో వృత్తి నైపుణ్యకేంద్రాలు

## - రూ.4 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

**విజయవాడ,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త ప్రతినిధి:** పట్టణ పేదల్లో వృత్తిపరమైన నైపుణ్యాలు పెంచి వారి జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా విశాఖ, విజయవాడలో ప్రయోగాత్మకంగా వృత్తి నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.4కోట్లు విడుదల చేసింది. ఒక్కో నగరానికి ప్రాథమికంగా రూ.2 కోట్ల చొప్పున కేటాయించింది. పట్టణాల్లో ఉంటున్న నిరుపేదల ఉపాధి కల్పనకు వారిలో వృత్తి నైపుణ్యాలు పెంచేలా కేంద్ర ప్రభుత్వం దీన్ దయాళ్ జన్ అజ్వీక యోజనను ప్రారంభించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో రెండు నగరాల్లో ఈ ప్రాజెక్టుల అమలుకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెపా్మ) పంపిన ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దశల వారీగా మిగతా నగరాలు, పట్టణాల్లో అమలు చేయనున్నారు. విశాఖ, విజయవాడలో నిరుపేదలను గుర్తించి వారిలో నైపుణ్యాభివృద్ధికి వీలుగా పలు కార్యక్రమాలుచేపట్టనున్నారు. ఆ తర్వాత ఉపాధి అవకాశాలు కల్పిస్తారు.

# రసవత్తరంగా శాసనసభ రెండవ రోజు సమావేశాలు



డిప్యూటీ స్పీకరు రఘురామ

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్ష వైకాంగ్రెస్ పార్టీ సభ్యులు హజరు కానప్పటికి ఏపీ అసెంబ్లీ సమావేశాలు రెండవ రోజు రసవత్తరంగా జరిగాయి. సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సందర్భంలో ఆముదాలవలస ఎంఎల్ఏ కూన రవికుమార్ మాట్లాడారు. ప్రతిపక్షంగా గుర్తించండని సభలో ప్లకార్డులు ప్రదర్శించటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయటమేనని ఆరోపించారు. ప్రతిపక్ష హోదా కోసం జగన్ ప్రవర్తించిన తీరు దారుణంగా ఉందని ఆయన ఆక్షేపించారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను ప్రారంభించిన ఆయన, గతంలో ఎప్పుడూ ఈ తరహాలో రాజకీయ పార్టీలేవీ ప్రవర్తించలేదని కూన వ్యాఖ్యానించారు. పార్లమెంటులో 44 సీట్లు మాత్రమే దక్కించుకున్న కాంగ్రెస్, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ కూడా పార్లమెంటుకు హాజరై ప్రజా సమస్యలపై చర్చలు చేశారని అన్నారు. గవర్నర్ ను ఎలా గౌరవించుకోవాలో తెలియకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రవర్తించారని ఆక్షేపించారు. ప్రజలు ఇచ్చిన సీట్లను కూడా గౌరవించకుండా ప్రజా సమస్యల్ని చర్చించకుండా కేవలం తన ప్రతిపక్ష హోదా కోసమే పోరాటం చేస్తున్నారని కూన రవికుమార్ ఆరోపించారు. జగన్ గురించి కాదు, గవర్నర్ ప్రసంగానికి ధన్య వాదాలు చెప్పమన్న డిప్యూటీ స్పీకరు రఘురామ శాసన సభ్యులు గౌతు శిరీష, సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి, మురళీకృష్ణ, బిజెపి శానసనభ్యులు విష్ణుకుమార్ రాజు గవర్నర్ ప్రసంగానికి ధన్య వాదాలు తెలపుతూనే నిన్న సభలో మాజీ సీఎం జగన్, వైకాంగ్రెస్ శాసనసభ్యుల ప్రవర్తనపై విరుచుకుని పడ్డారు. ఆ సమయంలో సభాపతి స్దానంలో ఉన్న ఉప సభాపతి రఘురామ కృష్ణరాజు (రఘురామా) మాట్లాడుతూ సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాల తెలపండి. జగన్ గురించి ఎందుకు సుదీర్ఘ ప్రసంగాలు ఎందుకంటూ చమత్కరించారు. చీరాల ఎంఎల్ఏ యాదవ్గారిని చూడండి క్లుప్తంగా గవర్నర్ ప్రసంగం గురించి మాట్లాడారు. ఎంఎల్ఏలు ఎంవీఎస్, శ్రావణి సభలో మాట్లాడారు. రఘురామ చిత్తూరు శాసనసభ్యుడు సభలో ప్రసంగిం చేందుకు సమావేశానికి జగన్గురించి ఎందుకుగాని, సమావేశానికి రాని జగన్మోహన రావుకు అవకాశం ఇస్తున్నట్లు వ్యాఖ్యానించారు.

# ఎస్బిఐ ఆధ్వర్యంలో వాకథాన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఆర్థిక అక్షరాస్యత వారంలో భాగంగా ఎస్బిఐ వాకథాన్ నిర్వహించింది. హైదరాబాద్లోని ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో మంగళవారం 2కె వాకథాన్" నిర్వహించింది. ఈ సందర్భంగా ఆర్బిఐ హైదరాబాద్ డిజిఎం టి జగదీష్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం గృహిణులను లక్ష్యంగా చేసుకుని ఆర్థిక ప్రణాళి, అలాగే శ్రామిక మహిళలకు పొదుపు, రిస్క్ నిర్వహణ, మహిళా వ్యవస్థాపకుల వృద్ధికి క్రెడిట్ పొందడం వంటివి చేపడతున్నట్లు చెప్పారు. బ్యాంకర్లు మహిళా కస్టమర్లలో ఆయా అంశాలపై మరింత అవగాహన కల్పించాలన్నారు.

అలాగు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తగిన నిర్ణయాలు తీసుకునేలా సన్నద్ధం చేయాలని తెలిపారు. హైదరాబాద్ సర్కిల్ సిజిఎం రాజేష్ కుమార్ మాట్లాడుతూ మహిళల యొక్క అత్యంత ప్రాముఖ్యత, స్థిరమైన ఆర్థిక వృద్ధికి వారి సహకారాన్ని గూర్చి వెల్లడించారు. స్త్రీ శక్తి యోజన, స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీలు మొదలైన పథకాల ద్వారా వారిని సాధికారత వైపు దృష్టి సారించే చూడాలన్నారు. ఈ వాకథాన్లో విశ్వవిద్యాలయ విద్యార్థులతోపాటు 400 మంది పాల్గొన్నారు.

# శివతత్వం సర్వ మానవకోటికి సదా అనుసరణీయం పిసిసి చీఫ్ మహేష్కుమార్గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** శివతత్వం సర్వ మానవకోటికి సదా అనుసరణీయమని లయకారుడు గరళం మింగి ప్రపంచాన్ని నిలిపిన రోజును భక్తి శ్రద్దలతో పండుగ చేసుకొనే ప్రజలందరికీ శివరాత్రి శుభాకాంక్షలు అని పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్గౌడ్ ఒక ప్రకటనలో తెలి పారు. ప్రజలం దరూ భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ పర్వదినాన భక్తులు చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని, పరివర్తనను కలిగిస్తాయని వివరించారు. భక్తిశ్రద్ధలతో శివరాత్రి పర్వదినాన్ని జరుపుకుంటున్న భక్తులందరికి ఈశ్వర కటాక్షం కలగాలని మనసారా కోరుకుంటున్నారు.

# ఉద్యోగులు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## -సెంట్రల్ ట్యాక్స్,కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి

**గుంటూరు విద్య,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** విధి నిర వ్వహణలో అవిశ్రాంతంగా పనిచేసే ఉద్యోగులకు క్రీడలు మేధాశక్తిని,సామర్థ్యాన్ని మరింత పెంచుతాయని కస్టమ్స్,సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి అన్నారు.బెంగళూరులో ఈనెల 21నుంచి 23వరకు జరిగిన 54వ అఖిల భారత రెవెన్యూ స్పోర్ట్స్ మీట్‌లో సర్ణ,రజిత పతకాలుసాధించి,గుంటూరుకు తిరిగి వచ్చిన క్రీడా ఉద్యోగులు పి.వెంకటాచలం,పి.వెంకటేశ్వర్లు కు మంగళవారం కన్నవారితోట లోని జీఎస్టీ భవన్‌లో అభినందన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఉద్యోగులు తమకు నచ్చిన



క్రీడల్లో పాల్గొని మరింత క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని కోరారు.తమ శాఖకు చెందిన సూపరింటెండెంట్ పి.వెంకటాచలం లాన్ టెన్నిస్ 50+ డబుల్స్‌లో స్వర్ణపతకం,40ప్లస్ సింగిల్స్ మరియు డబుల్స్ రెండు రజిత పతకాలు ట్యాక్స్ అసిస్టెంట్ పి.వేంకటేశ్వర్లు 100మీటర్ల పరుగు పందెంలో రజిత పతకం గెలుచుకొని గుంటూరు సెంట్రల్ జీఎస్టీ కమిషనరేట్ కు జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చారని కొనియాడారు.ఈ విజయాలు వారి అంకితభావం,కృషి,పట్టుదలకు నిదర్శనమన్నారు.ఒక పక్క ఉద్యోగంలో కొనసాగుతూ,మరోపక్క క్రీడల్లో రాణించడం అభినందనీయమన్నారు.ముమ్ముందు మరింతమంది ఉద్యోగులు క్రీడల్లో పాల్గొనాలని కమీషనర్ కోరారు.పతకాలు సాధించిన వెంకటాచలం,వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాఖాపరంగా కమీషనర్ అందిస్తున్న ప్రోత్సాహం,సహకారం తోడ్పాటు మరువలేని దన్నారు.అనంతరం కమీషనర్ ఇద్దరు విజేతలను పట్టు శాలువాలతో ఘనంగా సత్కరించి, ప్రశంసాపత్రాలు అందజేశారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్లు ఎం.నాగరాజు,బి.ఆనందరావు,సూపరింటెండెంట్లు గాదె శ్రీనివాసరెడ్డి, చిదేళ్ళ ఈశ్వరరావు,పూర్ణసాయి,కాకర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా చాటిన జిల్లా క్రీడాకారులు

గుంటూరు స్పోర్ట్స్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త : విజయవాడ క్లబ్‌లో గత 4రోజులుగా జరుగుతున్న రాష్ట్ర మాస్టర్స్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు వరుసగా మూడోసారి తమ సత్తా చాటారు.రాష్ట్ర నలుమూలల నుండి వందలాది క్రీడాకారులు పాల్గొనగా పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి.40+ ఉమెన్ విభాగంలో జాస్తి సౌజన్య,లంకా జాన్సీ జట్టు ఫైనల్స్‌లో వెస్ట్ గోదావరి జట్టుపై విజయం సాధించగా అలాగే 45+ మెన్ డబుల్స్ విభాగంలో రాము,సతీష్‌చంద్రలు ద్వితీయ స్థానంలో నిలిచారు.40+మిక్స్‌డ్ డబుల్స్‌లో కిరణ్‌రాజు,లంకా జాన్సీ ఫైనల్స్‌లో ఈస్ట్ గోదావరి జట్టుపై విజయం సాధించి ప్రథమస్థానంలో నిలిచారు.అలాగే పొనూరు రామకృష్ణ,కంచర్ల జాకబ్‌లు 60+ విభాగంలో ఫైనల్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించారు.60+ సింగిల్స్ విభాగంలో పొనూరు రామకృష్ణ ద్వితీయ సాధించడం విశేషం, గెలుపొందిన క్రీడాకారులకు రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి అంకమ్మచౌదరి,విజయనగరం ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు,విజయవాడ క్లబ్ చైర్మన్,సభ్యులు బహుమతులు అందజేశారు.గెలుపొందిన క్రీడాకారులు మార్చి నెలలో జరిగే నేషనల్ పోటీల్లో పాల్గొంటారన్నారు.మొత్తం 5విభాగాల్లో గెలుపొంది చాంపియన్ షిప్ కైవశం చేసుకున్న జిల్లా క్రీడాకారులు విజన్ ప్రొ.వేణు బ్యాడ్మింటన్ అకాడమీ లకోచ్‌లు హేమంత్,కిరణ్, వేణు,నవీన్,జితేంద్ర,ఖాదర్ మస్తాన్,వివేక్,రాజేష్‌లు అభినందించారు.జిల్లాకు గర్వకారణంగా కొనియాడారు...




# తిరునాళ్ళ ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

**పొన్నూరు, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి క్వారీ వద్ద వేంచేసియున్న శ్రీ బాలకోటేశ్వరస్వామి వారి తిరునాళ్ళ మహోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు పూర్తి చర్యలు చేపట్టారు. దేవాలయం వద్ద వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏర్పాట్లను ట్రైనీ ఐపిఎస్ దీక్ష మంగళవారం పరిశీలించారు. అధికారులతో సమావేశాలు నిర్వహించి పలు సూచనలు



చేశారు. తిరునాళ్ళ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు అంకితభావంతో, చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. సామాన్య భక్తులు, విఐపిలకు కల్పించాల్సిన వసతులు, ఏర్పాట్లు తదితర విషయాలపై అధికారులతో చర్చించారు. ట్రాఫిక్‌కు సంబంధించి తీసుకున్న చర్యలను వివరించారు. సమావేశంలో తహశీల్దార్ శ్రీనివాసశర్మ, కార్యనిర్వహణాధికారి రామకోటేశ్వరరావు, ఫెస్టివల్ ఆఫీసర్ తుల్లిమిల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

# ప్రశాంతంగా శివరాత్రి మహోత్సవాన్ని జరుపుకోవాలి

## -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళరమేష్‌బాబు

**పొన్నూరు, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో శివరాత్రి మహోత్సవాన్ని నిర్వహించుకోవాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు కోరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పురపాలక సంఘం తరపున చేపట్టాల్సిన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. గోవాడ వెళ్ళే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఇంటూరు రోడ్డులోని రహదారి వెంట ఉన్న చెత్తాచెదారాలను తొలగించడం జరిగిందన్నారు. అదేవిధంగా బ్లీచింగ్, సున్నం పిచికారి చేయడం జరిగిందన్నారు. పొన్నూరు పట్టణంలోని వివిధ



ఆయలాల వద్ద కూడా సానిటేషన్ డ్రైవ్ చేపట్టడం జరిగిందన్నారు. ఆలయాల వద్ద చెత్తా చెదారాలను శుభ్రపరచి సున్నం,బ్లీచింగ్ పిచికారి చేయాలని ప్రజారోగ్య సిబ్బందికి తగు సూచనలు చేసినట్లు చెప్పారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇత్తడి శ్రీనివాసులు తదితరులున్నారు.

# సబ్ డివిజన్‌లో నేటి నుండి సెక్షన్ 30, 144సెక్షన్ అమలు : డిఎస్పీ బి.జనార్ధనరావు

**తెనాలి, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త) :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ను దృష్టిలో ఉంచుకుని తెనాలి సబ్ డివిజన్ పరిధిలో ఈనెల 26వ తేది నుండి 28వ తేది వరకు సెక్షన్ 30పోలీస్ యాక్ట్, 144సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెనాలి డిఎస్పీ బి.జనార్ధనరావు పేర్కొన్నారు. మంగళవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ బి.జనార్ధనరావు మాట్లాడుతూ తెనాలి సబ్ డివిజన్ పరిధిలో పది పోలింగ్ కేంద్రాలు, 36పోలింగ బూతులు ఉన్నాయన్నారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు వీలుగా ప్రజలు సహకరించాలని కోరారు. ఓటు అర్హత లేని వారు పోలింగ్ కేంద్రాల వద్ద గుమి కూడా రాదన్నారు. అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం



జరుగుతుందన్నారు. మొత్తం వంద్మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా క్వారీ తిరునాళ్ళకు బందోబస్తు ఉంటుందని, తెనాలి నుండి నారాకోడూరు మీదుగా గుంటూరు వెళ్ళు వాహనాలను దారి మళ్ళించనున్నామని తెలిపారు. 26,27తేదీలలో, తెనాలి నుండి గుంటూరు వెళ్ళాల్సిన వాహనాలను తెనాలి వయా కొలకలూరు మీదుగా గుంటూరుకు వెళతాయన్నారు. తెనాలి నుండి పొన్నూరు వెళ్ళు వాహనాలను, వయా వడ్లమూడి, చేబ్రోలు మీదుగా పొన్నూరు వెళతాయన్నారు. బారీ వాహనాలకు అనుమతి లేదన్నారు. తిరునాళ్ళకు వెళ్ళు భక్తులు తగు జాగ్రత్తలు పాటించి పోలీసు శాఖకు సహకరించాలన్నారు.

# నేడు సత్రశాల తిరునాళ్ల

**రెంటచింతల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** రెంటచింతల మండలంలోని ప్రముఖ శైవక్షేత్రంగా బాసిల్లుతున్న సత్రశాల తిరునాళ్ల నేడు జరగనుంది. ఈ తిరునాళ్లను ఏటా మహాశివరాత్రి పండుగ రోజు జరుపుతారు. సత్రశాల



తిరునాళ్లకు గుంటూరు, పల్నాడు, నల్గొండ జిల్లాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారు. భక్తులు కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించి వేకువజామునే అభిషేకాలు మొదలుపెడతారు. వచ్చిన భక్తులకు కులాల వారీగా అన్నదాన సత్రాలు ఏర్పాటు చేస్తారు. ఈ సత్రశాల శైవక్షేత్రంలో ప్రత్యేకత ఏమిటంటే ఇక్కడ కాకులు వాలవు. వివరాల్లోకి వెళితే మహర్షులు యజ్ఞయాగాదులు చేస్తూ ఈశ్వర ఆరాధన చేసిన ప్రాంతం, మల్లీశ్వర లింగాన్ని విశ్వామిత్రుడు ప్రతిష్ఠించిన క్షేత్రంగా భాసిల్లుతున్న ప్రాచీన శైవక్షేత్రం సత్రశాల సన్నిధి శివ భక్తులకు ఎంతో మహిమాన్వితమైంది. క్షేత్రంలోని పురాతన గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయాన్ని క్రీస్తుశకం 124లో కాకతీయులకు సామంతుడైన అంబదేవుడు నిర్మించాడని ఇక్కడ దొరికిన శాసనాల ఆధారాలను బట్టి తెలుస్తుంది. సత్రశాల క్షేత్రంలో భ్రమరాంబిక, మల్లికార్జునుడు ఆలయాలతోపాటు కుమారస్వామి, వెంకటేశ్వరస్వామి, కాశీ అన్నపూర్ణ, విశ్వేశ్వరుడు, కాలభైరవుడు, చీకటి మల్లయ్య స్వామి, బ్రహ్మదేవుడు, ఆంజనేయస్వామి, అమరలింగేశ్వరుడు, సంతాన మల్లికార్జునుడు, చెన్నకేవస్వామి, ఉత్తరేశ్వరస్వామి వంటి ప్రాచీన ఆలయాలు ఉన్నాయి. కృష్ణా పుష్కరాలు, కార్తీక మాసం, మహాశివరాత్రి పర్వదినాల్లో భక్తులు క్షేత్రానికి విశేషంగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. స్థల పురాణం ప్రకారం బ్రహ్మర్షి విశ్వామిత్రుడు శపించినందున ఈ క్షేత్రంలో కాకులు నేటికీ వాలకుండటం విశిష్టత.

యాత్రికులకు వసతి, భోజన సదుపాయాలు సత్రాల నిర్వాహకులు కల్పిస్తున్నారు. శివరాత్రి ఉత్సవాలకు క్షేత్రానికి భక్తుల రాక అధికంగా ఉంటుంది. పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు శివరాత్రి రోజున ప్రభలు కట్టుకుని ఇక్కడికి వచ్చి జాగరణ చేస్తారు. ఈ సందర్భంగా ఇక్కడ నిర్వహించే సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తాయి. అంతేగాక ఆలయం పవిత్ర కృష్ణానది తీరం ఒడ్డున ఉ ండటంతో ఆహ్లాదకర వాతారణాన్ని భక్తులు, యాత్రికులు ఆస్వాదిస్తారు. క్షేత్ర దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మాచర్ల డిపో ఆర్టీసీ వివిధ ప్రాంతాల నుంచి 30 బస్సులు నడపనుంది. కృష్ణానదిలోస్నానాలు ఆచరించే భక్తులకు ప్రమాదాలు జరగకుండా తహశీల్దారు





అశోక్‌నాయక్ గత ఈతగాళ్లను ఏర్పాటు చేశారు. రెంటచింతల ఆరోగ్య సిబ్బంది వచ్చిన భక్తులకు పలు సేవలందించేందుకు ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేశారు. రెంటచింతల పోలీసులు ప్రత్యేక బలగాలతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. దేవస్థాన ఈఓ రామిరెడ్డి పర్యవేక్షణలో ఈ తిరునాళ్ల నేడు జరగనుంది.

# శివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధం



**గురజాల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తః** మండలంలోని దైదలో వేంచేసియున్న శ్రీగంగా పార్వతి సమేత అమరలింగేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలకు శోభాయమానంగా సిద్ధమైంది. ఆలయంతోపాటు ఉప ఆలయాలను రంగులతో అలంకరించారు. పరిసరాలను పరిశుభ్రపరిచారు.



స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు ఈవో పూర్ణచంద్రరావు తెలిపారు. కృష్ణానది వద్ద ఎటువంటి అపశృతి జరగకుండా ఉండేందుకు గజ ఉంచారు. ఆలయ పరిసరాలు పరిశుభ్రతతో అద్దంలా దర్శనమిస్తున్నాయి. క్యూలైన్ల వద్ద ఎటువంటి అలజడులు జరగకుండా ఉండేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు.

**బిలంలో వేంచేసిన అమరలింగేశ్వరుడు :** మండలంలోని దైద బిలంలో అమరలింగేశ్వరస్వామి వేంచేసయున్నారు. జీవాల కాపరులకు దర్శనమిచ్చి భక్తుల కోర్కెలు తీరుస్తున్నారు. రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన శైవక్షేత్రాల్లో దైద ఆలయం ముందు వరుసలో ఉంటుంది. యేటా శివరాత్రికి వేలాధి మంది భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కుబడులు తీర్చు



ఈతగాళ్లను ఏర్పాటు చేశారు. వేలాధిగా తరలివచ్చే భక్తుల కోసం అన్ని రకాల సౌకర్యాలను అందుబాటులో ఉంచారు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను అందుబాటులో కుంటారు. స్వామి వారిని దర్శించుకుంటే సంతానప్రాప్తి కలుగుతుందని భక్తులు విశ్వాసం. తన మహిమలు చూపుతూ స్వామి వారు భక్తుల పాలిట కొంగు బంగారంలా విరాజిల్లుతున్నారు.

# కోటప్పకొండలో పోలీసు సిబ్బందికి తులసి సీడ్స్ భోజన సదుపాయం

**నరసరావుపేట , ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** కోటప్పకొండలో మహాశివరాత్రికి నిర్వహించే తిరునాళ్ళకు బందోబస్తు నిర్వహించేందుకు వచ్చిన 3000వేల మంది పోలీస్ సిబ్బందికి భోజన సదుపాయాలను తులసి సీడ్స్ ఛైర్మన్ రామచంద్రప్రభు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. కార్యక్రమాన్ని ఛైర్మన్‌తో పాటు తులసి అరుణ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ శాఖకు ప్రతి ఏడాది తమసంస్థ ఆధ్వర్యంలో ఇటువంటి సేవ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ చేసే సేవా కార్యక్రమాలను అభినందించారు. దేశాభివృద్ధికి ఇటువంటి సేవలు అవసరమన్నారు. గత 14సంవత్సరాలుగా భక్తుల కొరకు తమ వంతు చేయూతను అందిస్తున్నామని పేర్కొన్నారు. పోలీస్‌శాఖ, స్కౌట్స్ అండ్ గైడ్స్ అందించే అమూల్యమైన సేవలకు



మహాశివరాత్రికి రెండు రోజుల పాటు తమ సంస్థ మొత్తం మూడు రోజుల పాటు ఈ సదుపాయాలు కల్పించటం జరుగుతుందన్నారు. తులసీ సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ చంద్ర మాట్లాడుతూవిద్యార్థులు గొప్ప లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని పట్టుదలతో వాటిని సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. వివిధపాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులకు వారు మెమొంట్‌లు అందించారు. కార్యక్రమంలో క్యాంపు కన్వీనర్ రాంబాబు, టి. శ్రీనివాసరావు తదితరులున్నారు.

# ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని నిలపాలి

**బాపట్ల,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని నిలపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేషన్ నియోజకవర్గం శాసనమండలి ఎన్నికలపై మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో జిల్లాలో ఏర్పాట్లను ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేషన్ నియోజకవర్గం పరిధిలోని ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 12 మండలాలలో ఎన్నికలు జరుగుతాయన్నారు. బాపట్ల జిల్లాలో ఈనెల 27వ తేదీన జరగనున్న ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. 12 ప్రాంతాలలో 34 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 24,493 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారన్నారు. వారంతా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటన జరగకుండా జిల్లా ఎస్పీ తూషార్ డూడి సమర్థంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద జిల్లా ఎస్పీ నిఘా ఉంచారని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు సిద్ధంగా ఉంచామన్నారు. బాపట్ల, రేపల్లె రెవెన్యూ డివిజన్ కేంద్రాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి ఎన్నికల సామగ్రిని పోలింగ్ కేంద్రాలకు పంపుతామన్నారు. 100 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి ఎన్నికల విధులలో ఉండే ఉద్యోగులందరికీ రెండు దశలలో శిక్షణలు ఇచ్చామన్నారు. డిఆర్ఓ, ఆర్డీవోలు స్వయంగా పర్యవేక్షిస్తున్నారన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రులందరూ పట్టుదలగా తమ ఓటు హక్కు ఉపయోగించుకోవాలి

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** పట్టభద్రులందరూ ప్రలోభాలకులోను కాకుండా ఖచ్చితంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఓటర్ల చైతన్య సభ విజ్ఞప్తి చేసుంది.ఓటర్ల అవగాహన కొరకు స్వీప్ విడుదల చేసిన బ్యానర్లను విద్యావేత్త ఎస్.రవిబాబు ఆవిష్కరించారు.ఓటర్ల చైతన్యసభలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ చదువుకున్న వారు మేధావులు ఎన్నికలకు దూరంగా ఉంటారనే వాదనకు భిన్నంగా ఈసారి పట్టభద్రులు ఎక్కువ శాతం ఓటింగులో పాల్గొనాలన్నారు.సాధారణ ఎన్నికల్లోలా అభ్యర్థులు డబ్బు పంపిణీకి ప్రయత్నిస్తే తిరస్కరించాలన్నారు.పోటీచేస్తున్న అభ్యర్థుల చరిత్ర,గుణగణాలు,గెలిచిన తర్వాత అందుబాటులో ఉంటారా? అనే విషయాలు ఆలోచించి ఓటు వేయాలన్నారు.బుల్లెట్ కన్నా బ్యాలెట్ బలమైంది,ఓటరుగా గుర్తిస్తున్నాను అన్న బ్యానర్ల ప్రదర్శన నిర్వమించబడంది.కార్యక్రమంలో వి శ్రాంత ఆర్టీసీ అధికారి వివిఎన్ మల్లేశ్వరరావు,సీనియర్ సిటిజన్స్ నాయకులు వెంకటరత్నం నాయుడు లు ప్రసంగించారు.

# శాసనమండలిలో విద్యావంతులు, మేధావులు ఉండాలి

**గుంటూరు కార్పొరేషన్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** రాజకీయాలు చేయడం కాదు, అభివృద్ధి కావాలి అని కృష్ణా గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ ధారా విక్రమ్ అన్నారు. ఆదివారం తన స్వగృహంలో ఆయన మాట్లాడుతూ 18 సం. పరిపాలన, అధ్యాపక, పరిశోధన రంగాలలో సుదీర్ఘమైన అనుభవముతో వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దానని అన్నారు. ఐదు సంవత్సరాలుగా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ గా, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎంటెక్, పీహెచ్డీ నందు పట్టా అందుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రఖ్యాత విశ్వవిద్యాలయంలో ఆర్టిపిసిఎల్లీ ఇంటిలిజెన్సీ ప్రొఫెసర్ గా ఉన్నత బాధ్యతలు తీసుకున్నట్లు తెలపారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు అనేది రాజకీయ నాయకులు, ఉద్యమకారులు పోటీ చేసేవి కాదని, ఇది కేవలం శాసనసభ మండలి అని అన్నారు. శాసనమండలి ఎగువ సభలో ఉన్నతమైన విద్యావంతులు, మేధావులు ఉండాల్సిన పదవని, కానీ ప్రస్తుత కాలంలో రాజకీయ నాయకులు, ఉద్యమకారులు పోటీలో ఉన్న దుస్థితి ఏర్పడిందన్నారు. రాజకీయ నాయకులు, ఉద్యమకారులు వాళ్ళ స్వార్థ ప్రయోజనాలకి పట్టభద్రులను వాడుకోవాల్సి వస్తుందని అన్నారు. అలా కాకుండా ఉన్నతమైన విద్యావంతులు, మేధావులు ఎన్నుకోవడం వల్ల పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి జరుగుతుందని అన్నారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్సీగా చేసిన కె.ఎస్ లక్ష్మణరావు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కలవడానికి తప్పు పట్టారు. నిరుద్యోగుల భవిష్యత్తుపై ఆలోచన లేకపోవడం బాధిస్తుందన్నారు. ఈనెల 27న జరిగే కృష్ణా గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీగా సీరియల్ నెంబర్ 15 లో ప్రొఫెసర్ దారా విక్రమ్ కి తమ ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా నీటిని నిల్వ చేయాలి

**బాపట్ల,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా అధికారులు జలవనరులను భద్రంగా నిల్వ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. జల వనరుల సంరక్షణ, సరఫరాపై సంబంధిత శాఖల



అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలోని తాగునీటి చెరువులన్నింటిని నూరు శాతం నింపాలన్నారు. ప్రస్తుతం విడుదలయ్యే తాగు, సాగు నీటిని చెరువులలో భద్రపరుచు కోవాలన్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా కాల్వల ద్వారా వస్తున్న నీటి విడుదల గడువు ఈనెల మార్చి 15వ తేదీతో ముగియనుందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 సిపిడబ్ల్యూఎస్ చెరువులు, 175 గ్రామాలలో ఉన్న పిడబ్ల్యూ ఎస్ చెరువులన్నిటిని నూరు శాతం నింపాలన్నారు. అలాగే మున్సిపాలిటీల పరిధిలోని చెరువులను నీటితో నింపాలన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి విడుదల చేసే నీరు మార్చి 31వ తేదీతో నిలిచిపోతుందన్నారు. శ్రీశైలం డ్యాంలో నీటి మట్టం తక్కువగా ఉండడంతో జల వనరుల శాఖ ఉన్నతాధికారులు ఈ నిర్ణయాలు తీసుకున్నారని వివరించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. జల వనరులను భద్రపరుచుకుంటేనే వేసవిలో తాగునీటిని ప్రజలకు అందించగలమన్నారు. నీరు వృధా చేయకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరాలో సమస్యలు ఉత్పన్నం గాకుండా ముందస్తు ప్రణాళికతో అధికారులు పనిచేయాలని ఆదేశించారు.తాగునీటి చెరువులన్నీ నిండే వరకు సాగు భూములకు నీటిని తరలించ రాదన్నారు.జలాలను అక్రమంగా తరలించరాదని, అలాంటి నీటి చౌర్యాలకు ఎవరైనా పాల్పడితే అడ్డుకోవాలన్నారు. నీటి అక్రమ తరలింపులను అధికారులు అరికట్టాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, కృష్ణా పశ్చిమ డెల్టా, ఎన్ఎస్పీ, ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 27,28 తేదీల్లో బిఆర్ స్టేడియం రిజర్వాయర్ పరిధిలో తాగునీటి సరఫరాలో అంతరాయం

## -నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్

**గుంటూరు కార్పొరేషన్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** గుంటూరు నగరంలోని బిఆర్ స్టేడియం రిజర్వాయర్ పరిధిలోని త్రాగునీటి సరఫరా జరిగే పాత 600ఎంఎం డయా ఔట్లెట్ ఆర్సీసి డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ మరమత్తు పనులను ఈ నెల 27(గురువారం) ఉదయం సరఫరా అనంతరం చేపట్టడానికి జీఎంసి ఇంజనీరింగ్ అధికారులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారని, పనుల వలన 27 (గురువారం) సాయంత్రం నుండి 28 (శుక్రవారం) వరకు త్రాగునీటి సరఫరాలో అంతరాయం కల్గుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని, మెరుగైన త్రాగునీటి సరఫరా చేసేందుకు పైప్ లైన్ల మరమత్తులు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించామన్నారు. అందులో భాగంగా బిఆర్ స్టేడియం రిజర్వాయర్ పరిధిలోని పైప్ లైన్ మరమత్తు పనులను చేపట్టడం జరుగుతుందని, పనుల వలన పాత గుంటూరు, ముగ్దాం నగర్, విజయశాంతి నగర్, భగత్ సింగ్ నగర్, నాగాలక్ష్మీ నగర్, యానాది కాలనీ, దుర్గా నగర్, ప్రియాంక గార్డెన్స్, ఆనందపేట జీరో లైన్, జానీ మృత్యుంజయ నగర్, జానీ స్వరాజ్య నగర్, గౌడ కాలనీ, జికె నగర్, ఎల్బీ నగర్, అలీ నగర్, అంకమ్మతల్లి గుడి రోడ్, రాములు వారి వీధి, సత్యనారాయణ స్వామి గుడి వీధి, యాదవుల బజార్, డబ్బాల సందు, పొన్నూరు రోడ్ ఎడమ ప్రాంతం, ఇసుక వాగు వీధి, ముఫ్తీ వారి వీధి, పాల హాస్పిటల్, మేకల వారి వీధి, సేవ సంగంవారి వీధి, లాల్ జాన్ బాష షాదీ ఖానా ప్రాంతం, మంత్రివారి వీధి, సంగడిగుంట, బాబుజి రోడ్, వడ్డే గూడెం, కబాడీ గూడెం, లాంచెస్టర్ మెయిన్ రోడ్ తదితర ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాలో అంతరాయం కల్గుతుందని, తిరిగి మార్చి 1వ తేదీ ఉదయం నుండి యధావిధిగా సరఫరా జరుగుతుందని తెలిపారు. కావున నగర ప్రజలు తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకొని, నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు.



# ప్రశ్నించే గొంతుకను గెలిపించుకుందాం

గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త : ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నిష్కలంక ప్రజాసేవకులు కె.ఎస్.లక్ష్మణరావు ని గెలిపించడం ద్వారా ప్రజావాణి ని శాసనమండలిలో ప్రజల గొంతుకగా వినిపించే అవకాశాన్ని పొందాలని గ్రాడ్యుయేట్స్ అందరూ కలసికట్టుగా కె.ఎస్.లక్ష్మణరావును గెలిపించుకోవాలని గుంటూరులోజరిగిన పత్రికా విలేకరుల సమావేశంలోవివిధ రంగాల ప్రముఖులు,పౌరసంబంధాల నేతలు విజ్ఞప్తి చేశారు.సమావేశంలో కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు విజేత,అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా సామాజిక,ఆర్థిక,రాజకీయ అంశాలపై నిరంతరం కృషిచేస్తున్న లక్ష్మణరావు గెలుపు చారిత్రక అవసరమన్నారు.సమావేశంలో జైఆంధ్ర డెమోక్రటిక్ ఫోరం ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్,దళిత ఉద్యమ నేత కొరివి వినయ్‌కుమార్,డాక్టర్ సేవాకుమార్,అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి,అవధానుల హరి,నేస్తం వ్యవస్థాపకులు ధనుంజయరెడ్డి,జనచైతన్య వేదిక కన్వీనర్ వి.లక్ష్మణరెడ్డి,విశ్లేషకులు కాపు శ్రీనివాస్,డాక్టర్ జాన్‌బాబు,ప్రొగ్రెసివ్ ఫోరం అధ్యక్షులు మల్లికార్జునరావు,తదితరులు విజ్ఞప్తి చేశారు.

26-02pg10exHMNWJQE.qxd:26-02pg10exHMNWJQE.qxd 01/01/01 8:32 AM Page 1





## ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్‌లో..

# వెస్టిండీస్ ఘన విజయం

### ఏడు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా చిత్తు

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్-2025 టోర్నీలో వెస్టిండీస్ మాస్టర్స్ జట్టు శుభారంభం చేసింది. ముంబై వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్లఓ వెస్టిండీస్ 7 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 216 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా కెప్టెన్ షేన్ వాట్సన్ విధ్వంసకర శతకంతో చెలరేగాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన వాట్సన్ ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోశాడు. కేవలం 52 బంతుల్లో 9 ఫోర్లు, 9 సిక్సులతో 107 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతడితో పాటు డానియల్ క్రిస్టియన్ (32), కట్టింగ్ (18) పరుగులతో రాణించారు. విండీస్ బౌలర్లలో యాష్లేనర్స్ 3 వికెట్లు పడగొట్టగా, జెర్మీ టేలర్, రామ్పాల్ తలా 2 వికెట్లు సాధించారు. అనంతరం 217 బంతుల్లో విండీస్ కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి 19.2 ఓవర్లలో చేధించింది. విండీస్ ప్లేయర్ లెండిల్ సిమన్స్ తుపాన్ ఇన్నింగ్స్ ఆడాడు. భారీ లక్ష్య చేధనలో సిమన్స్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 44 బంతుల్లో 6 ఫోర్లు,8 సిక్సర్లతో 94 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతడితో పాటు, డ్వేన్ స్మిత్ (51) హాఫ్ సెంచరీతో రాణించాడు. చాడ్విక్ వాల్టన్ (11 బంతుల్లో 4 ఫోర్లతో 23) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఆసిస్ బౌలర్లలో బెన్ హిల్ఫెన్‌హాస్, క్రిస్టియన్ తలా వికెట్ సాధించారు. కాగా భారత్ ఇప్పటికే తొలి మ్యాచ్‌లో శ్రీలంకపై విజయం సాధించింది.



## హాకీ ప్రో లీగ్‌లో భారత్ మహిళ, పురుష జట్ల ఓటమి

**న్యూఢిల్లీ:** ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్ టోర్నమెంట్‌లో భారత్‌కు ఓటమి ఎదురైంది. ఈ హాకీ టోర్నీలో భారత్ మహిళలు, పురుషుల జట్లు రెండూ పరాజయాలను చవిచూశారు. ఈ టోర్నమెంట్‌లో భారత అమ్మాయిల హాకీ జట్టు వైఫల్యాల పరంపర కొనసాగుతోంది. భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో భారత్ 2-4తో నెదర్లాండ్స్ చేతిలో పరాభవం పాలైంది. ఉదిత (18 నిముషంలో, 42 నిముషం)లో రెండు పెనాల్టీ కార్నర్‌లను గోల్స్‌గా మలిచింది. ఈ టోర్నీలో ఆడిన ఏడు మ్యాచ్‌లలో భారత్ అమ్మాయిలకు ఇది నాలుగో పరాజయం. ఇక అబ్బాయిల పోరులో ఇంగ్లండ్ 32తో భారత్‌ను ఓడించింది. 18వ నిమిషంలో అభిషేక్, 39వ నిమిషంలో సుఖ్‌జీత్ సింగ్ తలా ఓ గోల్ చేశారు. ఇంగ్లండ్ తరఫున జాకబ్ పేటన్ (15వ నిముషంలో) తొలి గోల్ చేయగా సామ్ వర్డ్ (19వ నిముషంలో, 29వ నిముషంలో) రెండు గోల్స్ చేశాడు.

# పాకిస్థాన్‌కు బిగ్ షాక్

### 'ఛాంపియన్స్' నుండి ఔట్

### జట్టు, కోచింగ్ స్టాఫ్‌పై పిసిబి సీరియస్

### క్రికెట్ టీంలో ఊహించని మార్పు?

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో ఆతిథ్య పాకిస్తాన్ గ్రూప్ దశలోనే తీవ్ర పరాభవాన్ని ఎదుర్కొని టోర్నీ నుండి వైదొలగాల్సి వచ్చింది. 29 సంవత్సరాల తర్వాత ఐసీసీ టోర్నమెంట్‌ను నిర్వహించే అవకాశం ఆ దేశానికి లభించింది. అయితే, 5 రోజుల్లోనే టోర్నమెంట్ నుంచి నిష్క్రమించినట్లైంది. తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై ఓటమి చెందిన పాక్, తదుపరి రెండో మ్యాచ్‌లోనూ భారత్ చేతిలోనూ మరింత ఘోరమైన పరాజయాన్ని



మూటగట్టుకుంది. సెమీఫైనల్స్ రేసులో నిలవాలంటే పాకిస్థాన్ బంగ్లాదేశ్‌పై విజయం సాధించాల్సిన అవసరం ఉంది. కానీ, న్యూజిలాండ్ విజయం వారి ఆశలను దెబ్బతీసింది. భారీ ఆశలతో ఈ టోర్నమెంట్‌లోకి వచ్చిన పాకిస్తాన్ జట్టుకు ఇది పెద్ద దెబ్బ. న్యూజిలాండ్ చేతిలో బంగ్లాదేశ్ ఓడిపోయిన నేపథ్యంలో సెమీస్‌కు మినుకుమినుకు మంటూ ఉన్న మరో చివరి అవకాశం కూడా పాకిస్తాన్‌కు మూసికుపోయింది. దీంతో గత్యంతరం లేక పాక్ ఛాంపియన్స్ ట్రోఫీ నుండి ఆదిలోనే నిష్క్రమించింది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్‌లో చాలా తీవ్రమైన ప్రతిచర్య కనిపిస్తోంది. మాజీ క్రికెటర్ల నుంచి అభిమానుల వరకు అందరూ పాకిస్తాన్ జట్టు తీరును తప్పు పడుతున్నారు. ఇది కాకుండా, కోచింగ్ సిబ్బందిపై కూడా అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా జట్టులో ఒకే ఒక స్పిన్నర్‌ను తీసుకున్నాడనే ప్రధాన కోచ్ ఆకిబ్ జావేద్ నిర్ణయాలపై సైతం ముఖ్యంగా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీంతో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) సీరియస్ అయింది. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత పాకిస్తాన్ జట్టుతో పాటు, కోచింగ్ సిబ్బందిలో మార్పు చేయాలని భావిస్తోంది. పాక్ జట్టు మొత్తం కోచింగ్ సపోర్ట్ స్టాఫ్‌ను తొలగించాలని పిసిబి కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. తెలుపు, ఎరుపు బంతి ఫార్మాట్లకు ప్రత్యేక కోచ్‌లు ఉంటారా లేదా అనేది బోర్డు ఇంకా నిర్ణయించలేదు. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీలో పేలవమైన ప్రదర్శన తర్వాత సహాయక సిబ్బందిని పూర్తిగా మార్చనుంది. అయితే, గత సంవత్సరం నుంచి కోచ్‌లు, సెలెక్టర్లను మార్చిన విధానాన్ని పరిశీలిస్తే, ఈ స్థానాలకు ఇతర అభ్యర్థులను కనుగొనడం చాలా కష్టం అవుతుంది. గత కొంత కాలంగా పాకిస్తాన్ జట్టులో చాలా మార్పులు జరిగాయి. గ్యారీ కిర్‌స్టెన్, జాసన్ గిల్లెస్పీ కొంతకాలం కోచ్‌లుగా ఉన్నారు. గ్యారీ కిర్‌స్టన్ అకస్మాత్తుగా రాజీనామా చేశాడు. జాసన్ గిల్లెస్పీ శిక్షణలో జట్టు బాగా రాణించింది. కానీ, అతను కూడా జట్టు నుంచి తొలగించాడు. ఇది కాకుండా, జట్టు కెప్టెన్సీలో చాలా మార్పులు జరిగాయి. దీని కారణంగా పాకిస్తాన్ జట్టు ఎప్పటికీ స్థిరపడలేకపోయింది. కాగా పాకిస్తాన్ తో పాటు, బంగ్లాదేశ్ జట్టు కూడా సెమీఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ రెండు జట్లు ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. పాకిస్తాన్ తన తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో ఓటమి పాలైంది. కాగా, రెండవ మ్యాచ్‌లో భారత జట్టు చేతిలో ఓడిపోయింది. మరోవైపు, న్యూజిలాండ్ కంటే ముందు బంగ్లాదేశ్ భారత జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కూడా ఓడిపోయింది. ఇప్పుడు ఈ రెండు జట్లు గ్రూప్ దశలో తమ చివరి మ్యాచ్‌ను ఒకదానితో ఒకటి ఆడతాయి. ఇది పాయింట్ల పట్టికపై ఎటువంటి ప్రభావం చూపదు.



## మహిళల ప్రీమియర్ లీగ్‌లో..

# యుపి అద్భుతం

### సూపర్ ఓవర్లో థ్రిల్లింగ్ విక్టరీ.. అయినా అగ్రస్థానంలో బెంగళూరు

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025లో ఉత్కంఠగా జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుపై యూపీ వారియర్స్ అద్భుత విజయం సాధించింది. అయినప్పటి పాయింట్ల పట్టికలో ఇప్పటికీ బెంగుళూరు నెంబర్ వన్ పొజిషన్‌లో ఉంది. డబ్ల్యూపీఎల్ 2025 పాయింట్స్ టేబుల్‌లో మాత్రం రాయల్ చాలెంజర్స్ నాలుగు పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. ఆ జట్టు 2 మ్యాచ్‌ల్లో గెలిచి, రెండింటిలో ఓడింది. అలాగే రెండోస్థానంలో 3 పాయింట్లతో ముంబై ఇండియన్స్ ఉంది. ఈ విజయంతో యూపీ పట్టికలో 3వ స్థానానికి వెళ్లింది. ఇక ఈ మ్యాచ్‌లో సూపర్ ఓవర్లో యూపీ విజయం సాధించింది. సూపర్ ఓవర్లో తొమ్మిది పరుగుల టార్గెను నిర్దేశించగా, 6 బంతులు ఆడిన బెంగుళూరు కేవలం 4 పరుగులే చేసింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగుళూరు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 180 పరుగులు చేసింది. ఎలీస్ పెర్రీ విధ్వంసక ఫిఫ్టీ (56 బంతుల్లో 90 నాటౌట్)తో సత్తా చాటింది. అనంతరం ఛేదనలో ఓవర్లన్నీ ఆడిన యూపీ సరిగ్గా 180 పరుగులకు ఆలౌటైంది. సోఫీ ఎకిల్ స్టోన్ (19 బంతుల్లో 33) అద్భుతమైన పోరాటంతో మ్యాచ్ టై అయింది. దీంతో సూపర్ ఓవర్లో యూపీ తొలుత 8 పరుగులు చేయగా, ఆర్సీబీ దాన్ని ఛేదించడంలో విఫలమైంది. ఇక టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీకిశుభారంభం దక్కలేదు. కెప్టెన్ స్మృతి మంధన(6) మరోసారి విఫలమైంది. మరో ఓపెనర్ డానీ వ్యాట్ హోడ్జ్ (57)తో కలిసి స్కోరును పెర్రీ ముందుకు నడిపించింది. వీరిద్దరూ యూపీ బౌలర్లను చితక్కొట్టి 65 బంతుల్లోనే 94 పరుగులు జోడించారు. అయితే కాసేపటికే వ్యాట్ ఔటవగా, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. దీంతో ఒంటరి పోరాటం చేసిన పెర్రీ జట్టుకు భారీ స్కోరు అందించింది. బౌలర్లలో చినెల్ హెన్రీ, కెప్టెన్ దీప్తి శర్మ, తాహ్లియా మెక్ గ్రాత్ కు తలో వికెట్ దక్కింది. కాగా ఛేదనను ఓ మోస్తారుగా యూపీ ఆరంభించింది. కిరణ్ నవగిరే (24), దీప్తి (25), శ్వేతా షరవాత్ (31) భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. దీంతో ఓ దశలో 134-8తో యూపీకి ఓటమి తప్పదనిపించింది. ఈ దశలో ఎకిల్ స్టోన్ విజృంభించింది. చివరి రెండు ఓవర్లలో 29 పరుగులు కావాల్సి ఉండగా, 19వ ఓవర్లో 11 రన్స్ రాగా, 20వ ఓవర్లో 2 సిక్స్‌లు, ఒక ఫోర్ కొట్టిన ఎకిల్ ఆర్సీబీని బెంబేలెత్తించింది. అయితే చివరి బంతికి ఒక్క పరుగు అవసరమైన దశలో ఎకిల్ స్టోన్ రనౌట్ అయింది. దీంతో మ్యాచ్ టోర్నీలోనే తొలి సూపర్ ఓవర్ కు దారి తీసింది.

## బౌలింగ్ కోచ్‌గా శ్రీధరన్

### చెన్నై సూపర్ కింగ్స్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజన్ మార్చి 22 నుండి ప్రారంభం కానుంది. దీంతో ఈ ఐపీఎల్ ప్రారంభానికి ముందు చెన్నై సూపర్ కింగ్స్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ అసిస్టెంట్ బౌలింగ్ కోచ్‌ను మార్చింది. డ్వేన్ బ్రావో స్థానంలో 49 ఏళ్ల భారత మాజీ ఆల్ రౌండర్ శ్రీధరన్ శ్రీరామ్‌కు బాధ్యతలు అప్పగించింది. ఇంతకుముందు సీఎస్కేకి అసిస్టెంట్ బౌలింగ్ కోచ్గా పని చేసిన బ్రావో కోల్‌కత్తా నైట్ రైడర్స్ కు మెంటర్‌గా చేరాడు. శ్రీరామ్ నియామకాన్ని చెన్నై సూపర్ కింగ్స్ అధికారికంగా ప్రకటించింది. ఇక శ్రీధరన్ ఎడమచేతి స్పిన్ బౌలర్.



అతను భారత్ తరఫున 8 వన్డే మ్యాచ్‌లు ఆడాడు. అందులో 81 పరుగులు చేసి 9 వికెట్లు పడగొట్టాడు. 2000లో అరంగేట్రం చేసిన శ్రీధరన్, 2004లో అతని చివరి వన్డే మ్యాచ్ ఆడాడు. శ్రీధరన్ చెన్నై సూపర్ కింగ్స్‌లో స్టీఫెన్ ఫ్లెమింగ్ (ప్రధాన కోచ్), మైక్ హస్సీ (బ్యాటింగ్ కోచ్), ఎరిక్ సైమన్స్ (బౌలింగ్ కన్సల్టెంట్)తో కలిసి పని చేస్తాడు. అతను గతంలో 2016-2022 వరకు ఆస్ట్రేలియాలో అసిస్టెంట్ కోచ్‌గా, తరువాత బంగ్లాదేశ్‌కు టీ20 కన్సల్టెంట్‌గా పనిచేశాడు. వన్డే ప్రపంచ కప్పు ముందు అతను టెక్నికల్ కన్సల్టెంట్‌గా కూడా పనిచేశాడు. ఐపీఎల్లో శ్రీధరన్ ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లతో అనుభవం ఉంది. కాగా 2024 ఐపీఎల్ సీజన్లో చెన్నై సూపర్ కింగ్స్ ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కంటే ఐదవ స్థానంలో నిలిచింది. ఇక వచ్చే నెలలో ప్రారంభమయ్యే ఐపీఎల్ సీజన్లో చెన్నై సూపర్ కింగ్స్ తమ తొలి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది.

# ఐదేళ్లలో రిలయన్స్ రూ.50వేల కోట్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** అస్సాం ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) వచ్చే ఐదేళ్లలో రూ.50 కోట్ల పెట్టుబడిని ప్రకటించింది. 'అడ్వాంటేజ్ అస్సాం 2.0 ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్' సందర్భంగా ఆర్ఐఎల్ చైర్మన్ ముఖేష్ అంబానీ ఈ మేరకు ప్రకటన చేశారు.



టెక్నాలజీ, మౌలిక సదుపాయాలు, రిటైల్ విస్తరణ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి కంపెనీ ప్రతిష్టాత్మక ప్రణాళికలను వివరించారు. 2018లో జరిగిన సదస్సులో రాష్ట్రంలో రూ.5వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ హామీ ఇచ్చిందని, కానీ దానిని రూ.12వేల కోట్లకు పెంచామని అంబానీ గుర్తు చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయం సహ వివిధ రంగాలకు ప్రయోజనం చేకూర్చేలా ఎఐను ఉపయోగించుకోవాలని ఈ సమ్మిట్ లక్ష్యంగా పెట్టుకుంది. ఎఐ డేటా సెంటర్: అస్సాంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-రెడీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఆర్ఐఎల్ యోచిస్తోంది. కృత్రిమ మేధ సహాయంతో ఉపాధ్యాయులు, వైద్యులు, రైతులు అస్సాం నివాసితుల జీవన ప్రమాణా లను మెరుగుపరచాలని కంపెనీ ఆశిస్తున్నట్లు అంబానీ తెలిపారు. మెగా ఫుడ్ పార్క్: అస్సాంలో సమృద్ధిగా ఉన్న వ్యవ సాయ, ఉద్యాన ఉత్పత్తు లకు విలువను జోడించడా నికి మెగా ఫుడ్ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ చర్య రాష్ట్ర రైతులకు మద్దతు ఇస్తుంది. ఫుడ్ ప్రాసెసింగ్, పంపిణీకి కొత్త అవకాశాలను సృష్టించడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థను మెరుగవుతుంది. రిలయన్స్ రిటైల్ విస్తరణ: అస్సాంలో రిలయన్స్ రిటైల్ స్టోర్ల సంఖ్యను రెట్టింపుచేయాలని ఆర్ఐఎల్ యోచిస్తోంది. ఈ సంఖ్యను 400 నుంచి 800కు పెంచనుంది. ఈ విస్తరణ రిటైల్ ల్యాండ్ స్కేప్‌ను మెరుగుపరుస్తుంది. వినియోగదారులకు విస్తృత శ్రేణి ఉత్పత్తులను అందుబాటులో ఉంచేందుకు ఇది తోడ్ప డుతుంది. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ: అణు ఇంధనంతో సహా క్లీన్ అండ్‌గ్రీన్ ఎనర్జీకి అస్సాంను హబ్‌గా మార్చడంపై రిలయన్స్ దృష్టి సారించనుంది. అస్సాంలో రెండు కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లను ఆర్ఐఎల్ నిర్మించనుంది. ఇవి యేటా 8లక్షల టన్నుల క్లీన్ బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేస్తాయి. ప్రతిరోజూ రెండు లక్షల ప్యాసింజర్ వాహనాలకు ఇంధనం అందించేందుకు సరిపోతుంది.

## స్టార్‌బక్స్‌లో వెయ్యికిపైగా ఉద్యోగులు ఇంటికే..

**ముంబై, ఫిబ్రవరి 25:** కాఫీ విషయానికి వస్తే స్టార్‌బక్స్‌కాఫీ పేరు టక్కున నోట్లోకి వస్తుంది. అవును, ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా కాఫీ హౌస్ చైన్ నడిపిస్తుంది. అలాగే భారతదేశంలో టాటా గ్రూప్‌తో జాయింట్‌వెంచర్ ఉంది. ఇప్పుడు, ఈ పెద్ద కంపెనీ ఉద్యోగుల తొలగింపుల ప్రక్రియ చేపట్టింది. దింతో సుమారు 1100 మంది ఉద్యోగులకు ఇంటికి పంపించేందుకు ఒక లిస్ట్ రెడీ చేసింది. అయితే కంపెనీ పునర్నిర్మాణ ప్రణాళికలో భాగంగా స్టార్‌బక్స్ సీఈఓ ఈ తొలగింపును ప్రకటించారు. సేల్స్ తగ్గడంతోనే ఉద్యోగుల తొలగింపులు రాయిటర్స్ నివేదిక ప్రకారం, స్టార్‌బక్స్ కార్ప్ ఉద్యోగుల నుండి 1100 మంది ఉద్యోగులను తొలగించబోతోంది. ఛైర్మన్ అండ్ సిఇఓ బ్రియాన్ నికోల్ 2024 సెప్టెంబర్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత సేల్స్ తగ్గుముఖం పట్టడంతో గత సంవత్సరం ఉద్యోగుల తొలగింపులను ప్రకటించారు. అయితే ఉద్యోగులకు జారీ చేసిన ఓ లేఖలో ఈ సమాచారాన్ని వెల్లడించామని, ఈ తొలగింపులకు గురైన ఉద్యోగులకు మంగళవారం మధ్యాహ్నం నాటికి సమాచారం అందిస్తామని కంపెనీ చెప్పినట్లు నివేదికలో పేర్కొంది. ఇప్పుడు 1100 మంది ఉద్యోగులను తొలగించడంతో పాటు కంపెనీలో ఖాళీగా ఉన్న వందలాది ఉద్యోగాలను కూడా తొలగిస్తామని ఆయన చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా స్టార్‌బక్స్‌లో దాదాపు 16,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ కంపెనీకి ప్రపంచవ్యాప్తంగా 80 దేశాలలో 36,000 కంటే ఎక్కువ స్టోర్స్ ఉన్నాయి.



తొలగింపుల ప్రభావం ఉండదు. నివేదిక ప్రకారం, స్టార్‌బక్స్ సీఈఓ బ్రియాన్ నికోల్ తొలగింపులకు సంబంధించి విడుదల చేసిన తన లేఖలో మరింత సమర్థవంతంగా పనిచేయడం, అకౌంటబిలిటీ పెంచడం, సంక్లిష్టతను తగ్గించడం, మెరుగైన ఇంటిగ్రేషన్ ప్రోత్సహించడం మా ఉద్దేశ్యం అని స్పష్టం చేశారు. ఈ దృష్ట్యా వర్క్ ఫోర్స్ తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నారు, అయితే ఈ తొలగింపులు మేకింగ్ అండ్ వేర్ హౌస్ సంబంధిత సిబ్బందిని ప్రభావితం చేయదు. దీనితో పాటు, ఈ తొలగింపుల బాధిత ఉద్యోగులు మే 2, 2025 వరకు జీతం ఇంకా ఇతర బెనిఫిట్స్ పొందుతారు. భారతదేశంలో స్టార్‌బక్స్ భారతదేశంలో స్టార్‌బక్స్‌కి కూడా పెద్ద వ్యాపారాన్ని ఉంది.

## 52శాతానికి పెరిగిన 5జి నెట్‌వర్క్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** టెలికం దిగ్గజం రిలయన్స్ జియో నెట్‌వర్క్ విస్తరణను వేగవంతం చేయడంతో దేశంలో సొంత 5జి నెట్‌వర్క్ లభ్యత 52 శాతానికి చేరుకుందని ప్రముఖ నెట్‌వర్క్ టెస్టింగ్ సంస్థ ఒక్లా ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో అత్యధికంగా 80శాతం సొంత 5జి లభ్యతతో అగ్రస్థానంలో ఉన్న చైనా తర్వాత భారత్ రెండో స్థానంలో నిలిచిందని ఒక్లా నివేదిక వెల్లడించింది. దీనర్థం 5జి డివైజ్‌లను వాడుతున్న దేశీయ వినియోగదారులు తన నెట్‌వర్క్ వినియోగం 52 శాతం 5జి నెట్‌వర్క్‌ను యాక్సెస్ పొందుతున్నారని నివేదిక వివరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబరు త్రైమాసికంలో ముఖేష్ అంబానీ నేతృత్వంలోని జియో కంపెనీ మొత్తం 17 కోట్ల 5జి సబ్‌స్క్రైబర్లను కలిగి ఉంది. దేశవ్యాప్తంగా 5జి సేవలు లభిస్తున్న కారణంగా ఎక్కువమంది కస్టమర్లు 5జి స్మార్ట్‌ఫోన్‌లకు అప్‌గ్రేడ్ అవుతున్నారు. మరో ప్రైవేట్ దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ కూడా 12 కోట్ల యూజర్లతో 5జి కనెక్టివిటీని అందిస్తోంది. రిలయన్స్ జియో అందించే 40శాతం వైర్‌లెస్ ట్రాఫిక్‌లో 5జి వాటా ఉందని, త్వరలో 4జి నెట్‌వర్క్‌ను అధిగమిస్తామని రిలయన్స్ ఇన్ఫోకామ్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు.








Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14